ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
సోమవారం, ఆగష్టు 25, 2025 | సంపుటి - 21 | సంచిక 341 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

**చట్టసభలు.. ప్రజా సమస్యలపై చర్చించడానికే గానీ.. రాజకీయ లబ్ధికి కాదు: అమిత్ షా**



**న్యూఢిల్లీ, (నినాదం):** చట్ట సభలు.. ప్రజాసమస్యలపై చర్చలు జరపడానికే గానీ.. రాజకీయ లబ్ధి పొందేలా వ్యవహరించడానికి కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దిల్లీలో జరుగుతున్న 'ఆల్ ఇండియా స్పీకర్స్ సమావేశం'లో కేంద్రమంత్రి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో జరిగే చర్చలు దేశాభివృద్ధిని ప్రభావితం చేస్తాయని చెప్పారు. 'చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా జరగలేదు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దీని గురించి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలి. ▸▸వివరాలు 2లో

కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది

పార్టీ మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్



## ప్రజల కోసం కాదు.. స్వార్థం కోసమే

**హైదరాబాద్, (నినాదం):** హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతల మైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు ▸▸వివరాలు 2లో



## గగన్‌యాన్ మిషన్..
### ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ అంతరిక్ష ప్రాజెక్టులో ఇస్రో మరో ముందడుగు వేసింది. క్రూ మాడ్యూల్‌కు సంబంధించిన తొలి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్టు ను విజయవంతంగా నిర్వహించింది. వాయుసేన, నౌకాదళం, డీఆర్డీవో, కోస్ట్‌గార్డ్‌ల సంయుక్త సహకారంతో ఈ పరీక్షలు చేపట్టింది. ఈ ప్రయోగంలో భాగంగా మాడ్యూల్ నమూనాను హెలికాప్టర్ సాయంతో నింగిలోకి తీసుకెళ్లి.. కిందికి జారవిడిచారు. పారాచూట్ల సాయంతో ఆ మాడ్యూల్ ▸▸వివరాలు 2లో

కిషన్‌రెడ్డి అసత్యాలు
## ప్రచారం చేస్తున్నారు
### తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

**హైదరాబాద్, (నినాదం):** యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.



యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని 2లో

తిట్టుడు బంద్ జేసి
## పాలన చెయ్
ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

తిమ్మాపూర్ డెంగ్యూ మరణాలపై హరీష్ రావు ఫైర్



**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో డెంగ్యూ జర్వంతో చనిపోయిన మహేష్ (35), శ్రవణ్ కుమార్ (15) అనే యువకుల కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, తిమ్మాపూర్ గ్రామంలో 40 నుండి 50

విషపు గురువుకు
## కటకటాలే

- విష ప్రయోగం సైన్స్ టీచర్ అరెస్ట్
- ఎంఈఓ ఫిర్యాదుపై ఎంక్వయిరీ
- క్రిమినల్ కేసు నమోదు



రాజేందర్ తాగునీటిలో కలిపిన పురుగుల మందు సీసా



సైన్స్ టీచర్ రాజేందర్



రాజేందర్ ను అరెస్ట్ చేసిన పోలీసులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు తాగే నీటిలో పురుగుల మందు కలిపి 11 మంది విద్యార్థుల అస్వస్థతకు కారణమైన విషపు గురువు కటకటాల పాలయ్యాడు. రెండు రోజుల క్రితం భూపాలపల్లి అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో జరిగిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఉపాధ్యాయుల మధ్య జరిగిన గొడవల కారణంగా విద్యార్థులపై కక్ష్య తీర్చుకునేలా వ్యవహరించిన సైన్స్ టీచర్ రాజేందర్‌పై కఠినంగా వ్యవహరించాలని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన సంఘటనపై మండల విద్యాధికారి అజ్మీరా దేవా ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ▸▸వివరాలు 2లో

**పాఠశాల ప్రతిష్ట దెబ్బతీయాలనే రాజేందర్ కుట్ర**
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యతో వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్ పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆ కుట్రలో భాగంగా ఈ నెల 21న అర్ధరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్‌లో హానికరమైన పురుగుమందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీనితో 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే తాగునీటిలో పురుగుల మందు కలిపి విద్యార్థుల అనారోగ్యానికి కారణమైన



### లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ హబ్‌గా
# తెలంగాణ ఎదిగింది



- ఘనంగా ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025
- ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మన సామర్థ్యం, తెలివితేటలను ప్రజల కోసం ఉపయోగించుకోవాల్సిన అవసరముంది

**హైదరాబాద్, (నినాదం):** బయోడిజైన్స్, లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఒక ముఖ్యమైన కేంద్రంగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 ఘనంగా జరిగింది. ఈ సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బయోడిజైన్స్‌కు ఒక గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. తెలంగాణను 2047 నాటికి భారతదేశంలో ఒక ముఖ్యమైన ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యంగా "తెలంగాణ రైజింగ్ 2047" నినాదంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 2047 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతుందని, అప్పటికి మన దేశం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ విభాగంలో ▸▸వివరాలు 2లో

మీర్‌పేట ఘటన తరహాలో
## మరో దారుణం

భార్యను ముక్కలు చేసి మూసీలో పడేసిన భర్త

మేడిపల్లి పీఎస్ పరిధిలోని బోడుప్పల్‌లో ఈ దారుణ ఘటన

కేసు వివరాలు మీడియాకు వెల్లడించిన డీసీపీ పద్మజ



**హైదరాబాద్, (నినాదం):** మీర్‌పేటలో ఆర్మీ మాజీ ఉద్యోగి గురుమూర్తి తన భార్యను అత్యంత క్రూరంగా చంపిన ఘటన మరువక ముందే మరో దారుణం చోటు చేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు చేసి మూసీలో పడేసి భర్త మిస్సింగ్ నాటకమాడాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలోని బోడుప్పల్‌లో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి డీసీపీ పద్మజ మీడియాకు వివరాలు వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడకు చెందిన స్వాతి (25), మహేందర్ ఏడాదిన్నర క్రితం ప్రేమవివాహం

ఉక్రెయిన్‌కు మరో
## 3,350 క్షిపణులు
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం



ఉక్రెయిన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మరో 3,350లకు పైగా ఎక్స్‌టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను ఆ దేశానికి అందించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

## ముగిసిన సురవరం అంతిమయాత్ర
### గాంధీ మెడికల్ కళాశాలకు భౌతికకాయం అప్పగింత



**హైదరాబాద్, (నినాదం):** కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్ర ముగిసింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాల అనంతరం మగ్దూం భవన్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. గాంధీ మెడికల్ కళాశాల వరకు కొనసాగింది. మగ్దూం భవన్ వద్ద గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అంతిమయాత్ర ముగిసిన అనంతరం సురవరం భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు ▸▸వివరాలు 2లో

**పేదల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్‌రెడ్డి: సీఎం రేవంత్**

**సురవరం సుధాకర్‌రెడ్డి, నేను కలిసి పోరాటాలు చేశాం: ఏపీ సీఎం చంద్రబాబు**





విశాఖపట్నంలో
## సేనతో సేనాని కార్యక్రమం
### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల

**హైదరాబాద్, (నినాదం):** కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా చేసుకుని ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని జనసేన పార్టీ కేడర్‌కు ఆ పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం వేదికగా సేనతో సేనాని పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ▸▸వివరాలు 2లో



## బాలకృష్ణకు అరుదైన గౌరవం
వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



ప్రముఖ నటుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో ఆయన పేరు చేరింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ పురస్కారానికి ఎంపికైన తొలి నటుడిగా నిలిచారు.

## ఎరువులపై అలర్ట్
అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**అమరావతి (నినాదం):** ఎరువుల లభ్యత, సరఫరాపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీ సీఎస్, డీజీపీ, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులకు సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్న మార్గనిర్దేశం చేశారు యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని విజిలెన్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని





## అప్పుతో పాటు చెత్తను వదిలి వెళ్లారు
అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం

పక్కా ప్రణాళికతో ఉన్నాం : మంత్రి నారాయణ

డేంజర్ మందు...
# అమ్మకాల జోరు

- గుట్టు చప్పుడు కాకుండా గడ్డిమందు అమ్మకాలు
- రైతులకు అంటగడుతున్న వ్యాపారులు
- దెబ్బతింటున్న భూసారం



**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో (నినాదం):** ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పర్యావరణానికి, భూమికి తీవ్రహాని కలిగించే గడ్డి మందు (గ్లైఫోసెట్)పై నిషేదం ఎక్కడా అమలు కావడం లేదు. కొందరు వ్యాపారులు మాత్రం నిషేధిత గడ్డిమందును యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. గడ్డిమందు గ్లైఫోసెట్ పై రైతుల్లో అవగాహన లేకపోవడంతో చాటున అదే మందును కొని భూమిపై స్ప్రే చేస్తున్నారు. కలుపు నివారణ, కూలీల సమస్య ఉండదని రైతులు దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు వరుసగా కురవడంతో పత్తి పంట సాగు చేస్తున్న రైతులకు కలుపు బెడద ఎక్కువైంది. దీంతో చేసేదేమి లేక రైతులు గడ్డి మందు వైపు చూస్తున్నారు. అయితే కొందరు ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన వ్యాపారులు నిషేధిత గడ్డి మందును మహారాష్ట్ర వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి తెలంగాణలో అమ్ముతున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, నిషేధిత మందులు అమ్మితే పీడీ యాక్టు ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించినా అమ్మకాలకు అడ్డుకట్ట పడడం లేదు. ▸▸వివరాలు 2లో

## విషపు గురువుకు కటకటాలే

భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి మేరకు పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. రాజేందర్ పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ నరేష్ కుమార్ క్రైమ్ నం 467/2025 యూ/ఎస్ 109 బిఎన్ఎస్ అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

### సైన్స్ టీచర్ రాజేందర్ అరెస్ట్.. డీఎస్పీ సంపత్‌రావు

భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో త్రాగునీటిలో విషపదార్థం కలపబడిన ఘటనపై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవానాయక్ ఇచ్చిన పిటిషన్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిగా గుర్తింపబడిన సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌ను అదుపులోకి అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా దారుణ చర్యలకు పాల్పడిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేసులో ఇతరుల ప్రమేయం ఉన్న అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని, దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి ఉన్నారు.

## ముగిసిన సురవరం అంతిమయాత్ర

ఆయన కుటుంబసభ్యులు అప్పగించారు. అంతిమయాత్ర పొడవునా 'కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అమర్ రహే' అంటూ సీపీఐ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అంతిమయాత్రలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురవరం సుధాకర్‌రెడ్డి.. శుక్రవారం రాత్రి గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

**పేదల కోసం పోరాడిన గొప్ప నేత**

**సురవరం సుధాకర్‌రెడ్డి: సీఎం రేవంత్**

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. మఖ్దూం భవన్‌కు వెళ్లి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్‌రెడ్డి అని అన్నారు. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత అని గుర్తు చేసుకున్నారు. ''విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణం. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో ఆయన ఒకరు. అధికారం ఉన్నా.. లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదు. సురవరం కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఈ ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టింది. సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తాం'' అని రేవంత్ రెడ్డి అన్నారు.

**సురవరం సుధాకర్‌రెడ్డి, నేను కలిసి**

**పోరాటాలు చేశాం: ఏపీ సీఎం చంద్రబాబు**

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌కు ఆయన వెళ్లారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం చేసిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. సుధాకర్‌రెడ్డితో తనకు సుదీర్ఘ రాజకీయ సంబంధాలు ఉన్నాయన్నారు. గతంలో కలిసి పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. సురవరం దేశ రాజకీయాల్లోనూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. దిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమంలో, ఇతర అనేక సందర్భాల్లో కలిసి పోరాడినట్లు వివరించారు. ''నేనంటే సుధాకర్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండేది. ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను. వ్యక్తిగతంగా నేను చేసే పనులను ఆయన ప్రోత్సహించేవారు. అలాంటి మంచి మిత్రుడు, శ్రేయోభిలాషి చనిపోవడంపై సంతాపం వ్యక్తం చేస్తున్నా. ఆయన మరణం సీపీఐకి ఎంత నష్టమో.. సమాజానికి అంతే నష్టం. ప్రత్యేకంగా దేశానికి, రాష్ట్రానికి తీవ్ర నష్టం. ఆయన సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుంది'' అని చంద్రబాబు తెలిపారు.

## విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం

ఈ కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు.. అంటే మూడు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొంటారన్నారు. ఆదివారం విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం పోస్టర్‌ను ఆ పార్టీ నేతలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. తొలి రోజు.. అంటే 28 న జనసేన లేజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగుతుందని చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఆగస్ట్ 29న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లమెంట్ నియోజక వర్గాల వారిగా చర్చ ఉంటుందని వివరించారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా.. పర్యావరణం, మహిళా బాధ్యత, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చలుంటాయన్నారు. ఏడాది నుంచి అందించిన సుపరిపాలన మీద సైతం చర్చిస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ పాలనలో పార్టీ శ్రేణులతో గడిపే సమయం లేకపోవడంతో ఈ కార్యక్రమంతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ కలిసి ఉంటారన్నారు. ఇక ఆగస్టు 30వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో.. జనసేన మహా సభ మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రారంభమౌతుందని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6.00 గంటలకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని బాధ్యతతో ముందుకు తీసుకుని వెళ్లాలని జనసేన పార్టీ ఆలోచిస్తోందన్నారు.

## ఎరువులపై అలర్ట్

దిశా నిర్దేశం చేశారు. ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంత మేర ఎరువుల సరఫరా జరుగుతుందనే విషయాన్ని వివరాలతో అధికారులు వివరించారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఎరువులు పక్కదారి

## డేంజర్ మందు.. అమ్మకాల జోరు

**సరిహద్దులు దాటుతున్న డేంజర్ మందు..!**

మహారాష్ట్రలో గడ్డి మందును కొనుగోలు చేస్తున్న వ్యాపారులు కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన మీదుగా తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు తరలిస్తున్నారు. మహారాష్ట్రలో ఎలాంటి నిషేధం లేని ఈ మందును వ్యాపారులు ఎగబడి కొంటున్నారు. సరిహద్దులు దాటేందుకు ఎలాంటి చెక్ పోస్టులు లేకపోవడంతో హద్దు అదుపు లేకుండా పోయింది. అక్కడ లీటర్ కు రూ. 400ల నుంచి రూ. 500లకు కొనుగోలు చేసి గ్రామాల్లో రైతులకు లీటర్ కు రూ. 650 నుంచి రూ. 750ల వరకు అమ్ముతున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుంటున్న వ్యాపారులు నిషేధిత గడ్డి మందును అంటగడుతున్నారు. గ్లైఫోసెట్ వాడకంతో పత్తి పంటలో కలుపు సమస్యే ఉడదని గులాబీ పురుగు నివారణకు బాగా పనిచేస్తుందని వ్యాపారులు నమ్మబలికి రైతులకు అమ్ముతున్నారు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు పత్తిలో కలుపు బెడద అధికమవ్వడంతో ఇదే అదనుగా రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని గ్లైఫోసెట్, గ్లైసిల్ వంటి నిషేధిత హెర్బిసైడ్స్ను వ్యాపారులు రైతులకు కట్టబెడుతున్నారు.

**భూమికి ప్రమాదం..!**

ప్రమాదకర రసాయనాలతో కూడిన మందుల వాడకంతో భూమిసారం కోల్పోతుంది. వాటి వాడకం తో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే ప్రమాదం కూడా ఉంది. రైతులు మందులు పిచికారి చేసే ముందు మాస్కులు, గౌజులు వంటి సురక్షిత విధానాలను ఇక్కడ 20 శాతం రైతులు కూడా పాటించరు. ప్రమాదకర రసాయనాలతో కూడిన నిషేధిత గడ్డిమందు వాడకంతో అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. పర్యావరణానికి హానికారకం కావడంతో గతేడాది ఈ కలుపు మందును ప్రభుత్వం నిషేధించింది. పంటలు పండించని ప్రదేశాల్లో మాత్రమేఈ కలుపు మందును వినియోగించాలని, అందుకు వ్యవసాయాధికారి నుంచి సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుందని ప్రభుత్వం ఆంక్షలు విధించినా ఇదిఎక్కడా అమలు కావడం లేదు.

**సీజన్ ను బట్టే అమ్మకాలు..!**

ప్రభుత్వం గ్లైసిల్, గ్లైఫోసెట్ కలుపు మందుపై నిషేధం విధించడంతో ఇక్కడి వ్యాపారులు ఖరీఫ్ కు ముందే మహారాష్ట్ర నుంచి గడ్డి మందు నిల్వలు చేసుకున్నారని సమాచారం. అయితే ఇటీవల కురిసిన వర్షాల వల్ల పత్తి పంటలో అధికంగా కలుపు ఉండడంతో గడ్డి మందును రైతులు ఎగబడి కొనుగోలు చేశారు. అంచనాలకు మించి గడ్డి మందు అమ్ముడుపోవడంతో వ్యాపారుల వద్ద స్టాక్ అయిపోయింది. దీంతో మళ్లీ మహారాష్ట్ర నుంచి ప్రతి రోజు వేలాది లీటర్ల గడ్డి మందును సరిహద్దులు దాటిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ కు ముందు నకిలీ విత్తనాలు, మందుల విషయంలో వ్యవసాయ శాఖ ఆఫీసర్లు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాడులు చేసి చేతులు దులుపుకున్నారు.

## ప్రజల కోసం కాదు, స్వార్థం కోసమే

చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలన బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు. శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒక రోజు కేసీఆర్ మీద, ఇంకో రోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పా రు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

## లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ హబ్‌గా తెలంగాణ ఎదిగింది

తెలంగాణ హబ్‌గా మారిందని, సుల్తాన్‌పూర్‌లో భారత్‌లోనే అతిపెద్ద మెడికల్ డివైజ్ పార్కును ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుల్తాన్‌పూర్ పార్కులో 60కి పైగా కంపెనీలు ఉన్నాయని, ఇక్కడ ఇంప్లాంటేషన్లు, వైద్య పరికరాలు తయారు చేస్తున్నారని చెప్పారు. మన సామర్థ్యం, తెలివితేటలను ప్రజల కోసం ఉపయోగించుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. దీనికి తోడు, పరిశోధనల కోసం ప్రభుత్వం మెడికల్ డేటాను కూడా అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పుడు టారిఫ్‌లు, వ్యాపార సమస్యలు, యుద్ధాలతో ప్రపంచం సతమతమవుతున్నప్పటికీ, ఇది ఇన్నోవేటర్స్, స్టార్టప్‌లు ఏర్పాటు చేసుకోవడానికి సరైన సమయం అని సీఎం అభిప్రాయపడ్డారు.



ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఆవిష్కరణలు, కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. హాజరైన మంత్రి జూపల్లి

**హైదరాబాద్, (నినాదం):** కొల్లాపూర్‌లోని జీయూపీఎస్‌లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 35 ఏండ్ల తర్వాత పాఠశాల సోమశిలలో కలుసుకుని రోజంతా సరదాగా గడిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అలాగే ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం సోమశిలలోని శ్రీ లలితా సోమేశ్వర ఆలయంలో పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టూరిజం లాంచీలో ప్రయాణం చేస్తూ కృష్ణమ్మ అందాలను తిలకించారు. యోగ క్షేమాలు అడిగిన తెలుసుకున్న వారు.. పూర్వ విద్యార్థుల్లో ఎవరికి



ఇబ్బందులు కలిగినా ఒకరికొకరు సహాయం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## మీర్‌పేట ఘటన తరహాలో మరో దారుణం

చేసుకొని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 23న సాయంత్రం పథకం ప్రకారం మహేందర్‌రెడ్డి తన భార్య స్వాతిని కొట్టి బెడ్ మీద పడేశాడు. ఆమె అపస్మాకర స్థితిలోకి వెళ్లిన తర్వాత యాక్సా బ్లేడ్‌తో తల, మొండెం, కాళ్లు, చేతులు వేరు చేశాడు. రాత్రి సమయంలో బయట పెట్రోలింగ్ ఉండటంతో ఎవరికీ అనుమానం రాకుండా చిన్న చిన్న కవర్లలో ముక్కలు తీసుకెళ్లి మూసీ నదిలో పడేశాడు. తల ఒక సారి, కాళ్లు ఒకసారి, చేతులు ఒకసారి ఇలా మూడు సార్లు మూసీ వద్దకు వెళ్లి విసిరేశాడు. శవాన్ని మాయం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నించాడు. ఇదంతా కప్పిపుచ్చేందుకు మరదలు చంద్రకళకు ఫోన్ చేసి స్వాతి కనిపించడం లేదని చెప్పాడు. వీళ్లిద్దరు ఎప్పుడూ గొడవ పడుతుంటారనే అనుమానంతో అసలు ఏం జరిగిందో చూడాలని చంద్రకళ ఈవిషయాన్ని దిల్‌సుఖ్‌నగర్లో ఉంటున్న తన మేనమామ గోవర్ధన్‌రెడ్డికి చెప్పింది. మహేందర్‌రెడ్డికి ఇంటికి ఆయన వెళ్లగా అతనికి కూడా తన భార్య స్వాతి కనిపించడం లేదని చెప్పాడు. దీంతో ఇద్దరూ కలిసి శనివారం రాత్రి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. బోడుప్పల్ బాలాజీహిల్స్ మేడిపల్లి పీఎస్ పరిధిలోకి వస్తుందని ఉప్పల్ పోలీసులు అక్కడికి పంపించారు. ఫిర్యాదు తీసుకునే క్రమంలో మేడిపల్లి పోలీసులు మహేందర్‌రెడ్డిని పలు మార్లు ప్రశ్నించడంతో .. భార్య స్వాతిని చంపింది తానేని నేరం అంగీకరించాడు.కులాంతర వివాహంతో మనస్పర్థలు.. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. ఇవాళ ఉదయం మహేందర్‌రెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లి చూసే సరికి కేవలం మొండెం మాత్రమే మిగిలింది. మొండేనికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులోనే ఉన్నాడని, కేసుకు సంబంధించిన సాంకేతిక ఆధారాలన్నీ పకడ్బందీగా సేకరించిన తర్వాత ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని డీసీపీ తెలిపారు. ''జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో మహిళ శరీర భాగాల కోసం మూసీ నదిలో గాలిస్తున్నాం. కానీ, ఇప్పటి వరకు దొరకలేదు. స్వాతి, మహేందర్‌రెడ్డికి ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన రెండు నెలల నుంచే వీరిద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. అప్పుడు కామారెడ్డిగూడలోనే ఉన్నారు. అక్కడ 498(ఎ) కేసు నమోదైంది. తర్వాత పోలీసులు కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. పెద్దల సమక్షంలో రాజీపడ్డారు. ఇంటర్ చదివిన మహేందర్‌రెడ్డి ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. స్వాతి కాల్ సెంటర్‌లో జాబ్ చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తులో నిందితుడు మహేందర్‌రెడ్డి ఒక్కడేనని తేలింది. స్వాతి హత్య క్షణికావేశంలో జరిగింది కాదు.. గతంలో నాలుగు సార్లు గొడవపడ్డారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో ఇరు కుటుంబాలకు చెందిన వారి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. దీంతో మహేందర్‌రెడ్డికి అతడి కుటుంబ సభ్యులు ఎవరూ సహకరించలేదు. మేం బాగానే ఉన్నాం..భోజనం చేశామని నిన్న రాత్రి కూడా స్వాతి ఫోన్ నుంచి ఆమె తల్లికి మెసేజ్ పంపాడు. 23వ తేదీ ఉదయం ఇద్దరి మధ్య ఏవిషయంలో గొడవ జరిగిందనేదానిపై ఆరా తీస్తున్నాం. పెళ్లయిన ఏడాదిన్నరలోనే నాలుగు సార్లు కౌన్సెలింగ్‌కు వెళ్లారు'' అని డీసీపీ వివరించారు. మీర్‌పేట పరిధి జిల్లెలగూడ న్యూవెంకటేశ్వరనగర్ కాలనీలో ఉండే మాజీ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి ఈ ఏడాది జనవరిలో తన భార్య వెంకట మాధవిని అత్యంత కిరాతకంగా హతమార్చాడు. భార్యను చంపి హ్యాక్సా బ్లేడుతో తలను వేరుచేసి మొండేన్ని మూడు ముక్కలు చేశాడు. ఆ తర్వాత బకెట్‌లో వేడినీటిలో ముక్కల్ని ఉడికించిన తర్వాత మళ్లీ పెద్ద స్టవ్ మీద కాల్చాడు. ఈ క్రమంలో ముక్కలు మాంసం ముద్దలుగా మారిపోయాయి. ఆ తర్వాత మిక్సీలో వేసి పొడిచేసి బకెట్‌లో తీసుకెళ్ళి జిల్లెల్లగూడ చెరువులో పోశాడు.

## గగన్‌యాన్ మిషన్

వేగాన్ని తగ్గించుకుంటూ. సముద్ర జలాల్లో సురక్షితంగా దిగింది. మానవసహిత అంతరిక్ష ప్రయోగాల సమయంలో వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. మాడ్యూల్ భూవాతావరణంలోకి ప్రవేశించిన అనంతరం దాని వేగ నియంత్రణ, ల్యాండింగ్ విషయంలో పారాచూట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన ఈ వ్యవస్థ పనితీరును పరీక్షించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు సమాచారం. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో చేపట్టిన గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో అనేక పరీక్షలు నిర్వహిస్తోంది. జులైలో సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌కు సంబంధించి రెండు హాట్ టెస్టులను విజయవంతంగా చేపట్టింది. 2027లో తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల వెల్లడించారు.

## ఉక్రెయిన్‌కు మరో 3,350 క్షిపణులు

**వాషింగ్టన్:**ఈ ఆయుధ ప్యాకేజీకి యూరోపియన్ దేశాలు నిధులు సమకూరుస్తున్నట్లు తెలిపాయి. దాదాపు ఆరు వారాల్లో ఈ క్షిపణులు కీవ్‌కు చేరుకుంటాయని సమాచారం. అయితే 240 నుంచి 450 కి.మీ పరిధి కలిగిన ఈఆర్ఏఎమ్ క్షిపణులను రష్యాపైకి ప్రయోగించాలంటే ఉక్రెయిన్ పెంటగాన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అమెరికా అధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలను సరఫరా చేసే విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు రష్యా భూభాగంలోని లక్ష్యాలను ఛేదించడానికి అమెరికా రూపొందించిన లాంగ్-రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ ను వినియోగించకుండా పెంటగాన్ అడ్డుకుంటున్నట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. మాస్కో చేపడుతున్న దాడులకు దీటుగా ఆయుధాలను ఉపయోగించకుండా కీవ్ సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పేర్కొన్నాయి. యుద్ధం ముగింపునకు తాను ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇరుదేశాల నేతలు ముందడుగు వేస్తుండకపోవడంతో ట్రంప్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు సహాయంగా అగ్రరాజ్యం పలుమార్లు పెద్ద మొత్తంలో ఆయుధ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌కు 32.2 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, అత్యాధునిక క్షిపణులు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని అమెరికా చట్టసభకు తెలియజేశామని విదేశాంగ శాఖ తెలిపింది. ఇందులో 15 కోట్ల డాలర్లు అమెరికా ఇప్పటికే అమ్మిన ఆర్మర్డ్ వాహనాల నిర్వహణకు, 17.2 కోట్ల డాలర్లు ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు వినియోగిస్తారు. ఉక్రెయిన్ దారుణమైన దాడులకు గురవుతున్న కారణంగా కీవ్‌కు మరిన్ని ఆయుధాలు పంపుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

## కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు

చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిట్టుడు బంద్ జేసి పాలన చెయ్

మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైరల్ ఫీవర్ చికిత్స కోసం వెళ్లినా ప్రయోజనం లేక.. గ్రామ ప్రజలు ప్రైవేటు వైద్యం కోసం అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో స్పెషల్ డ్రైవ్ పెట్టామని.. ఇప్పుడు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం లోపించి గ్రామాలన్నీ పడకేశాయని.. తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు డెంగ్యూతో మృత్యువాత పడటానికి రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు. ఓ పక్క పారిశుద్ధ్య సమస్యల కారణంగా ప్రజలు డెంగ్యూతో మంచాలెక్కుతున్నారు. తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు చికిత్స దొరక్క అన్యాయంగా చనిపోయారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. మరో పక్క గ్రామపంచాయితీల్లో నిధుల్లేక సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు పెట్టి అప్పుల పాలయ్యారు. సమ్మె నోటీసులు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. అసలు మీరేం పాలన చేస్తున్నారు.. ఎంతసేపు ప్రతిపక్ష నాయకులపై పడి ఏడవడం.. కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టడం తప్ప అని.. రేవంత్ సర్కార్ పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బార్లలో మందులు ఫుల్ అని.. ఆస్పత్రుల్లో మందుల్ నిల్ అని మండిపడ్డారు. ఎంతసేపూ వైన్స్, బార్లు పెడతా అంటుంటారే తప్ప ఒక బస్తా యూరియా మాత్రం ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఊర్లకు యూరియా లారీలు వచ్చాయి. 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా గజ్వేల్ రేక్ పాయింట్లో పెట్టాం. కానీ, రేవంత్ హయాంలో ఒక్క యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికిన పరిస్థితి. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కూర్చుని నీతులు చెప్పడం మానుకోవాలి. తిట్టుడు బంద్ జేసి పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు హితవు పలికారు.

## చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

అర్థవంతమైన చర్చలు జరగాలి. సభా గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. ప్రజాసమస్యలపై నిష్పాక్షపాతమైన చర్చలు జరపడానికి చట్ట సభలను వేదికగా మార్చుకోవాలి. వాటి నిబంధనల మేరకు సమావేశాలు జరిగేలా చూడాలి''అని అన్నారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తొలి భారతీయ స్పీకర్‌గా పనిచేసిన విఠల్‌భాయ్ పటేల్‌కు కేంద్రమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. వందేళ్ల క్రితం స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికతోనే దేశంలో పార్లమెంటరీ చరిత్ర మొదలైందన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలో 1919 డిసెంబర్ 24న దేశంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఏర్పాటైంది. 1925లో విఠల్‌భాయ్ పటేల్ ఈ సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.



# ఈ క్వారీ మాకొద్దు..!

**మిడ్ వెస్ట్ క్వారీపై రైతులు, ప్రజల వ్యతిరేక గళం**

**అధిక లోడులతో అతలాకుతలమవుతున్న బ్రిడ్జిలు, రోడ్లు**

**మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**కోదాడ, ఆగస్టు 24(నినాదం):** ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ భారీ మొత్తంలో డబ్బులు దండుకుంటున్న మిడ్ వెస్ట్ క్వారీ పై అధికారులు తక్షణమే ఎంక్వయిరీ నిర్వహించాలని కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం, మంగలి తండ, చిమిర్యాల గ్రామాలలోని ప్రజలు రైతులు కోరుతున్నారు. ఈనెల 19 న మిడ్ వెస్ట్ క్వారీ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ మిడ్ వెస్ట్ క్వారీలో నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణ సంబంధిత గ్రామాలలో నిర్వహించి రైతుల సమస్యలను సేకరించాల్సినది పోయి అదే క్వారీలో ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడం ఏంటి అని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



**ఈ క్వారీకి ఉన్న భూమి ఎంత? వాడుకుంటుంది ఎంత?**

మిడ్ వెస్ట్ క్వారీలో అనుమతులకు మించి ల్యాండ్ ను ఎలాంటి నాలా పర్మిషన్ లేకుండా వాడుతున్నారనీ ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఈ క్వారీలో వచ్చిన వేస్ట్ మెటీరియల్ ను పాలేరు వాగు బఫర్ జోన్ లో పోసుకుంటూ వాగునే ఆక్రమిస్తున్నారనీ ప్రధానమైన ఆరోపణ. దాని వలన 2024 ఆగస్టు 31న వచ్చిన వరదలకు తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన రామాపురం వంతెన దెబ్బతిన్న సంగతి అందరికీ తెలిసిందేనని పలువురు రైతులు వాపోతున్నారు. క్వారీ పక్కన సర్వేనెంబర్ 202లో ఎన్ఎస్పీ కెనాల్ ఆక్రమణ చేసుకొని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు . క్వారీ నిర్వాహకులు మాత్రం మాకు ఉన్న పరిధిలో మాత్రమే వేస్ట్ మెటీరియల్ పోస్తున్నామని అంటున్నారు. క్వారీలో నిర్మాణాలకు అన్నిటికీ ఎలాంటి పర్మిషన్స్ లేకుండా నిర్మించారని ప్రజాసంఘాల నేతలు, అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిమితికి మించి లోతుకి వెళ్తున్న క్వారీ..**

మిడ్ వెస్ట్ క్వారీ పరిమితులకు మించి లోతుగా వెళ్లడం వలన భూగర్భ జలాలు తగ్గి రైతుల బోర్లలో నీళ్లు లేకుండా పోవడం వలన పొలాలు పండటం చాలా ఇబ్బందిగా ఉందని అంతేకాకుండా క్వారీ కూడా రోడ్డుకి అతి సమీపంలో ఉండడం వలన గ్రామస్తులం భయభ్రాంతులకు గురి అవుతున్నామని దీనివలన రాబోయే రోజులలో భూకంపాలు సంభవించే అవకాశం కూడా ఉన్నదని పలువురు ప్రజలు రైతులు ఆవేదన వెలిబుచ్చారు. గతంలో మంగళ తండా గ్రామం రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉండేవి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో ఆయన చొరవతో నూతన రోడ్డు నిర్మించారు. నిర్మించిన కొన్ని రోజులకే ఈ మిడ్ వెస్ట్ క్వారీ భారీ వాహనాలు అధికలోడ్లు లారీలను నడపడం వలన రోడ్డు గుంతలు పడి పాదచారులు, వాహనదారులు కిందపడి కాళ్లు చేతులు విరిగిన సంఘటనలో కూడా ఉన్నాయి. రోడ్డు అద్వాన్నంగా తయారై కాలువ మీద ఉన్న బ్రిడ్జి భయంకరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.

### మంగలితండా రోడ్డు అస్తవ్యస్తం..
**– రైతు ఎల్లయ్య**



కోదాడ మండలంలోని మంగలి తండా వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారింది. తండా కు 500 మీటర్ల దూరంలో ఉన్న మెడ్ వెస్ట్ క్వారీ లో భారీ వాహనాలు ఈ రోడ్డు గుండా వెళుతుండడంతో గుంతలు గా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రహదారి మరమ్మత్తులు చేయించాలని మేడ్ వేస్ట్ క్వారీ వాళ్లను అడిగితే ప్రభుత్వం నిధుల కింద అధికారులే మరమ్మతులు చేపిస్తారని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారు.

### బాంబ్ బ్లాస్ట్‌తో బావిలో నీళ్లు ఇంకిపోతున్నాయి
**– కనక లింగయ్య, రైతు**



మిడ్ వేస్ట్ క్వారీలో బాంబ్ బ్లాస్ట్ లు బాగా జరుగుతున్నాయి. దీంతో వ్యవసాయ బావులన్నీ బూడుతున్నాయి. బావిలో నీళ్ళని ఇంకిపోతున్నాయి. పంట పొలా లకు భారీ నష్టం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం భారీ బాంబ్ బ్లాస్ట్ కు పొలంలో కలుపుతీస్తున్న మహిళలపై గ్రానైట్ రాయి కొద్దిపాటి దూరములో పడ్డది. ఇది రెండోసారి కావడంతో పొలంలో పనిచేయడానికి కూలీలు సైతం రావడంలేదని రైతు అన్నారు.

### పంట పొలాలు దెబ్బతింటున్నాయి
**– దారావత్ వీరు, గ్రామస్తుడు**



మా మంగలి తండా గ్రామానికి 300 మీటర్ల దూరంలో ఉన్న మిడ్ వెస్ట్ గ్రానెట్ వల్ల మన గ్రామానికి మరియు మా పంట పొలాలకు చాలా సమస్యలు వస్తున్నాయి. గ్రామం నుండి ఎన్ హెచ్ 9 వరకు ఉన్న రోడ్డు మిడ్ వేస్ట్ గ్రానెట్ భారీ లారీలు అధిక రవాణా వల్ల రోడ్డు చాలా అధ్వానంగా తయారైంది, భారీ వాహనాలు రోడ్డు మీద వెళ్ళటం వల్లన ప్రమాదాలు జరుగుతున్నాయ. ,అసలు ప్రజా అభిప్రాయ సేకరణ అంటే చుట్టూ పక్కన ఉన్న గ్రామంలో చాటింపు చేపించి ప్రజలు నేరుగా సమాచారం సేకరించాలి కానీ అటువంటి పరిస్థితి లేదు ప్రజలు లేకుండా ప్రజాభిప్రాయం సేకరణ జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా కలెక్టర్ నేరుగా వచ్చి క్వారీ సంబంధిత గ్రామాలలో ఏర్పాటు చేయాలి.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని 13 వ, 14 వ డివిజన్లలో కొలన్ నారాయణ రెడ్డి కాలనీ లో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించుటకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలు కొలను శ్రీనివాస్ రెడ్డి కొలను రాజశేఖర్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి మహిళ అధ్యక్షురాలు ఇందిరా, రమణారెడ్డి జెట్టి, శ్రీనివాస్ రెడ్డి చిర్ర, విజయ్‌కుమార్ గూడాల, రమేష్ వి, జనార్ధన్ రెడ్డి, చారి బాణాల, విజయ్ కావూరు, జయపాల్ రెడ్డి, హనుమప్రసాద్, నల్లూరి నరేష్, వర్మ రాజు, మామిళ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, కర్ణాకర్, కృష్ణంరాజు, వెంకయ్య చౌదరి, పి.హమ్ చౌదరి, వర్మ రాజు, పంగ శ్రీనివాసరావు, కృష్ణమరాజు, ఏలూరి సత్య (నాని), శ్రీశైలం యాదవ్ జగన్ యాదవ్, రమణారెడ్డి జట్టి, శ్రీనివాస్ రెడ్డి చిర్రా, విజయ్ కుమార్, రమేష్, జనార్దన్ రెడ్డి, చారి బాణాల, , సతీష్, రఘురాజు, సురేష్ రాజు, సుబ్బి రామిరెడ్డి, ప్రసాద్ చంద్రశేఖర్ రెడ్డి, విజయ్, కరుణాకర్, గంధం పృథ్వి, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, కిషోర్, ఆంజనేయులు, రామానాయుడు, శ్రీదేవి, నగీన, కరుణ, అనురాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : భీమ్ భరత్



**చేవెళ్ళ ఆగస్టు 24 (నినాదం):** క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, మాసంకాకుండా కులాసం పెంపొందిస్తుందని చేవెళ్ల నియోజకవర్గం పామేన భీమ్ భరత్.ఆదివారం చేవెళ్ళ మండలం తంగడ పల్లీ గ్రామంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం విన్నర్ రన్నర్ లకి బహుమతులును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత క్రీడలలో పాల్గొనడం సమాజానికి ఎంతో మేలుకలిగించే విషయం. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు స్నేహభావాన్ని పెంచుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామ నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీశైలం, మల్లేష్, అంజద్, జగన్, సల్మాన్, ఇలియాస్, అసిఫ్, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, అమీర్, సైఫ్, ప్రశాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, సద్దాం, నదీం, ప్రవీణ్, ఎర్ర రాజు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ముందుంటా..
### కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్, ఆగస్టు 24 (నినాదం) :** మచ్చ బొల్లారం డివిజన్లో సమస్యల పరిష్కరించడంలో ముందు ఉంటానని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చెప్పారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి రాయల్ ఎన్‌క్లేవ్‌లోని నివాసితుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు నివాసితులు తమ కాలనీలోని రోడ్ నంబర్ 3, మరియు 8, లలో, ఇతర అవసరమైన ప్రాంతాలలో సిసి రోడ్లను మంజూరు చేయాలని అభ్యర్థించారని. అదేవిధంగా, లక్ష్మీ నగర్ కాలనీ కమిటీ సభ్యులు తమ కాలనీలో సీసి రోడ్లను మంజూరు చేయాలని కోరుతూ ఒక ప్రాతినిధ్యాన్ని సమర్పించారని కార్పొరేటర్ తెలిపారు. వారికి సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న బిజెపి చీఫ్



**అల్వాల్, ఆగస్టు 24 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన ఎన్ రామచంద్రరావు మొదటిసారిగా బొల్లారం లోనిఅయ్యప్ప స్వామి నీ ఎన్. రామచంద్ర రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బిజెపి నాయకులు మాణిక్ రెడ్డి, వినయ్, అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

## కీసర పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో..
## డీజే ఆపరేటర్లకు అవగాహన



**కీసర, ఆగస్టు 24, (నినాదం) :** కీసర మండలం, కమిషనర్ ఆఫ్ పోలీస్ రాచకొండ ఆదేశాల మేరకు రానున్న గణేష్ ఉత్సవాల-2025 సందర్భంగా, ఏ అంజనేయులు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కీసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సెక్టర్ ఎస్.ఐ.పీలతో కలిసి, కీసరా పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజే ఆపరేటర్లతో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గణేష్ మండపాల్లో డిజే సౌండ్ సిస్టమ్ వాడకూడదని, సరఫరా చేయకూడదని, సుప్రీం కోర్ట్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలనే సూచనలు అందజేయబడినవి. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది డిజే ఆపరేటర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

**ప్రముఖ కవి మాల్యశ్రీకి భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం ప్రదానం**

**పురిమళ్ల సునంద సాహిత్య సేవ అద్వితీయం**

**ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు**



**ఖమ్మం,ప్రతినిధి ఆగష్టు 24 (నినాదం):** ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ పురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ ప్రోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, విశ్లేషక ప్రసంగిస్తూ పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిల్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. పురిమళ్ల ఫౌండేషన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమళ్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది.

**పురస్కారాలు ప్రదానం..**

ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిధుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, కవయిత్రి తాళ్ళూరి లక్ష్మి, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు, కోంద్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాలలో రాణించాలి

**చేవెళ్లలో మెడ్‌ప్లస్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల ఆగస్టు 24( నినాదం):** యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వ్యాపార రంగాలలో రాణించాలని, ఉపాధితో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కందాడ గ్రామ యువకుడు గుర్రాల శశివర్ధన్ రెడ్డి చేవెళ్ల పట్టణంలో ఏర్పాటుచేసిన మెడ్ ప్లస్ మెడికల్ షాపు ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్య సదుపాయాలు చేరువ కావడం ఆనందకరమని అన్నారు. ప్రజలకు అనుకూలమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందించాలనే ఉద్దేశంతో మెడ్ ప్లస్ వంటి సంస్థలు ముందుకు రావడం ఆరోగ్య భద్రతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గుర్రాల శశివర్ధన్ రెడ్డి ప్రారంభించిన ఈ మెడ్ ప్లస్ షాపు స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందనన్నారు. ప్రజలకు అనుకూలంగా మెడ్ ప్లస్ ఏర్పాటుచేసిన గుర్రాల శశివర్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే కాలే యాదయ్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, నాయకులు బండారి శైలజఆగిరెడ్డి, దేవర సమతారెడ్డి, పెంటయ్య గౌడ్, గోనే ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, బలవంత్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవరెడ్డి, అత్తెల్లి అనంత్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అత్తెల్లి శ్రీనాథ్ రెడ్డి, మల్లేష్, రవీందర్ యాదవ్, కుమార్, రాఘవేందర్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్ , పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్‌ను కలిసిన మాదిరి పృథ్వీరాజ్



**జిన్నారం/ పటాన్‌చెరు ఆగస్టు 24 (నినాదం):** పటాన్ చెరు పట్టణంలో పలు కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన ప్రవీణ్ కుమార్ ని, ఐ.బి బంగ్లాలో మాదిరి ప్రిథ్వీరాజ్ కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య పటాన్ చెరు, సమాజ సేవా కార్యక్రమాలు, యువత భవిష్యత్‌లో పాల్గొనవలసిన పాత్ర, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అనేక ముఖ్య అంశాలపై చర్చలు జరిపారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ సమాజపట్ల ఉన్న కృషి, ఆలోచనా విధానం గురించి మాదిరి పృథ్వీరాజ్ ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda — రామాంతపూర్ బ్రాంచ్**
3-12-50/ఎ, గణేష్ నగర్, రామాంతపూర్, ఉప్పల్ కలాన్, హైదరాబాద్-500013.

**బ్యాంక్ ద్వారా మీరు పొందిన రుణములు తిరిగి చెల్లింపు కోరుతూ పంపిన నోటీసు తిరిగి వచ్చినందున ప్రతికా ప్రచురణ**

**రుణగ్రహీత పేరు: మొగదంపల్లి కృష్ణ గౌడ్,** చిరునామా: 3 12 121 4 1 1, సాయి సీమాందర్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 01, గణేష్‌నగర్ కాలనీ, రామాంతపూర్, హైదరాబాద్-500013.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, రామాంతపూర్ బ్రాంచ్ వద్ద మీరు పొందిన బంగారం రుణ ఖాతా నెం. 34010600007117 మరియు వ్యక్తిగత రుణ ఖాతా నెం. 34010600004964 లకు సంబంధించి మీరు బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున, అట్టి బకాయిలు వెంటనే చెల్లించవలసినదిగా కోరుతూ మీకు పంపిన నోటీసు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున పత్రికా ప్రకటన.**

పైన తెలిపిన విషయాన్ని మరియు మీరు వినియోగించుకున్న బంగారు మరియు వ్యక్తిగత రుణములను రిఫర్ చేస్తూ మేము మీకు తెలియజేయునది ఏమనగా మీరు రుణ బాధ్యతలను చెల్లించడములో విఫలమైనందున అట్టి మీ రుణ ఖాతాలు **తేది: 10.03.2025** నుండి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది.

పలుమార్లు మేము మీకు తెలియజేసినప్పటికీ, మీరు గడువు మీరిన బకాయిలను తిరిగి చెల్లించలేదు మరియు మీ రుణ ఖాతాను క్రమబద్ధీకరించలేదు. అందువలన, **ఖాతా నెం. 34010600007117** (బంగారు రుణం) మరియు **ఖాతా నెం. 34010600004964** (వ్యక్తిగత రుణం) ప్రకారం మీకు మంజూరు చేయబడిన రుణ మొత్తాన్ని వర్తించు వడ్డీలతో సహా తిరిగి చెల్లించమని కోరుతూ మీకు పంపిన నోటీసు తిరిగి వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా కోరడమైనది.

**తేది: 21.08.2025** నాటికి మీ రుణ ఖాతాల లోని మొత్తం బకాయిలు **రూ. 4,30,411/- (రూపాయలు నాలుగు లక్షల ముప్పై వేల నాలుగు వందల పదకొండు మాత్రమే)** మరియు వడ్డీ, చార్జీలు మరియు ఇతర వ్యయాలను కలిపి మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేది నుంచి **21 రోజులలోగా** తిరిగి చెల్లించవలసిందిగా మీకు తెలియజేయడమైనది.

పైన తెలిపిన అభ్యర్థనను మీరు పాటించడంలో విఫలమైన ఎడల ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఇతర సెక్యూరిటీలను అమలు చేసేందుకు మాకు అన్ని హక్కులను వినియోగించుకుంటూ మరియు/లేదా మాకు లభ్యమయ్యే పరిష్కారాలు మరియు చట్టబద్ధమైన చర్యలను అనుసరిస్తూ, మా వద్ద మీరు తాకట్టుపెట్టిన బంగారమును బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించడం జరుగుతుంది. అంతేకాక మీ నుంచి రావలసిన పూర్తి రుణ బకాయిని రాబట్టుకొనుటకు మీ బంగారం అమ్మకం రాబడులు తగినంతగా లేని సందర్భంలో మీరు అమలుచేసిన డాక్యుమెంట్ల ప్రకారం మరియు ఇతరత్రా చట్ట నిబంధనల ప్రకారం మాకు గల అన్ని హక్కులను వినియోగించుకుంటూ సదరు మొత్తాన్ని రాబట్టుకొనుటకు తదుపరి చర్యలు తీసుకొనుటకు మేము ముందుకు సాగెదము.

తేది: 22.08.2025 — సం/- బ్రాంచ్ మేనేజర్,
ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ బరోడా

**SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: ఇం.నెం. 7-78, గంగారెడ్డి రోడ్డు, వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా, మంచిర్యాల.

**రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన**

**గమనిక:** చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 31.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 31.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి-కమ్-అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అసిఫాబాద్ వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను **23 ఆగస్టు, 2025న** భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **నాగమల్ల సురేష్ తండ్రి సోమయ్య,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ (మెస్సర్స్ భాగ్య శ్రీ ఏజెన్సీస్), ఇంటి నెం. 3-1-224/ఎ, సిర్పిల్క్ సుభాష్ చంద్రబోస్ కాలనీ, సిర్పిల్క్ కాలనీ, కాగజ్ నగర్, ఆదిలాబాద్, సెల్: 9866097903, పిన్ కోడ్: 504296 మరియు ఇంకా ఇక్కడ కూడా **నాగమల్ల సురేష్ తండ్రి సోమయ్య,** వయస్సు: 39 సంవత్సరాలు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో, కొత్తపేట (కాగజ్‌నగర్) టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 94లో 355.55 చ॥గ॥లు లేదా 297.28 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 13 & 13/ఎలలో నిర్మించబడిన ఇంటి నెం. 1-15-బిఎ0006. **2) నాగమల్ల అన్నపూర్ణ భర్త సురేష్,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: టీచింగ్ (ట్యూషన్స్), క్వా.నెం. టిఆర్‌టి-167/42, సిర్పిల్క్ కాలనీ, సిర్పిల్క్ కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9505767715, పిన్‌కోడ్: 504296. **3) వై. వినయ్ కుమార్ కేరాఫ్ పుల్లయ్య యాద,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (సాయిరామ్ హాస్పిటల్ & టి టు జెడ్ మెడికల్ & అరోహి వైన్స్), ఇంటి నెం. 1-14-381, ద్వారకా నగర్, ఎల్లాగౌడ్ తోట, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9701808717, పిన్‌కోడ్: 504296. | రూ. 70,41,860/- (రూపాయలు డెబ్బై లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల అరవై మాత్రమే) |

**MNCRLTF2212280002 - స్థిరాస్తి యొక్క వివరణ: స్థిరాస్తి షెడ్యూల్:** సబ్ జిల్లా ఆసిఫాబాద్, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో, కొత్తపేట (కాగజ్‌నగర్) టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 94లో 355.55 చ॥గ॥లు లేదా 297.28 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 13 & 13/ఎలో నిర్మించబడిన ఇంటి నెం. 1-15-బిఎ0006 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గడదాస్ శంకర్ యొక్క ఇంటి నెం. 1-15-239 మరియు అదేవిధంగా (ప్రస్తుతం గడదాస్ మల్లయ్య ఇల్లు), **పడమర:** ఉల్లాస్ యొక్క ఇల్లు, **ఉత్తరం:** శివ ప్రసాద్ యొక్క ఇం.నెం. 1-15-237/1, **దక్షిణం:** రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: ఆసిఫాబాద్ — సం/- అధీకృత అధికారి
తేది: 23.08.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు/చట్టబద్ధవారసుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.09.2024 | డిమాండ్ నోటీసు తేది: 26.07.2025 |
|---|---|---|
| 1) **కాయితి ముత్యాలు @ అలియాస్ కాయితి ముత్యాలు గౌడ్ @ అలియాస్ కేతి ముత్యాలు గౌడ్, తండ్రి బిక్షపతి,** వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: 1-107, చిన్నకొండూర్ గ్రా॥, చౌటుప్పల్, వాటర్ ట్యాంక్ దగ్గర, నల్గొండ-508252, బి/ఓ: "శివాని కేబుల్ & నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్", పైన తెలిపిన నివాస చిరునామావలె, 9948485501. **2) కాయితి బాలామణి, భర్త ముత్యాలు కాయితి,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1-107, చిన్న కొండూరు, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి-508252, 7207595501, 9666656202. **3) ఇంద్రజ పొట్ట, తండ్రి వెంకటేష్ పొట్ట,** వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 2-63/1, జైకేసారం, జైకేసారం, చౌటుప్పల్, [illegible] | రావలసిన బకాయి మొత్తం రూ. 30,74,377/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**LBNGRTF2308210001** - [illegible]

తేది: 23.08.2025, ప్రదేశం: నల్గొండ & యాదాద్రి భువనగిరి — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

[illegible]

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు/చట్టబద్ధవారసుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.06.2024 | డిమాండ్ నోటీసు తేది: 26.07.2025 |
|---|---|---|
| 1) [illegible] | రావలసిన బకాయి మొత్తం రూ. 24,83,262/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**MDPTMTF2212270004** - [illegible]

తేది: 23.08.2025, ప్రదేశం: హైదరాబాద్ & మహబూబ్‌నగర్ — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

### మంత్రి తుమ్మల

### 57వ డివిజన్‌లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు పంపిణీ





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 24( నినాదం):** రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలని అన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు. అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ..పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామని అన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు.

మురుగు కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు పడేయవద్దని అన్నారు. అనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గందే రవి



**కల్వకుర్తి, ఆగస్టు 24 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ ఆర్యవైశ్య సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 2025 - 26 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి, 2026 - 27 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కల్మిచర్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలతో పాటు, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బిచాని బాలకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 24 (నినాదం) :** ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా నిలిచిన ఆర్యవైశ్యులు రాజకీయంగా కూడా తమ సత్తాను చాటుకుని చట్టసభల్లోనూ ప్రజాప్రతినిధులుగా ఎదగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్లో మహాలక్ష్మి నగర్ వాసవి హై స్కూల్ బెల్దే భవన్ లో నిర్వహించిన వాసవి యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80 శాతం పన్నులను ప్రభుత్వలకు చెల్లెస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నామని, రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలి ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ గారు అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ 10శాతం కల్పించిన ఘనత మోదీకే బిజెపి పార్టీకి దక్కుతుందని అన్నారు. యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష, కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా నూతనంగా ఎన్నికైన యువజన సంఘంలో అధ్యక్షుడిగా తోడుపునూరి అంజయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి కొండ నర్సింగ్ రావు గుప్తా, కోశాధికారి పసుపునూరి రఘునాథ్ గుప్తా, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నామ్ చోర్ చేసింది సోనియా కుటుంబం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం):** రాహుల్ గాంధీ ఓటు చోర్ అంటూ డ్రామాలు చేస్తుండని ఓటు చోర్ కాదు అసలు ఇటలీ నుండి వచ్చి గాంధీ పేరును చోర్ చేసింది మీరు కాదా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన ఆదివారం విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాహుల్, ప్రియాంక లు ఎంపిలుగా రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిచారు ఓటు చోర్ జరిగి ఉందని కాంగ్రెస్ భావిస్తే తక్షణమే రాజీనామా చేసి గెలిసి వాళ్ళ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. దేశంలో బిజెపి మోదీ 11 ఏండ్ల సూపరిపాలన భరించలేక రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయ చేతకాక రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుతోవ పట్టించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలనీ చూస్తున్నాయని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఓటు చోర్ అని డ్రామాలు చేస్తుండని ఓటు చోర్ కాదు ఇటలీ నుండి వచ్చి గాంధీ పేరును చోర్ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. రాహుల్, ప్రియాంక లు ఎంపిలుగా రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిసారు ఓటు చోర్ జరిగిఉందని కాంగ్రెస్ భావిస్తే తక్షణమే రాజీనామా చేసి గెలిసి వాళ్ళ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. మన ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడితే ఎన్నికల ముందు దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం అని గగ్గోలు పెట్టి ఇప్పుడు దోషులను ఎందుకు ఇంతవరకు శిక్షించలేదని ప్రశ్నించారు. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి నాయకులను కాపాడటానికి రేవంత్ ప్రయత్నం చేస్తున్నాడని తెలంగాణ సమాజానికి అర్థం ఐతుందని అన్నారు. ఫోన్ టాపింగ్, కరెంటు కొనుగోలు కుంభకోణం, కాళేశ్వరం కుంభకోణంలో దోషులను శిక్షించడం ప్రభుత్వానికి చేత కాకపోతే సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేసారు. బీసీ సమాజం పైన తెగ ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎన్నికలో ఒక బీసీ బిడ్డను ఎందుకు నిలబెట్టలేకపోయిందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణలో కొత్తగా మార్వాడి గో బ్యాక్ అని అల్లర్లు చేసే కుట్ర జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే వెనుక కాంగ్రెస్ హస్తం ఉన్నట్లు ప్రజలకు అనుమానం వస్తుందని అన్నారు. హిందువులను విడతీసె కుట్ర జరుగుతుందని దీనికి హిందులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెక్యూలర్ వాదులకు దమ్ముంటే రోహింగ్యల గో బ్యాక్ కు ఉద్యమం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన విశ్వసం కోల్పోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధం అవుతున్నారని తెలియజేసారు. బిజెపి కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహన్ని నింపడానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు రేపు ఇందూర్ జిల్లాకు విచేస్తున్నారని కావున బిజెపి కార్యకర్త కుటుంబ సభ్యులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతంకర్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నడిగడ్డ ప్రజల దశాబ్దాల కల

## నిజం చేసిన మాజీ ఎమ్మెల్యే

### కేసీఆర్, మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామ ప్రజలు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా తెలకపల్లి మండలం నడిగడ్డ ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే చాలు వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నడిగడ్డ వాగు పై వంతెన నిర్మాణం కోసం ఎన్నో ఏళ్ళు గా కన్న కలలు నేడు నిజమయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద నడిగడ్డ ప్రజల ఇబ్బందులను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చెప్పటంతో వెంటనే స్పందించిన కేసీఆర్ చిన్న వాగు పై వంతెన నిర్మాణం కోసం మూడు కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. దీంతో వంతెన నిర్మాణం పూర్తయి వంతెన పై రాకపోకలు సాగిస్తున్న నడిగడ్డ గ్రామ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నడిగడ్డ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన వంతెన నిర్మాణం పూర్తి చేసి నడిగడ్డ ప్రజల కష్టాలను తీర్చారన్నారు. నడిగడ్డ గ్రామ ప్రజల మనసులో వంతెన నిర్మాణం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. వంతెన నిర్మాణంతో రైతుల కష్టాలు విద్యార్థుల కష్టాలు ముగిసినట్టేనని సంతోషం వ్యక్తం చేశారు. చిన్నవాగుపై వంతెన నిర్మాణం కోసం కృషి చేసిన కేసీఆర్ మర్రి జనార్దన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని నడిగడ్డ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 24 (నినాదం) :** హిమేశ్వర గణేష్ మండలి వారు పులాంగ్ చౌరస్తాలో నిర్వహించిన గణపతి ఆగమానం కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లు తెంచడానికి హిందువులు అంత ఏకం కావాలని, భారతీయుల్లో జాతీయ వాదాన్ని రగిలించడానికి ఆనాడు బలగంగాధర్ తిలక్ వినాయకచవితిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అనంతరం మొఘలుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని రక్షించడానికి హిందువులను ఒకటి చేయడానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారాని పేర్కొన్నారు. బలగంగాధర్ తిలక్ అయినా ఛత్రపతి శివాజీ మహారాజ్ కోరుకున్నట్లుగా హిందువులు అంత ఒకటి కావాలని,మన దేశం మీద, మన ధర్మం మీద దాడి జరిగితే హిందువులు అంత సంఘాటీతంగా ఒక్కటై తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికి నిజాం వారసులు కొంత మంది మన ధర్మం పైన, మన గుడుల పైన, మన ఆడబిడ్డల పైన దాడులు చేస్తున్నారని, హిందువులు చూస్తూ ఊరుకోకుండా అందరం ఒక్కటై వారికీ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మన ఐక్యత హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను బావి తరాలకు అందించాల్సిన బాధ్యత యువతపైన ఉందన్నారు కాబట్టి మన పండుగలను భక్తి శ్రద్దలతో నియమనిష్టలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేసారు. గణపతి ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండపం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు సుధా, మఠం పవన్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల హక్కుల కోసం సమిష్టిగా పోరాడాలి






### ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం):** ఉద్యోగుల హక్కుల కోసం సమిష్టిగా పోరాడాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఎస్ఆర్ఎస్పీ, భీంగల్ యూనిట్ కార్యవర్గ సమావేశం ఆర్మూర్ యూనిట్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగుల హక్కుల సాధన కొరకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి పోరాడాలని తెలిపారు 206 సంఘాల భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసి సమక్షంలో టీఎన్జీవో కేంద్ర కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నందు అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్ఎం.హుస్సేని (ముజీబ్), ఇతర రాష్ట్ర జేఏసీ నాయకుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ సమావేశం నందు సుదీర్ఘంగా చర్చలు జరిపారని తెలిపారు. అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కొరకై జంగ్ సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఉద్యమ కార్యాచరణను తెలుపుతూ... సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహదినం గా భావించి, ఆరోజున ఆయా జిల్లాల ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో ఐడీఓసీ కార్యాలయల ముందు, నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం హైదరాబాద్ లలిత కళాతోరణం నందు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీపీఎస్ అంతం కొరకు ఏర్పాటుచేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, ఎస్ఆర్ఎస్పీ యూనిట్ కార్యదర్శి సాయి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఇరు యూనిట్ల కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## హైకోర్టు కోర్టు తీర్పును వెంటనే అమలుచేయాలి

### కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

### పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు 3 నెలలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని స్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగి ందని కావున 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఎస్ అమలు తేదీ 01.09.2004 కు ముందు నియామక నోటిఫికేషన్ లు, వ్రాత పరీక్ష, ఫలితాలు విడుదలై సిపిఎస్ అమలు తేదీ 01.09.2004 తరువాత ప్రభుత్వ ఆలస్యం కారణంగా నియామకం జరిగి, సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న ఉద్యోగ ఉపాధ్యా యులకు, పాత పెన్షన్ వర్తింపజేయాలి అని కేంద్ర ప్రభుత్వం మెమో 57 ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మెమో ఆధారంగా దేశం లోని దాదాపు సగం రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశాయన్నారు. ఈ సమావేశంలో 70 మంది డిఎస్సీ 2003 ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు యు. విజయ్ కుమార్, వెంకట్ రాజ్ రెడ్డి, సురేందర్, రామకృష్ణ, మురళి, మాణిక్యం, పరమేశ్వర్, స్వప్న, మాధవి, రాగసుధ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా పెంచాలి

### యూరియా పంపిణీలో బయోమెట్రిక్ విధానం తొలగించాలి



**వైరా, ఆగస్టు 24 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించడంలో కేంద్ర, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని, రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేక యూరియా అందాకా రైతులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వైరాలో డివిజన్ సోషల్ మీడియా మండల బాధ్యుల సమావేశం బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కావాలని ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు తగిన స్థాయిలో యూరియా అందించకుండా దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఇబ్బందులకు గురి చేస్తూ కుటిల రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా వరి, పత్తి తదితర పంటలు సాగు భూమి అంచనా ఉన్నా కూడా ముందు చూపు లేకుండా పోయిందని, యూరియా అవసరాన్ని గుర్తించకుండా ఆందోళన చేస్తున్న రైతులను అవమానించే విధంగా మంత్రులు, అధికార పార్టీ నాయకులు మాట్లాడటం సబబు కాదని ఆయన గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యూరియా సరఫరాను పెంచాలని, రైతులకు సరిపడేలా అవసరమైన యూరియా అందించాలని, యూరియా పంపిణీలో బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని యూరియా ఎరువుల కోసం ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా డివిజన్ బాధ్యులు గుడిమెట్ల మోహన్ రావు, చెరుకుమల్లి కుటుంబరావు, బదావత్ శ్రీనివాసరావు, అజ్మీరా సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు జడ్పీటిసి రేసులో గురజాల గోపి


### కష్టకాలంలో కాంగ్రెస్ జెండా మోసిన నేత

### కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులు గోపి వైపే



**మణుగూరు ఆగస్టు 24 (నినాదం):** పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో రాబోవు స్థానిక ఎన్నికల్లో జడ్పీటిసి అభ్యర్థి పై రాజకీయ వాతావరణం రోజుకి వేడెక్కిపోతుంది. ఈ జెడ్పీటిసి పీఠం ఎవరి సొంతమవుతుందని పార్టీలో మరియు ఇతర పార్టీలో హాట్ టాపిక్ గా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీకి ఎలైన్స్ గా ఉన్న సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ అయోధ్య చారి పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానంమొన్నటి వరకు దృష్టి సారించింది. అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మృతి చెందిన సంగతి విధితమే. ఆయన లేని లోటుతో మణుగూరు జెడ్పీటిసి పీఠంపై కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే పోటీ బాగా పెరిగిపోయినట్లు సమాచారం. రాష్ట్రస్థాయిలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బలం ఆధారంగా స్థానికంగా పట్టు సాధించాలని పార్టీ అధిష్టానం చూస్తుంది. దీనికి తోడు గ్రామీణ స్థాయిలో బలమైన పట్టున్న టిఆర్ఎస్ పార్టీ ఈసారి జెడ్పీటిసి స్థానాన్ని కైవసం చేసుకోవాలని వ్యూహాల మీద వ్యూహాలు వేస్తుంది. అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అయోమయం పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటివరకు రెండు పార్టీలలో ఎవరు పేరు కూడా ఖరారు చేయకపోవడం రాజకీయాల్లో పెద్ద చర్చి నీ అంశంగా మారింది. గతంలో మణుగూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన గురుజాల గోపి ఈసారి అవకాశం తనకే వస్తుందని ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీస్సులు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది. అయితే కొంతకాలంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా లేకున్నప్పటికీ తనకు మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని దీనిపై స్పష్టమైన హామీ కూడా ఇచ్చినట్లు గోపి తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో మనుగడ కోల్పోయే పరిస్థితులలో గురజాల గోపి మణుగూరు ప్రాంతంలో కీలకంగా వ్యవహరించి పార్టీ కేడర్ కు నష్టం కలగకుండా బలోపేతం చేయడంలో ఎంతగానో ఆయన కృషి చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నేనున్నానంటూ ప్రజలకు భరోసా కల్పించి అప్పుడు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను వ్యతిరేకించి పార్టీని బలోపేతం చేయడంలో ఎంతగానో కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అధిష్టానం నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ సమయం వచ్చినప్పుడల్లా పార్టీ కార్యక్రమాల్లో ప్రజల్లోకి తీసుకు వెళ్తూ తన కంటూ ఒక ప్రత్యేక స్థానం ఇప్పటికీ తన ఉనికి కోల్పోకుండా సామాజిక సేవలు పేద బడుగు వర్గాలు ఆపదలో అండగా నిలుస్తూ ఉంటున్న గోపినేఅధిష్టానం నిర్ణయించే అవకాశం ఉన్నట్లు అధికారుల వర్గాల సమాచారం బట్టి తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు కొన్ని అనివార్యకారణ వలన దూరంగా ఉన్న ,పల్లెల్లో ప్రజలు ఇతను వైపే మొగ్గు చూపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలు ఎక్కడ ఆపదలో ఉన్న నేనున్నానంటూ వాళ్ళ ఆదుకునే నేత కాంగ్రెస్ పార్టీలో ఏకైక నాయకుడు గురజాల గోపి. పినపాక నియోజక వర్గంలో కాంగ్రెస్‌లో నాయకులు మధ్య కొన్ని అభిప్రాయ వేదాలు ఉండటం సహజం, అయి నప్పటికీ పార్టీ జెండాను భుజాన్ని వేసుకుని పేద ప్రజల కొరకు అండగా నిలబడ్డ నేత గురజాల గోపి అని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. పార్టీలో అభిప్రాయ బేధాలు టీ కప్పులో తుఫాను లాంటివని వాటి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధిష్టానం సూచన మేరకే సమిష్టిగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గురజాల గోపి పేర్కొన్నారు.

# అప్పుతో పాటు చెత్తను వదిలి వెళ్లారు



**మచిలీపట్నం, ఆగస్టు 25 (నినాదం) :** సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పూర్తిగా శుభ్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని ఆయన తెలియజేశారు. మచి లీపట్నంలోని లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి.. చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానం గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్ను ల చెత్త కూడా వదిలి వెళ్ళిపోయిందని మంత్రి నారాయణ విమర్శించారు. చెత్త పన్ను వేసినా చెత్తను మాత్రం తొలగించని చెత్త ప్రభుత్వం వైసీపీదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 లక్షల లెగసీ వేస్ట్ ఉందని.. ఇప్పటివరకూ 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో 13 లక్షల టన్నుల చెత్త మిగిలి ఉందని అన్నారు. మచిలీపట్నం లో మొత్తం 42 వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించామని వెల్లడించారు. మచిలీపట్నం లో అదనంగా మెషీన్లు ఏర్పాటు చేసి త్వరిత గతిన చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నిత్యం రాష్ట్రంలో 7,500 టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నా యని మంత్రి నారాయణ పేర్కొన్నారు. వీటి నిర్వహణ కోసం ప్రభుత్వం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇక ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం వచ్చే రెండు సంవత్సరాల్లో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు. వ్యర్థాల నిర్వహణపై పక్కా కార్యాచరణతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్టు నారాయణ స్పష్టం చేశారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలకృష్ణకు చోటు

### సీఎం చంద్రబాబు ప్రశంసలు..



**హిందూపురం, ఆగస్టు 25 (నినాదం) :** హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ హీరో నందమూరి బాల కృష్ణ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. బాలకృష్ణ అందిస్తున్న సేవలకుగానూ లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో చోటు దక్కింది. ఈ నేపథ్యంలోనే ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఆయనకు సత్కారం జరగనుంది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిన బాలకృష్ణను పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు. సోషల్ మీడియ వేదికగా ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.

**దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం**

నందమూరి బాలకృష్ణకు లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో చోటు దక్కటంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. బాలకృష్ణపై ప్రశంసల జల్లులు కురిపించారు. బాలకృష్ణ ప్రయాణం దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు. సినిమా పట్ల బాలకృష్ణకు ఉన్న అంకితభావం వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. చారిత్రాత్మక మైలురాయిని సొంతం చేసుకున్న బాలయ్యకు అభినందనలు తెలియజేశారు.

# శ్రీవారి భక్తులకు అలర్ట్..

### రేపు ఉదయం పది గంటలకు..



**తిరుపతి, ఆగస్టు 25 (నినాదం) :** కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం శుభవార్త చెప్పింది. 2025, నవంబర్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనం (300 రూపాయలు) టికెట్లను రేపు (సోమవారం) అందుబాటు లోకి తేనుంది. సోమవారం ఉదయం 10 గంటల నుంచి టికెట్లు అందుబాటులో ఉంటాయి. టికెట్లు కావాలనుకునే వారు ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. తిరుమల, తిరుపతి వసతి (రూము బుకింగ్) టికెట్లు కూడా రేపు అందుబాటులోకి రానున్నాయి. రేపు మధ్యాహ్నం 3 గంటల నుంచి బుకింగ్ అందుబాటులో ఉంటుంది. లోకి వెళ్లి ఆన్‌లైన్ సేవలు ఎంచుకోవాలి. అక్కడ వసతిలోకి వెళ్లి రూములు బుక్ చేసుకోవచ్చు. టికెట్లకు సంబంధించి దళారీలను నమ్మి మోసపోవద్దని టీటీడీ హెచ్చరించింది. టీటీడీ అఫిషియల్ వెబ్‌సైట్‌లో కానీ, మొబైల్ అప్లికేషన్‌లో కానీ టికెట్లు బుక్ చేసుకోవాలని స్పష్టం చేసింది.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన బాలయ్య

### మంత్రి నారా లోకేష్ అభినందనలు

**అమరావతి,ఆగస్టు25(నినాదం) :** పద్మభూషణ్, తెలుగుదేశం హిందూపూర్ ఎమ్మెల్యే, ప్రముఖ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. బాలకృష్ణ అందిస్తున్న సేవలకు గానూ లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకు చోటు దక్కింది. ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో బాలకృష్ణను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు సత్కరించనున్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలకృష్ణకు స్థానం దక్కడంతో పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

### బాలయ్య రికార్డు తెలుగు ప్రజలందరికీ గర్వకారణం: మంత్రి సవిత



వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో చోటు సంపాదించిన నందమూరి బాలకృష్ణకు ఏపీ మంత్రి సవిత అభినందనలు తెలిపారు. బాలయ్య రికార్డు తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఉద్ఘాటించారు. 50 ఏళ్ల నట ప్రస్థానంతో తెలుగు సినీ కళామతల్లికి బాలయ్య చేసిన సేవలకు లభించిన గుర్తింపు ఇదని నొక్కిచెప్పారు. సినీ, రాజకీయ, సామాజిక సేవా రంగంలోనూ బాలయ్య సేవలు మరువలేనివని ప్రశంసించారు. తండ్రికి తగ్గ తనయుడిగా బాలయ్య గుర్తింపు సాధించారని మంత్రి పేర్కొన్నారు.

### బాలయ్య మావయ్య ఫ్యాషన్, అంకిత భావం మా అందరికీ స్ఫూర్తి: మంత్రి నారా లోకేష్



ఈ క్రమంలో సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. 'తెలుగు సినీ ప్రస్థానంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న బాలయ్య మామయ్యకు శుభాకాంక్షలు. ఈ ప్రత్యేక సమయంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ గోల్డ్ ఎడిషన్‌లో మావయ్యకు చోటు దక్కడం మా కుటుంబానికి, తెలుగు సినీ అభిమానులకు గర్వకారణం. కళ పట్ల బాలయ్య మావయ్యకు ఉన్న ఫ్యాషన్, అంకిత భావం మా అందరికీ స్ఫూర్తి' అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# బాలకృష్ణకు అరుదైన గౌరవం



**అమరావతి (నినాదం):** ఆయన సినీ కెరీర్‌కు 50 ఏళ్లు పూర్తయిన సంగతి తెలిసిందే. ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండడం విశేషం. ఈ మేరకు ఆయన అవార్డుకు ఎంపిక య్యారు. హైదరాబాద్‌లో ఈ నెల 30న బాలకృష్ణను సత్కరించనున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన బాలకృష్ణకు ఆయన కుమార్తె బ్రాహ్మణి, నటుడు నారా రోహిత్ తదితరులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 1974లో 'తాతమ్మ కల'తో బాలకృష్ణ సినీ జీవితం మొదలైంది. 'మంగమ్మగారి మనవడు', 'సీతారామకల్యాణం', 'సమరసింహారెడ్డి', 'నరసింహనా యుడు', 'సింహా'.. ఇలా క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకు లను అలరించి, విజయాలు అందుకున్నారు. 1000కి పైగా రోజులు ప్రదర్శితమై 'లెజెండ్' సరికొత్త రికార్డు నెలకొల్పింది. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడాయన. సినీ రంగానికి తాను చేసిన సేవలకుగానూ కేంద్ర ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని బాలకృష్ణ కొన్ని నెలల క్రితం స్వీకరించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో.. టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రం అవార్డుకు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఎంపికైంది. ఈ క్రమంలో తాజాగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇస్రో 'క్రూ మోడ్యూల్ డ్రాప్ టెస్ట్' సక్సెస్



**నెల్లూరు, ఆగస్టు 25 (నినాదం) :** సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్)లో ఇస్రో ఒక సరికొత్త పరీక్షను ఇవాళ విజయవంతంగా నిర్వహించింది. గగన్‌యాన్ మిషన్ల కోసం ఈ పరీక్షను నిర్వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్ ల సంయుక్త సహకారంతో ఈ పరీక్ష విజయవంతంగా ముగించారు. గగన్‌యాన్ మిషన్ల కోసం పారాచూట్ ఆధారిత డిసిలరేషన్ సిస్టమ్ ఎండ్ టు ఎండ్ ప్రదర్శన చేశారు. ఇస్రో మొదటి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ ఇది. ఇందులో భాగంగా భవిష్యత్తులో ప్రయోగించబోయే మానవ సహిత ప్రయోగాలకు ఉపయోగించే 'క్రూ మోడ్యూల్' టెస్ట్ చేశారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుండి 35 కిలోమీటర్ల దూరంలో భూమి ఉపరితలం నుంచి 3 కిలోమీటర్ల ఎత్తున డ్రాప్ టెస్ట్ చేశారు. ప్రధానంగా ఈ పరీక్షలో వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు, పేరాచూట్ సమర్థత, పనితీరు, వ్యోమగాములను సురక్షితంగా తీసుకురావడానికి కావలసిన పరిస్థితులను పరీక్షించారు. అనంతరం సముద్రంలో పడిన క్రూ మోడ్యూల్‌ను నేవీ దళల వారు సేకరించి చెన్నై పోర్టుకు తరలించారు.

# పొలిటికల్ ఎంట్రీ అప్పుడే..

### నారా రోహిత్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**తిరుపతి, ఆగస్టు 25 (నినాదం) :** రాజకీయ ఫ్యామిలీ నుంచే తాను వచ్చానని.. సమయం వచ్చినప్పుడు తప్ప కుండా పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని యువ కథానాయకుడు నారా రోహిత్ ఉద్ఘాటించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అంది స్తోందని నొక్కిచెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తోందని చెప్పుకొ చ్చారు. ఇంకా ఏపీకి ఉద్యోగ అవకాశాలు రావా ల్సి ఉందని తెలిపారు నారా రోహిత్. నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. ఇవాళ(ఆదివారం) తిరుపతిలో సుందరకాండ మూవీ టీం పర్యటించింది. ఈ సందర్భంగా నారా రోహిత్ మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 27వ తేదీన సుందరకాండ సినిమా విడుదల అవుతుందని ప్రకటించారు. సుందరకాండ సినిమాను కుటుంబం మొత్తం వెళ్లి చూడవచ్చని వివరించారు. ఇది రొమాంటిక్ సినిమా అని.. లవర్ బాయ్‌గా తాను నటించానని పేర్కొన్నారు. ఈ సినిమాలోని పాటలు తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్నాయని వెల్లడించారు. ఈ సినిమాలో రీ ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ శ్రీదేవి నటన అందరికీ నచ్చుతోందని నారా రోహిత్ పేర్కొన్నారు.

**సుందరకాండ సినిమా అందరినీ అలరిస్తుంది : నిర్మాత సంతోష్**

ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతికి వచ్చామని సుందరకాండ చిత్రం నిర్మాత సంతోష్ తెలిపారు. వినాయకచవితి రోజు సుందరకాండ సినిమా అందరినీ అలరిస్తుందని వెల్లడించారు. ఈ సినిమాలోని పాటలు మనస్సును హత్తుకుంటాయని హీరోయిన్ వృతి వాఘాని పేర్కొన్నారు.

# ఆ దుష్ప్రచారం నమ్మొద్దు..

### మంత్రి నారాయణ స్ట్రాంగ్ వార్నింగ్



**పశ్చిమగోదావరి, ఆగస్టు 25 (నినాదం) :** అమరావతి రాజధాని నిర్మా ణంపై కొంత మంది చేసే దుష్ప్రచారం ఎవరూ నమ్మొద్దని ఏపీ మంత్రి నారాయణ సూచించారు. అమరావతి రాజధాని చాలా సేఫ్ అని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడారని.. ఎక్కడా రాజధాని కట్టలేదని ధ్వజమెత్తారు. 2014, 2019లో రూ. 9 వేల కోట్లు రాజధానికి ఖర్చు పెడితే అదంతా నాశనం అయ్యిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమరావతిలో అనేక సమస్యల్ని పరిష్కరించిందని ఉద్ఘాటించారు. అమరావతి క్యాపిటల్ సిటీ వర్క్ స్టార్ట్ అయ్యి, వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్, మూడు రిజర్వాయర్లు, 22,500 క్యూసెక్కుల వాటర్ పంప్ చేసే సిస్టం, చాలా పకడ్బందీగా చేశామని వెల్లడించారు. నెదర్లాండ్స్ వారి వద్ద డిజైన్ చేయించామని వివరించారు. అమరావతిపై జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేపు మార్చి 31వ తేదీకి అధికారులకు 4000 అపార్ట్‌మెంట్‌లలో 250 అపార్ట్‌మెంట్లు తప్పా మిగతావి ఇచ్చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 360 కిలోమీటర్ల ట్రంకు రోడ్డు పనులను సంవత్సరంనరలోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం,ఆగస్టు 25 (నినాదం) :** కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా చేసుకుని ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని జనసేన పార్టీ కేడర్‌కు ఆ పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం వేదికగా సేనతో సేనాని పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు.. అంటే మూడు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొంటారన్నారు. ఆదివారం విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం పోస్టర్‌ను ఆ పార్టీ నేతలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. తొలి రోజు.. అంటే 28 న జనసేన లేజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగుతుందని చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఆగస్ట్ 29న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లమెంట్ నియోజక వర్గాల వారిగా చర్చ ఉంటుందని వివరించారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా.. పర్యావరణం, మహిళా బాధ్యత, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చలుంటాయన్నారు. ఏడాది నుంచి అందించిన సుపరిపాలన మీద సైతం చర్చిస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ పాలనలో పార్టీ శ్రేణులతో గడిపే సమయం లేకపోవడంతో ఈ కార్యక్రమంతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పవన్ కల్యాణ్ కలిసి ఉంటారన్నారు. ఇక ఆగస్టు 30వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో.. జనసేన మహా సభ మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రారంభమౌతుందని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6.00 గంటలకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని బాధ్యతతో ముందుకు తీసుకుని వెళ్లాలని జనసేన పార్టీ ఆలోచిస్తోందన్నారు.

# రంగంలోకి ఎన్టీఆర్ ఫ్యాన్స్ : అనంతపురంలో ఉద్రిక్తం

**అనంతపురం, ఆగస్టు25 (నినాదం) :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దుగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ నివాసాన్ని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముట్టడించనున్నారనే ముందస్తు సమాచారంతో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. దీంతో ఆదివారం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ నివాసంతోపాటు పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసులు మోహరించారు. ఆ క్రమంలో ఆ ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేసి.. ఎమ్మెల్యే నివాసానికి వచ్చే మార్గాల్లో బ్యారికేడ్లను ఉంచారు. మరోవైపు అనంతపురంలోకి ప్రవేశించే జాతీయ రహదారిపై వచ్చే వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఇంకోవైపు గుత్తి సమీపంలోని జాతీయ రహదారిపైకి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ భారీగా చేరుకున్నారు. ముందస్తు సమాచారంలో.. వారిని పోలీసులు అడ్డుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్‌కు వెంటనే ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ వారు డిమాండ్ చేస్తూ.. ఆందోళనకు దిగారు. అలా చేయకుంటే ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ నివాసంతోపాటు టీడీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ హెచ్చరించింది. బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే.. ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలంటూ టీడీపీ అధిష్టానాన్ని ఎన్టీఆర్ ఫ్యాన్స్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో అనంతపురంలో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇక అనంతపురం నగరంలో పోలీసులను భారీగా మోహరించారు. ఎక్కడికక్కడ వాహనదారులను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. అలాగే ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జిల్లా పోలీస్ యాంత్రాంగం చర్యలు చేపట్టింది. జూనియర్ ఎన్టీఆర్‌పై ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ ఒక ఆడియో మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఎమ్మెల్యేపై జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ నిప్పులు చెరుగుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్‌కు వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే తాజాగా చంద్రబాబు సారథ్యంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, కొందరు ఎమ్మెల్యేల వ్యవహారం పట్ల సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే వీరి వైఖరి కారణంగా విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తడంతో.. వెంటనే నివేదిక ఇవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు తెలుస్తోంది. అదే విధంగా విమర్శలకు తావివ్వకుండా నడుచుకోవాలంటూ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం చంద్రబాబు కీలక సూచన చేసినట్లు సమాచారం.


# ఏపీలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు



**అమరావతి, ఆగస్టు 25 (నినాదం) :** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజులు ఏపీ లో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సూచనల ప్రకారం రేపు వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

# ఎరువులపై అలర్ట్..

### అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి, ఆగస్టు 25 (నినాదం) :** ఎరువుల లభ్యత, సరఫరాపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీ సీఎస్, డీజీపీ, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులకు సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్న మార్గనిర్దేశం చేశారు యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని విజిలెన్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమో దు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంత మేర ఎరువుల సరఫరా జరుగుతుందనే విషయాన్ని వివరాలతో అధికారులు వివరించారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఎరువులు

# జగన్ మానసిక స్థితి సరిగ్గా లేదు : హోంమంత్రి అనిత



**అనకాపల్లి, ఆగస్టు 25 (నినాదం) :** గత ప్రభుత్వం ఆర్థిక వ్యవ స్థను ధ్వంసం చేసి, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిందని హోం మంత్రి అనిత అన్నారు. పెంటకోటలో ఆమె పర్యటించారు. ఈ సదర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై అనిత విమర్శలు కురిపించారు. గత ప్రభుత్వం పెంటకోట గ్రామాన్ని పట్టించుకోలేదన్నారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంక్షేమం, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. వైసీపీ హయాంలో ఒక్క రోడ్డయినా వేసారా? అని ప్రశ్నించారు. 2028 నాటికి నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్ మొదటి దశ పనులు పూర్తి అవుతాయని, స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్క్ ద్వారా భారీగా ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. జగన్ మానసిక స్థితి సరిగా లేదని, చంద్రబాబు వయస్సుకైనా గౌరవం ఇవ్వడం లేదంటూ మంత్రి అనిత తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# ఏపీ టూరిజంపై మీరన్నది నిజం..

### ఆనంద్ మహీంద్రా పోస్ట్, సీఎం రిప్లై

**అమరావతి, ఆగస్టు 25 (నినాదం) :** భారతదేశ పారిశ్రామిక దిగ్గజాల్లో ఒకరు, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మధ్య సోషల్ మీడియా ఎక్స్ లో ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అద్భుతమైన టూరిజం స్పాట్స్ ను ఉటంకిస్తూ ఏపీ సీఎం చంద్రబాబు ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. దీనికి ఆనంద్ మహీంద్రా బాగా ఆకర్షితుడయ్యారు. తన అభిప్రాయాన్ని ఆనంద్ మహీంద్రా ఎక్స్ లో పొందుపరిచారు. ఆ పోస్ట్ లో సీఎం చంద్రబాబు, ఏపీ టూరిజం గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'చంద్రబాబు గారూ మీ ప్రకటన చూశాను. మీరు చెప్పింది నిజమే. ఆంధ్రాలో చాలా వరకు సుందరమైన ప్రదేశాలు ఇంకా ప్రాచుర్యంలోకి రాలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని అందమైన బీచ్‌లకు మించి, నది ఎగువన కూడా అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి. పచ్చని కొబ్బరి తోటలు, ప్రశాంతమైన బ్యాక్ వాటర్‌లు అందుబాటులో ఉన్నాయి.' అని ఆనంద్ మహీంద్రా అన్నారు. అంతేకాదు, ఇదే సమయంలో తమ క్లబ్ మహీంద్రా గురించి కూడా ఆనంద్ మహీంద్రా వెల్లడించారు. క్లబ్ మహీంద్రా గురించి తాను గర్వపడటానికి ఒక కారణం ఏమిటంటే, 'మేము మొదట్నుంచీ హాట్‌స్పాట్‌లలో కొత్త గమ్యస్థానాలను( డెస్టినేషన్స్) సృష్టించడానికి కృషి చేయాలని నిర్ణయించుకున్నాం. ఆంధ్రాలో ప్రశాంతమైన బ్యాక్ వాటర్ రత్నం దిండి, ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామం – దిగ్గజం విక్టోరియా అమెజోనికాకు నిలయం, దీని ఆకులు దాదాపు 3 మీటర్లు విస్తరించి, పిల్లవాడిని పట్టుకునేంత దృఢంగా ఉంటాయి (నాల్గవ ఫోటోలో అతిథి సౌజన్యం కన్న అందంగా బంధించారు). అంటూ ఆనంద్ మహీంద్రా సందేశమిచ్చారు. దీనికి వెంటనే సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతానుంచి రిప్లై ఇచ్చారు. ఇందులో చంద్రబాబు ఏమని బదులిచ్చారంటే.. 'మీ సందేశానికి ధన్యవాదాలు. భవిష్యత్తుకు ఏకైక 'ఇజం' పర్యాటకం. ఇది ప్రజలను ఒకచోట చేర్చుతుంది. సంస్కృతులను కలుపుతుంది. జీవనోపాధిని సృష్టిస్తుంది. అంతేకాదు, లక్ష్యాలతో వృద్ధిని నడిపిస్తుంది. కొత్త గమ్యస్థానాలను సృష్టించాలనే మీ దార్శనికతను నేను అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో దిండి వంటి అనేక దాచిన రత్నాలు కనుగొనబడటానికి వేచి ఉన్నాయి. ఆధ్యాత్మిక వారసత్వం నుండి సుందరమైన తిరోగమనాల వరకు, మన రాష్ట్రం ప్రతి ప్రయాణికుడికి అనుభవాల నిధిని అందిస్తుంది. ప్రపంచాన్ని ఆంధ్రప్రదేశ్‌కు స్వాగతించడంలో మాతో భాగస్వామ్యం కావాలని నేను మిమ్మల్ని, మీతో పాటు అన్ని ఆతిథ్య సంస్థల్నీ ఆహ్వానిస్తున్నాను.' అని చంద్రబాబు రిప్లై ఇచ్చారు.

## మోడీ హయాంలో
# ఎరువుల సంక్షోభం..
### ఆత్మనిర్భరత ఎక్కడికి?



నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా దేశంలో ఎరువుల సంక్షోభం కొనసాగుతోందని తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా, 'ఆత్మనిర్భర్ భారత్' నినాదం ఉన్నప్పటికీ, యూరియా, డీఏపీ వంటి ఎరువుల కోసం చైనా వంటి దేశాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఈ సంక్షోభానికి గల కారణాలు, దాని ప్రభావం గురించి విశ్లేషణ ఇది.

**ఎరువుల కొరత – వాస్తవాలు**
కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం, 2025 ఆగస్టు 1 నాటికి దేశంలో యూరియా నిల్వలు 37.19 లక్షల టన్నులు మాత్రమే ఉన్నాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 49.24 లక్షల టన్నులు తక్కువ. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలతో పాటు, బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ కొరతకు రాష్ట్ర ప్రభుత్వాలు నిల్వ చేయకపోవడమే కారణమని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నప్పటికీ, అది వాస్తవం కాదని, కొందరు బీజేపీ పార్లమెంటు సభ్యులే ఈ వ్యాఖ్యలు చేసిన సందర్భం ఉందని లేకపోలేదు.

**నానో యూరియాపై సందేహాలు**
కేంద్ర ప్రభుత్వం, ఇఫ్కో నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ, దానిపై రైతులు విముఖత చూపుతున్నారు. దీనికి కారణం పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనంలో తేలింది. సంప్రదాయ యూరియాతో పోలిస్తే, నానో యూరియా వాడిన పొలాల్లో గోధుమల దిగుబడి 21.6 శాతం, వరి దిగుబడి 13 శాతం తగ్గినట్లు ఈ అధ్యయనంలో తేలింది. అంతేకాకుండా, నానో యూరియా వాడకం వల్ల పండిన గింజలలో ప్రోటీన్ శాతం కూడా తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. నానో యూరియా తయారీ ఖర్చు సంప్రదాయ యూరియా కంటే పదిరెట్లు ఎక్కువ కావడం, దిగుబడి తగ్గడం వల్ల రైతులకు లాభం బదులు నష్టాలు వస్తున్నాయని విశ్లేషణలో పేర్కొన్నారు.

**కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం**
ఎరువుల నిల్వలు ఇంతగా పడిపోవడానికి ప్రధాన కారణం మోడీ ప్రభుత్వ ముందుచూపు లేకపోవడమే అని విమర్శించారు. మే నెలలో టన్ను యూరియా దిగుమతి ధర 400 డాలర్లు ఉండగా, ఇప్పుడు 530 డాలర్లకు పెరిగింది. అయినా, వర్షాలు బాగా పడతాయని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ, ప్రభుత్వం దిగుమతులపై ముందుగా దృష్టి పెట్టలేదని రాజకీయవేత్తలు అంటున్నారు. ఇప్పుడు అధిక ధరకు దిగుమతులు చేయడానికి చైనా వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది నెలన్నర సమయం పడుతుందని పేర్కొన్నారు. ఇది రైతాంగానికి మరింత కష్టాలను తెచ్చిపెడుతుందని విశ్లేషణలో వ్యక్తం చేస్తున్నారు.

**దిగుమతులు, అంతర్జాతీయ రాజకీయాలు**
డిఏపీ దిగుమతుల విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 2024 ఏప్రిల్‌లో టన్ను డిఏపీ ధర 542 డాలర్లు ఉండగా, 2025 జూలైలో అది 800 డాలర్లకు పెరిగింది. ఈ అధిక ధరల వల్ల సబ్సిడీ భారం పెరుగుతుందని, అందుకే ప్రభుత్వం దిగుమతులు తగ్గించిందని ఆరోపించారు. చైనా నుండి దిగుమతులు తగ్గడానికి ఆ దేశ తనిఖీ నిబంధనలే కారణమని కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ లోక్‌సభలో చెప్పినప్పటికీ, అంతర్జాతీయ రాజకీయాలే దీని వెనుక ఉన్నాయని విశ్లేషించారు. క్వాడ్ కూటమిలో చేరి చైనాకు వ్యతిరేకంగా వ్యవహరించడం వల్ల, చైనా ప్రభుత్వం ఎరువుల దిగుమతులపై ఆంక్షలు విధించిందని,ఆత్మనిర్భరత, ప్రభుత్వరంగ పరిశ్రమల భవిష్యత్తు గత ఐదు సంవత్సరాలలో డిఏపీ ఉత్పత్తి తగ్గడం, నిల్వలు పడిపోవడం బ్లాక్ మార్కెట్‌కు దారి తీసిందని విశ్లేషణలో పేర్కొన్నారు. స్వయం సమృద్ధి సాధించాల్సిన ఈరంగంలో, మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ ఎరువుల పరిశ్రమలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 2020 నుండి 2024 వరకు ఎరువుల సబ్సిడీ భారీగా పెరిగిందని, ఈ మొత్తాన్ని దేశీయ ఉత్పత్తిని పెంచడానికి పెట్టుబడులుగా పెట్టి ఉంటే వేలాది మందికి ఉపాధి దొరికి ఉండేదని, అలాగే ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండేది కాదని అభిప్రాయపడ్డారు.

**సంక్షోభానికి దారితీసిన విధానాలు**
మోడీ ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణయాలు ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని విశ్లేషణలో పేర్కొన్నారు. 'కోళ్లను పెంచడం ఎందుకు, గుడ్లు, మాంసం దిగుమతి చేసుకుంటే పోలా' అన్నట్లుగా, ఎరువుల ఉత్పత్తి కోసం పెట్టుబడి పెట్టడం, కార్మికులకు జీతాలు ఇవ్వడం ఎందుకు, దిగుమతి చేసుకుంటే పోలా అన్నట్లుగా పాలకులు వ్యవహరించారు. ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, ఒక దేశంపై పూర్తిగా ఆధారపడడం ప్రమాదకరమని తెలుసుకోలేదని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినప్పుడు, దేశీయ ఉత్పత్తి లేకపోవడం వల్ల సబ్సిడీ భారం అమాంతం పెరిగిందని, అయినా ప్రభుత్వం స్వయం సమృద్ధిపై దృష్టి పెట్టలేదని తెలిపారు. ఈ వైఖరి మన ఆహార భద్రతకు కూడా నష్టదాయకమని, ప్రజలు ఈ విషయాలపై ఆలోచించాల్సి ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు



**వెంకగారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# సాహితీ వట వృక్షం జువ్వాడి గౌతమరావు

## కరీంనగర్ సాహితీ వేత్త
### గౌతమ రావు యాదిలో

ఆయన ఒక సాహితీ పట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కా కుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీదురం ధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్న వారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనా థను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యు నిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీ వేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసం౦్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాళించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియ ఎడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణిం చుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి.

జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – ఆగస్టు 24, 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వ విద్యాల యంలో బీఏ ఎల్ఎల్బీ పట్టా పుచ్చు కున్నాడు. పీవీ నరసింహా రావు, కోవెల సుప్రసన్నా చార్య, కోవెల సంపత్కుమారా చార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్టులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్ లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచు కొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో



అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, ఆయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలం తోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. "కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి. నారాయణ రెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రిక లోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానం తోను గడిపాడు. జనతా పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్య పీఠం ఆయనకు అంకితం చేసింది. 2012 ఆగస్టు 24న కరీంనగర్ సాహితీ వట వృక్షం నేలకొరగగా, 25న ఆయన అంత్యక్రియలకు సాహితీ దిగ్గజాలు, సాహిత్యాభిమానులు, ఆయన బంధు బాంధవులు హాజరై ఘన నివాళులు అర్పించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల.**
**9440595494**

# వరుణ గ్రహాన్ని కనుగొన్న ఖగోళ శాస్త్రవేత్త విలియం హెర్షెల్
### ఫ్రెడెరిక్ విలియం హెర్షెల్ వర్ధంతి





సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్షెల్ (నవంబర్ 15,1738–ఆగష్టు 25, 1822) ఖగోళ శాస్త్రవేత్త. ఆధునిక పరికరాలు లేని కాలంలోనే అంతరిక్షంలోని అద్భుతాలను ఆవిష్కరించిన ఖగోళ శాస్త్రవేత్త సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్షెల్. ఆయన వరుణ (యురేనస్) గ్రహాన్ని కనుక్కొన్నారు.
మొదట మిలటరీ లోని బ్యాండు మేళంలో పనిచేసి, తన పరిశోధనలతో ప్రపంచంలోని మేటి ఖగోళ శాస్త్రవేత్తలలో ఒకరిగా ఎదిగారు. సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్షెల్ తొమ్మిది గ్రహాలలోఒకటైన యురేనస్‌తో పాటు దానికున్న రెండు ఉపగ్రహాల ను,శని, గురు గ్రహాలకు చెందిన రెండేసి ఉపగ్రహాలను కనుక్కున్నారు. స్వయంగా రూపొందించుకున్న టెలిస్కోపులతోనే ఆయన నక్షత్ర మండలాల (గెలాక్సీలు) ఆకారాలతో పాటు, విశ్వం స్వరూపాన్ని కూడా అంచనా వేయడం విశేషం. దాదాపు 2500 నక్షత్ర సముచ్ఛయా (నెబ్యులా)లను, వాటికి సంబంధిం చిన సిద్ధాంతాలను వెలువ రించారు. నక్షత్ర వర్ణపటాల తరంగ౦దైర్ఘ్య పంపిణీని కొలవడానికి ప్రిజమ్స్, ఉష్ణోగ్రత కొలిచే పరికరాలను ఉపయోగించి, హెర్షెల్ ఖగోళ స్పెక్ట్రోఫోటోమెట్రీని ఉపయోగించారు. ఈపరిశోధనల సమ యంలో, హెర్షెల్ పరారుణ వికిరణాన్ని కనుగొన్నారు. సూర్యుని చలన మా ర్గాన్ని నిర్ధరించి, పరారుణ ఉష్ణతరం గాల ఉనికిని చెప్పినది కూడా ఆయనే. ఆయన సుమారు 400కు పైగా టెలిస్కోపులను ఆయన తయా రు చేశారు. జర్మనీలోని హెూనోవర్‌లో 1738 నవంబర్ 15న జన్మించిన విలియం చిన్నప్పట్నించే వయో లిన్ వాయించడం నేర్చుకున్నారు. తండ్రితో కొంతకాలం మిలటరీ బ్యాండ్‌లో పనిచేసి, తరువాత అన్నతో ఇంగ్లండ్ వెళ్లిపోయారు. కొన్నేళ్లపాటు సంగీతం మీదనే ఆధారపడి బతికిన ఆయన తరువాత ఖగోళశాస్త్రంపై ఆసక్తిని పెంచుకుని టెలిస్కోపులతో అంతరిక్ష పరిశీలనచేసే వారు. 1774లో హెర్షెల్ తన మొట్టమొదటి పెద్ద టెలిస్కోప్‌ను నిర్మించారు. అలా 1781లో యురేనస్‌ను కనుగొన్నారు. ఆ ఏడాదే కోప్లీ అవార్డుతో పాటు, ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎంపికయ్యారు. 'సర్'బిరుదును కూడా పొందారు. అప్పటి చక్ర వర్తి జార్జి3 ఆయనను 'రాజ ఖగోళ పరిశీలకుడి' (రాయల్ ఆస్ట్రానమర్)గా నియమించారు. కొద్ది కాలానికే యురేనస్, శని,గురు గ్రహాల ఉపగ్ర హాలను కూడా కనుగొన్నారు. చంద్రు నిపై గల పర్వతాలను చూడడమే కాదు, వాటిఎత్తును కూడా కనుగొన్నారు. 1820లో స్థాపించ బడినప్పుడు రాయల్ ఆస్ట్రోనామికల్ సొసై టీకి మొదటి అధ్యక్షులు. ప్రతిష్ఠాత్మ కమైన నైట్‌హుడ్ సహా అనేక పురస్కారాలు పొందిన ఆయన, 1822 ఆగష్టు 25న తన 84వ ఏట మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

### హైదరాబాద్ తొలి మేయర్
# మాస్టర్ ప్లానర్ కొర్వి కృష్ణస్వామి
### కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి



కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్. ఈ పేరు చాలా మంది విని ఉండక పోవచ్చు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయనకు సంబంధించి ఒకరంగం గురించిచెప్పి,మిగిలిన వాటిని చులకన చేస్తే అది ఆత్మ ఆత్మ ద్రోహము అవుతుంది. ఆయన స్పృశించని అంశం లేదు. కాలూనని రంగం లేదు. ఏ అంశంలో లోతుగా అధ్యయనం చేసినా,అది పి.హెచ్.డి. సంపాదించి పెడుతుంది. రాజకీయ నాయకునిగా, హైదరాబాద్ మేయర్ గా,సిటీమాస్టర్ ప్లానర్‌గా, బి.సి. సంఘాల స్థాపకు నిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా, ముదిరాజ్ కులబాంధవునిగా, పాఠశాలల స్థాపకునిగా, హిం దీ భాష ప్రోత్సాహకునిగా, యాదగిరి దేవస్థాన ధర్మకర్తగా, నిజాం రాష్ట్ర విద్యా సహాద్దారు బోర్డు' సభ్యునిగా,ఇలా ఒకటేమిటి అడుగిడిన ప్రతి చోటాతనదయిన ముద్ర వేసి, ఆయన అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయ మైనవి. ఆయనే కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ .

(ఆగష్టు 25, 1893 –డిసెంబర్ 19,1967). స్వాతంత్ర్య సమరయో ధుడిగా, రచయితగా, విద్యావేత్తగా, ప్రభుత్వోద్యో గిగా హైదరాబాద్ మేయర్‌గా, ఆంధ్రమహాసభ నిర్వాహకులుగా, ముదిరాజ్ మహాసభ నిర్మాతగా, బహుజన వైతాళికులుగా, పరిపాలనా దక్షులుగా ప్రజల మన్నన లందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి కృష్ణస్వామి. తెలంగాణ ఖ్యాతిని ముఖ్యంగా హైదరాబాద్ ఉన్నతిని, ప్రాముఖ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కృష్ణస్వామి ముదిరాజ్ హైదరా బాద్‌లో సామాజిక, రాజకీయ ఉద్యమాలకు ఒకనాడు కేంద్ర బిందువుగాఉన్నారు.దేశ 'స్వాతంత్ర్యోద్యమ చరిత్ర' రాసే ప్యానెల్‌లో కృష్ణస్వామి కూడా సభ్యుడిగా ఉన్నారు. 25ఏళ్ళకు పైగాకౌన్సిలర్‌గా, మేయర్‌గా హైదరాబాద్ రాజకీయాలలో రాణించారు. 1955లో డిప్యుటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ హెూదాలో అనేక కమిటీకు సహాదారుగా పని చేశాడు. 1957లో మేయర్‌గా ఎన్నికై, స్వాతంత్ర్యానంతర హైద్రాబాద్‌కు మొదటి మేయర్ గా పని చేశారు. 1957లో హైదరాబాద్ నాలుగో మేయర్‌గా ఎన్నికైన తర్వాత రాబోయే 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేసిన దీర్ఘ దృష్టి ఆయ నది. 1950లో కొత్తగా హై దరాబాద్ మున్సిపల్ చట్టాన్ని రూపొందించడంలో కృష్ణస్వామి కీలక పాత్ర పోషించారు. 1957లో ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యుడిగా కూడా ఆయన పనిచేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొంది, స్వయంగా 'చంద్రకాంత ప్రెస్'ను నెల కొల్పి, 'దక్కన్ స్టార్' అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించడమే గాకుండా సమర్థ స్వీయ సంపాదకత్వంలలో నడిపించారు. కొద్ది కాంలోనే దక్షిణ భారత ప్రెస్‌లల్లో ప్రముఖ ప్రెస్‌గా పేరు సంపాదించింది. అయన 'సంపాదకత్వంలో వెలువడిన 'దక్కన్ స్టార్', ఆర్య సమాజ్ పత్రిక 'మసావత్', 'న్యూ ఎరా' పత్రికు కూడా చంద్రకాంత ప్రెస్‌లోనే ముద్రించే బాధ్యత తీసుకున్నారు. 1939లో 'మసావత్' అనే ఉర్దూ వార పత్రికకు కూడా సంపాదకులుగా ఉన్నారు.

హైద్రాబాద్‌లో మత సామరస్యం కాపాడడానికి ఆయన చేసిన కృషి కి, నాటి ముస్లిం నేతలు కృష్ణస్వామిని 'ఎంబడిమెంట్ ఆఫ్ సెక్యురిజం' అని కొనియాడే వారు. కె.కృష్ణస్వామి, ఆర్.కేశమ్ సంయుక్త కృషితో 30.9.1922న 'ముదిరాజ్ (ముక్తరాజ) మహా సంఘము,దక్షిణ హైద్రాబాద్' అనే పేరుతో ముదిరాజ్ సంఘం స్థాపించ బడగా, 1941లో తుల్జా భవన్‌లో జరిగిన ముదిరాజ్ మహాసమ్మేళనంలో కె.కృష్ణస్వామి ముదిరాజ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు. అప్పటి నుండి 1961 వరకు నిర్విరామంగా ఈ సంఘానికి అధ్యక్షులుగా పనిచేశారు. 1954లో 'అఖి కృష్ణస్వామి 'అఖిభారత ముదిరాజ్ మహాసభకు అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. దీని తర్వాతనే ముదిరాజ్ సంఘం 'ముదిరాజ్ మహాసభ'గా మార్చ బడినట్లు చెపుతారు. సంపాదన పై ఆశ లేక, ప్రజాసేవే పరమార్థ గా, ఉన్న ఇల్లును కూడా అమ్ముకొని, ప్రజా జీవితంలో మచ్చలేని జీవితం గడిపారు. హైద్రాబాద్ నగర నిర్మాణ చరిత్ర, గోవా రాష్ట్ర స్వాతంత్ర్య ఉద్యమం, ముదిరాజు జాతి చరిత్ర, హైద్రాబాద్ రాష్ట్ర 30 సంవత్సరా రాజకీయ పోరాటం, హైద్రాబాద్ మున్సిపల్ పరిపాన వ్యవస్థ చరిత్ర (1280 ఫసలి / క్రి.శ. 1871 నుండి), నవాబ్ దీన్ దయాల్ జంగ్ బహదూర్ జీవితచరిత్ర, పిక్టోరియల్ హైద్రాబాద్ (హైద్రాబాద్ రాజవంశ, నవాబు, జాగిర్దారు చరిత్ర) తదితరాలను వివిధ భాషల్లో రాశారు. ఆయన రాసిన చరిత్ర గ్రంథాల్లో ఒక్కొక్కటి ఒక్కో పిహెచ్.డి.పట్టా పొందే అర్హత కలిగి ఉన్నాయి. ఆయన పట్టాలేని పరిశోధకునిగా మిగిలి పోయారు..

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# తరాలు మారితే విలువలు మారుతాయా !

నేడు మనం అసాధారణ ఏఐ సాంకేతిక కాలంలో జీవిస్తున్నాం. అర్థ శతాబ్దం నుంచి నేటి వరకు శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ఊహలకు మించి మానవ జీవనశైలినా మార్చి వేసింది, మార్పు కొనసాగుతూనే ఉన్నది. ఈ మార్పుల్లో పర్యావరణం కూడా అదృశ్య పాత్రను వహించడం విశేషం. 20 ఏండ్ల లోపు కాలంలో జన్మించిన ప్రజలను ఒక "తరం" లేదా "జనరేషన్" అని వ్యవహరిస్తాం. ప్రతి 20 ఏండ్లకు ఒక తరం మారుతుంది, నాటి పరిస్థితుల ప్రభావంతో జీవన విధానమే కాకుండా ఆలోచనలు కూడా మారుతాయని మన అనుభవం తెలుపుతోంది. నాటి హీరోలుగా వెలిగిన తాతల తరానికి నేటి డిజిటల్ వెలుగుల్లో పెరుగుతున్న మనుమడి తరానికి ఊహించనంతగా మార్పులు వచ్చాయి. నాటి తరం శిశువు చేతిలో సర్వసాధారణ ఆట వస్తువు ఉంటే నేటి శిశువు చేతిలో స్మార్ట్‌ఫోన్ సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. గత దశాబ్ద కాలానికి పైగా సమయంలో మానవాళి పలు తరాలను చూసింది. మానవాళి వివిధ తరాలను గూర్చి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.
లాస్ట్ జనరేషన్ (1883 – 1900 మధ్య జన్మించిన వారు):
1883 నుంచి 1900 మధ్య కాలంలో జన్మించిన ప్రజలను "లాస్ట్ జనరేషన్" అని పిలుస్తున్నాం. వీరు తొలి ప్రపంచ యుద్ధ విధ్వంసాన్ని చూసి ఎంతో నేర్చుకున్నారు, బాధలను కూడా అనుభవించారు.
గ్రేటెస్ట్ జనరేషన్ (1901–1924 మధ్య జన్మించిన వారు):
1901 నుంచి 1924 మధ్య జన్మించిన ప్రజలను "గ్రేటెస్ట్ జనరేషన్" అని పిలుస్తున్నాం. ఈ తరం ప్రజలు రెండవ ప్రపంచ యుద్ధంతో పాటు "గ్రేటెస్ట్ డిప్రెషన్" ప్రభావాన్ని సహితం కూడా అనుభవించారు. స్వంత కీర్తి కన్న మంచి పనులు చేయడానికి ప్రాధాన్యం ఇచ్చిన ఈ తరం మానవాళి ఆర్థిక అస్థిరత్వాన్ని అనుభవిసూనే బాధ్యతగా పని చేయడం అలవాటు చేసుకున్నారు.
సైలెంట్ జనరేషన్ (1925–1945 మధ్య జన్మించిన వారు):
"సైలెంట్ జనరేషన్"ను "సాంప్రదాయవాదులు (ట్రెడిషనలిస్ట్స్)" అని కూడా పిలుస్తారు. రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాల గూర్చి చర్చించడంతో పాటు యాజమాన్యాల పట్ల విధేయత, అధికారులను గౌరవించడం లాంటి సద్గుణాలను ప్రదర్శించారు.
బేబీ బూమర్స్ జనరేషన్ (1946 – 1964 మధ్య జననం):
1946 నుంచి 1964 మధ్య జన్మించిన తరాన్ని బేబీ బూమర్స్ జనరేషన్ అని పిలుస్తున్నాం. అభివృద్ధి దిశగా మార్పులను ఆహ్వానించడం, వ్యక్తిగత అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం, సాంకేతిక ఆవిష్కరణలను ఇష్టపడడం, పౌర హక్కులను గౌరవించడం, మహిళాభివృద్ధిని ప్రోత్సహించడం, నూతన సాంకేతికతకు అలవాటు పడడం నేర్చుకున్నారు.

తరాల అంతరాలు కొనసాగుతున్న వేళ నాటి తరం మానవ జీవితాలకు, నేటి డిజిటల్ తరం నరుల జీవితాలకు అనంత వ్యత్యాసం కనిపిస్తున్నది. నేడు తాత మనుమళ్ల మధ్య చర్చలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. తాత బాల్యానికి, మనుమడి బాల్యానికి వ్యత్యాసం అపారంగా కనిపిస్తున్నది. ఎన్ని తరాలు మారినా మానవీయ విలువలు మారరాదు. మానవీయతే మనిషిని పశువును నుంచి వేరు చేస్తుంది. టెక్నాలజీ మారడం సహజం, కాని మానవీయ విలువలు మారడం సామాజిక అశాంతికి కారణం అవుతుందని గమనించాలి. తాత, మనుమళ్లు మానవీత కోణంలో ఒకే విధంగా ఆలోచించడం అలవర్చుకోవాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# తెలుగు సాహిత్య సరోవరం సురవరం ప్రతాప్ రెడ్డి

జాలీరు దారుల దోపిడీ భూస్వాముల ఆది
పత్యము హింస దుర్భర దారిద్రం క్రూరమైన
శిక్షలు బానిసత్వం నిర్బంధ వసూళ్లు స్వేచ్ఛ
స్వాతంత్ర్యా లకు సంకెళ్లు ఇవే ఆనాటి నిజాం
నిరంకుశ పాల నకు ఆనవాళ్లు అలాంటి
పరిస్థితి లో నిద్రాణమైన తెలుగు జాతి ని తట్టి
లేపేందుకు ఉవ్వెత్తున ఎగసిన కలం కెరటం
సురవరం గోల్కొండ పత్రిక స్థాపించి జన
జాగృతి చేసిన వ్యక్తి తెలుగు జాతికి వరం
సురవరం ప్రతాప్ రెడ్డి ఖద్దరు ధోవతి మోకాళ్ల
వరకు అంగీ తెల్లని తల పాగా మెడ మీది
నుండి వేలాడే ఉత్తరీయం తో పద హారణాల
తెలుగు ధనాన్ని నింపుకుని కనిపించే గంబీర
మూర్తి తెలుగు సారస్వత క్షేత్రంలో
పసిడిపంటలు పండించిన అక్షర కృషీవలుడు
సురవరం మనకాలపు మల్లి నాథుడు వీరు
తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి కృషి
చేసిన మహా నీయుడు చరిత్ర వున్నంత కాలం
వీరి పేరు మార్ మోగుతుంది తెలంగాణ
వైతాళికుడు ప్రతిభా శాలి మేధావి తెలంగాణ
రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే
గుర్తుకు వచ్చే పేరు
సురవరం ప్రతాపరెడ్డి .



వీరు మే 28, 1896 జన్మించారు పత్రికా సంపాదకుడుగా, పరిశోధకు డుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రం థాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడు .జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి శాసనసభ నియోజక వర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. తెలుగుజాతికి ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందింది. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు లభించింది. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28 న మహబూబ్ నగర్ జిల్లాలోని ఇటిక్యాలపాడులో రంగమ్మ, నారాయణ రెడ్డి దంపతులకు జన్మిం చాడు. ప్రతాపరెడ్డి తండ్రి చిన్నతనం లోనే మరణించారు. అతను చిన్నాన్న రామకృష్ణారెడ్డి వద్ద పెరిగి ఎబియం మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్, మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఎ. చదివాడు. 1916లో మరదలు పద్మావతిని వివాహం చేసుకున్నాడు. సంతానం పదిమంది కాగా, ఇద్దరు కుమారులు విగతజీవులు. నలుగురు కుమారులు, నలుగురుపుత్రికల సంతానం. సురవరం ప్రతాపరెడ్డి తన చదువు పూర్తికాగానే హైదరాబాద్ కొత్వాల్‌గా వున్న రాజబహదుర్ వేంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలోని రెడ్డిహాస్టల్‌కు అతను కోరికపై వచ్చాడు. ఇక్కడ అతను పనిచేసిన దశాబ్ది కాలంలో రెడ్డి హాస్టల్ నిర్వహణను ఒక విద్యాలయంగా తీర్చిదిద్దాడు. నాటి నైవాసిక విద్యార్థులలో దేశభక్తి బీజాలను నాటారు. 1924 ప్రాంతంలో ఈ హాస్టల్ వదాన్యుల సహకారంతో స్థాపించబడింది. ఆ విధంగా హైదరా బాద్‌లో రెడ్డి సాంఘిక సేవా జీవితం పునాదులు వేసింది. మద్రాస్ కళాశాలలో చదువుతున్నప్పుడే నాటి జాతీయ ఉద్యమ ప్రభావం అతనుపై పడింది. నిజాం రాష్ట్రాంధ్ర దుస్థితి రూపురేఖలను మార్చా లన్న తపన ఆనాటి నుండే సురవరం మనస్సులో నాటుకొని పోయింది. హాస్టల్ కార్యదర్శిగా వచ్చాక, వేయి గ్రంథాలున్న హాస్టల్ లైబ్రరీని 11వేల గ్రంథాల వరకు పెంచి, విద్యార్థులలో భాషాభివృద్ధికి కృషిచేశాడు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎ, తిరువాన్ కూరులో బి.ఎల్ చదివాడు. కొంత కాలం పాటు న్యాయవాద వృత్తి నిర్వహించాడు. అనేక భాషలు అభ్యసించిండు. మంచి పండితుడు. 1926లో అతను నెలకొల్పిన గోలకొండ పత్రిక తెలంగాణ సాంస్కృతిక గమనంలో మైలురాయి. గోలకొండ పత్రిక సంపాదకీయాలు నిజాంప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించినయి. నిజాం ఆగ్రహించి సంపాదకీయాలు సమాచార శాఖ అనుమతితోనే ప్రచురించాలని నిబంధన పెట్టిండు. దాన్ని తిప్పికొడుతూ ప్రతాప రెడ్డి ప్రపంచ మేధావుల సూక్తులను సేకరించి సంపాదకీయానికి బదులుగా ప్రచురించిండు. అది మరింత సమస్యగా ఆనాటి ప్రభుత్వం భావించింది. తెలంగాణలో కవులే లేరని ఒక ఆంధ్ర పండితుడు ఎగతాళి చేస్తే దానికి దీటుగా 350 మంది కవుల రచనలతో గోలకొండ కవుల సంచిక అనే సంకలనాన్ని 1934లో ప్రచురించి తిరుగులేని సమాధానం చెప్పాడు. ఆ సంచిక ఇప్పటికీ అపురూపమైనది. తెలంగాణాలో గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించాడు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించాడు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాలయ మహాసభకు, 1944లో జరి గిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు అతన్ను అధ్యక్షుడు. 1951లో ప్రజావాణి అనే పత్రికను ప్రారంభించాడు. 1952లో హైదరాబాదు రాష్ట్రానికి జరిగిన మొదటి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. న్యాయవాదిగా అతను జీవితం ప్రారంభించి, రచయితగా, కార్యకర్తగా, సంపాదకుడుగా జీవితం సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో ముద్రవేసుకున్నాడు. 1953 ఆగష్టు 25న అతను మరణించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతాప్ రెడ్డి పేరిట అవార్డ్ ను సాహితీ వేత్తలకు ఇవ్వాలి వారు జన్మించిన జిల్లాకు సురవరంప్రతాప్ రెడ్డి జిల్లా గా పేరు మార్చాలి ప్రతీ జిల్లా కేంద్రం లో వీరి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి ప్రతీ రచయిత కవి వీరిని ఆదర్శంగా తీసుకుని రచనలు చేయాలి

**కామిడి సతీష్ రెడ్డి ,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు**
**9848445134**




# ప్రేరణకాదు... క్రమశిక్షణ

ఊబకాయాన్ని వదలించుకోవడానికి అందరూ ఉబలాట పడుతుంటారు. బరువు తగ్గేందుకు కడుపు కట్టేసుకుంటారు. నాజూకుగా తయారవ్వాలని.. లేనిపోని డైట్ పాటిస్తూ, వ్యాయామం అంటూ నానా అవస్థలూ పడుతుంటారు. కానీ, చాలామంది మధ్యలోనే చేతులెత్తేస్తారు. అయితే.. క్రమశిక్షణతో ప్రయత్నిస్తే బరువు తగ్గడం పెద్ద విషయమేమీ కాదని అమెరికాకు చెందిన 'అమకా' అంటున్నది. కేవలం నాలుగు నెలల్లోనే 25 కిలోలు తగ్గిన ఈ ఫిట్‌నెస్ ట్రైనర్.. అందరితో 'ఔరా!' అనిపించుకున్నది. ఇందుకోసం తాను చేసిన త్యాగాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నది. ఊబకాయం నుంచి బయటపడటం.. శారీరకంగా కన్నా మానసికంగానే ఎక్కువ కష్టమని అమకా చెబుతున్నది.

ఆరోగ్యకరమైన శరీరాన్ని పొందాలంటే.. పలు త్యాగాలు చేయాల్సి ఉంటుంది. అందుకోసం మానసికంగా సిద్ధమవ్వడం చాలా ముఖ్యం.బరువు తగ్గడంలో పురోగతి స్పష్టంగా కనిపించాలంటే.. జంక్‌ఫుడ్‌కు నో చెప్పాల్సిందే! చాక్లెట్లు, పేస్ట్రీలు, లేట్ నైట్ స్నాక్స్.. మొదలైనవాటిని పక్కన పెట్టేయాల్సిందే! క్రమం తప్పని వ్యాయామం.. తన దినచర్యలో భాగం చేసుకున్నది అమకా. అలసిపోయినట్లు అనిపించినా.. ప్రతిరోజూ ఆరు గంటలకే వ్యాయామం మొదలుపెట్టేది. ఈ అలవాటే.. ఆమె స్థిరంగా, క్రమశిక్షణగా ఉండటానికి సహాయపడింది. సరికొత్త శక్తిని అందించింది.తాను డిటాక్స్ డైట్‌ను ఫాలో అయినట్లు అమకా వెల్లడించింది. ఇందులో భాగంగా వారంలో రెండుమూడు రోజులు మితాహారం తీసుకొనేది. కేవలం పండ్లు మాత్రమే తినేది. ఈ డైట్ ప్లాన్‌తోనే తన నడుము కొలత తగ్గిందని చెబుతున్నది. ఇక ఓవర్‌నైట్ పార్టీలు, ఆల్కహాల్, ఎనర్జీ డ్రింక్స్, ఇతర కూల్ డ్రింక్స్‌కు ఎంత దూరంగా ఉంటే.. అంత మంచిదని చెబుతున్నది. అప్పుడే గుండె ఆరోగ్యం బాగుంటుందనీ, శరీరంలోకి చెడు కొలెస్ట్రాల్ చేరదనీ అంటున్నది. ఈ అలవాటుతో బరువు తగ్గడంతోపాటు డబ్బు కూడా ఆదా అవుతుంది.ఆకలిగా ఉన్నప్పుడు కాదు.. షెడ్యూల్ ప్రకారం తినాలని సూచన చేస్తున్నది అమకా. బాగా ఆకలి వేసేదాకా వేచి ఉండకుండా.. నిర్ణీత సమయాల్లో తినడం మంచిదట.ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం? ఎంత తగ్గుతున్నాం? అనేది ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకుంటూ ఉండాలి. మొదట్లో చిరాకు తెప్పించినా.. శరీరంలో ఎలాంటి మార్పు వస్తున్నదో కచ్చితంగా తెలుసుకోవాలి. అప్పుడే ప్లాన్‌లో ఏవైనా మార్పులు-చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుంది.

### రష్యన్ భామల

# బ్యూటీ సీక్రెట్స్!



రష్యా పడతులు.. అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తారు. లేత గులాబీ వర్ణంలో.. అందానికి సరికొత్త నిర్వచనంగా మెరిసిపోతుంటారు. తాజాగా, వీరి బ్యూటీ సీక్రెట్స్‌ను వెల్లడించారు బ్యుటీషియన్లు. రష్యా మహిళల మేనిఛాయ రహస్యాన్ని బయటపెట్టారు. చర్మాన్ని శుభ్రపరచడానికి రష్యా మహిళలు 'బన్యా స్టీమ్‌బాత్'ను ఎక్కువగా ఆశ్రయిస్తారు. ఈ స్టీమ్‌బాత్ వల్ల చర్మ రంధ్రాలు లోతుగా శుభ్రమవుతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఈ పురాతన చర్మ సంరక్షణ పద్ధతితో.. మానసిక-శారీరక విశ్రాంతితోపాటు చర్మానికి మెరుపు, ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది.ప్లాస్టిక్, రసాయన ఉత్పత్తులకు పూర్తిదూరంగా ఉంటారు. చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేసేందుకు బిర్చ్/ఓక్ కొమ్మలతో తయారైన స్క్రబ్‌లను ఉపయోగిస్తారు. వీటితో చర్మాన్ని సున్నితంగా మసాజ్ చేయడం వల్ల.. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.ఎప్పుడూ చల్లగా, పొడిగా ఉండే రష్యాలో.. చర్మం పొడిబారుతూ ఉంటుంది. అందుకే, చర్మాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి కొన్నిరకాల సముద్రపు ఉత్పత్తులు, పొద్దు తిరుగుడు, ఆముదం నూనెను వాడుతారు. వీటిలో చర్మ ఆరోగ్యాన్ని రక్షించే పోషకాలు, వృద్ధాప్య నిరోధక లక్షణాలు ఎక్కువ. అవి చర్మం, జుట్టుకు మంచి హైడ్రేషన్ అందిస్తాయి.కోల్డ్ వాటర్ థెరపీ, ఐస్ ఫేషియల్స్‌తో చర్మాన్ని ఎప్పటికప్పుడు రిఫ్రెష్‌గా ఉంచుకుంటారు. ఈ థెరపీలతో ముఖచర్మం బిగుతుగా మారుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటంతోపాటు ముడతలూ తగ్గుముఖం పడుతాయి. ఇక కళ్ల కింద వాపును నివారించడంలో కోల్డ్ వాటర్ థెరపీ అద్భుతంగా పనిచేస్తుంది.రష్యన్ల సాంప్రదాయ మాస్కులలో ఎక్కువగా ఉపయోగించే పదార్థాలు.. సోర్ క్రీం, తేనె. వంటింట్లో నిత్యం అందుబాటులో ఉండే ఈ పదార్థాలు.. చర్మాన్ని తేమగా, కాంతివంతంగా ఉంచుతాయి.ఇక క్లెన్సర్లుగా పాల ఉత్పత్తులకు ఓటేస్తారు రష్యన్ అమ్మాయిలు. ఇందులో ఉండే లాక్టిక్ యాసిడ్.. చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సాయపడుతుంది. చర్మం పీహెచ్ సమతుల్యతను కాపాడటంతోపాటు చర్మ సహజవర్ణాన్ని మెరుగుపరచడంలోనూ ముందుంటుంది...ఇలా రసాయన ఉత్పత్తులపై ఎక్కువగా ఆధారపడకుండానే రష్యన్ అమ్మాయిలు అందాన్ని కాపాడుకుంటున్నారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూ.. 'బ్యూటీ'కి కేరాఫ్‌గా నిలుస్తున్నారు.



### సన్‌స్క్రీన్ లోషన్ వాడితే

# విటమిన్-డి లోపం వస్తుందా..?

**వేసవి, వర్షాకాలంలో మాత్రమే కాకుండా, ఏ కాలంలోనైనా సన్‌స్క్రీన్ లోషన్ ఉపయోగించాలని చర్మ నిపుణులు సిఫార్సు చేస్తారు. ఇది చర్మాన్ని సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి రక్షిస్తుంది.అయితే సన్‌స్క్రీన్ నిరంతరం వాడటం వల్ల శరీరంలో విటమిన్ డి లోపం వస్తుందనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఈ విషయంపై నిపుణులు ఏమంటున్నారో ఈ స్టోరీలో తెలుసుకుందాం..**

సన్‌స్క్రీన్, విటమిన్ డి సన్‌స్క్రీన్ వల్ల విటమిన్ డి లోపం రాదు. ఎందుకంటే సన్‌స్క్రీన్ లోషన్ అతినీలలోహిత కిరణాలను పూర్తిగా నిరోధించదు. ఇది కొంత మొత్తంలో కిరణాలను శరీరం లోపలికి వెళ్లడానికి అనుమతిస్తుంది. ఈ కిరణాలు చర్మంపై పడినప్పుడు, విటమిన్ డి ఉత్పత్తికి అవసరమైన ప్రక్రియ మొదలవుతుంది. కాబట్టి సన్‌స్క్రీన్‌ను క్రమం తప్పకుండా వాడేవారు కూడా శరీరంలో విటమిన్ డి స్థాయిలను సులభంగా నిర్వహించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**విటమిన్ డి కోసం ఎండలో ఎంతసేపు..?**



విటమిన్ డి పొందడానికి గంటల తరబడి ఎండలో ఉండాల్సిన అవసరం లేదని డాక్టర్లు వివరించారు. వారానికి కేవలం ఒకటి లేదా రెండు సార్లు 10 నుంచి 30 నిమిషాల పాటు సూర్య రశ్మికి గురికావడం సరిపోతుంది. ఇది శరీరానికి అవసరమైన విటమిన్ డిని అందిస్తుంది.

**ఎక్కువ ఎండ వల్ల నష్టాలు...**

విటమిన్ డి కోసం సన్‌స్క్రీన్‌ను దాటవేయడం సరైన పద్ధతి కాదని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. ఎందుకంటే ఎక్కువ సమయం సూర్యరశ్మికి గురికావడం వల్ల చర్మంపై ముడతలు, అకాల వృద్ధాప్యం వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా ఇది చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

### ఉదయాన్నే ఈ టైమ్‌లో

# నిద్ర లేస్తే ఏమవుతుందో తెలుసా..?

*ఆహారం, నీరు, గాలి లాగే సరైన నిద్ర కూడా ఆరోగ్యానికి చాలా అవసరం. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు.అయితే మంచి నిద్రతో పాటు, ఉదయం సరైన సమయంలో నిద్ర లేవడం కూడా శారీరక, మానసిక ఆరోగ్యానికి అత్యంత కీలకం. ఈ విషయంలో చాలామందికి ఉన్న అపోహలు, వాస్తవాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.*



**ఉదయం నిద్ర లేవడానికి సరైన సమయం ఏది?**

సాధారణంగా పెద్దలు త్వరగా పడుకుని త్వరగా లేవాలని చెబుతుంటారు. ఈ నియమం వెనుక శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం 5 గంటలకు లేవడం అత్యుత్తమ సమయం. ఒకవేళ 5 గంటలకు సాధ్యం కాకపోతే ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా లేవాలి. 5, 6 గంటల మధ్య సమయం మేల్కొనడానికి అత్యంత అనుకూలమైనదిగా చెబుతారు. ఈ సమయంలో వాతావరణం ప్రశాంతంగా, కాలుష్యం లేకుండా ఉంటుంది. త్వరగా లేవడం వల్ల శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది, ఇది రోజంతా మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది.

**ఆలస్యంగా నిద్ర లేవడం వల్ల నష్టాలు...**

ఉదయం 9, 10 గంటల తర్వాత నిద్రలేచే వ్యక్తులు తరచుగా బద్ధకం, చిరాకు వంటి సమస్యలను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యంగా లేవడం వల్ల ఏ పనిపైనా దృష్టి పెట్టలేకపోవడం, ప్రొడక్టివిటీ తగ్గడం జరుగుతుంది. అంతేకాకుండా ఉదయం లభించే సహజ సూర్యరశ్మి, స్వచ్ఛమైన గాలిని కోల్పోవడం వల్ల విటమిన్‌డి లోపం, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయి.




# పతంజలి దీపావళి గిఫ్ట్

## ఈ తేదీన వాటాదారులకు రెట్టింపు ప్రయోజనం




దేశంలోని ప్రసిద్ధ కంపెనీ పతంజలి దీపావళికి ముందు వాటాదారులకు బంపర్ గిఫ్ట్ ఇవ్వబోతోంది. కంపెనీ పెట్టుబడిదారులకు 1 షేరుపై 2 షేర్ల బోనస్ ఇవ్వబోతోంది.దీనికి రికార్డు తేదీని కూడా ప్రకటించారు. బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ బోనస్ షేర్ల కోసం 2025 సెప్టెంబర్ 11 తేదీని ఎంచుకుంది. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ప్రస్తుతం బిఎస్ఇలో జాబితా చేయబడింది. రూ. 2 ముఖ విలువ కలిగిన ఒక స్టాక్‌పై పెట్టుబడిదారులకు 2 షేర్లను బోనస్‌గా ఇవ్వనున్నట్లు కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. దీని కోసం కంపెనీ వచ్చే నెల అంటే సెప్టెంబర్ 11న రికార్డు తేదీని నిర్ణయించింది.అదే సమయంలో బోనస్ షేర్లను ఇచ్చే ముందు కంపెనీ డివిడెండ్ కూడా ఇస్తోంది. బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని ఈ కంపెనీ 1 షేరుపై రూ.2 డివిడెండ్ కూడా ఇస్తోంది. గతంలో కూడా కంపెనీ 2024 సంవత్సరంలో రెండుసార్లు పెట్టుబడిదారులకు డివిడెండ్ ఇచ్చింది. మొదట రూ.8 డివిడెండ్, రెండవసారి రూ.14 డివిడెండ్ అందించింది.

**కంపెనీ ఫలితాలు:**

జూన్ త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అద్భుతమైన ఫలితాలను చూపించింది. కంపెనీ మొత్తం ఆదాయం రూ.8,899.70 కోట్లు. ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.7,177.17 కోట్ల కంటే చాలా ఎక్కువ. కంపెనీ స్థూల లాభం రూ.1,259.19 కోట్లు. ఇది గత సంవత్సరం కంటే 23.81% ఎక్కువ. పన్ను తర్వాత లాభంరూ.180.39 కోట్లు, మార్జిన్ 2.02%.

**విభాగం నుండి ఆదాయాలు:**

ఆహారం, ఇతర ఉత్పత్తుల నుండి రూ.1,660.67 కోట్లు.
గృహ, వ్యక్తిగత సంరక్షణ నుండి రూ.639.02 కోట్లు.
వంట నూనెల ద్వారా రూ.6,685.86 కోట్ల ఆదాయం వచ్చింది.

**కంపెనీ వాటాల స్థితి:**

చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం భారత స్టాక్ మార్కెట్ క్షీణతను చూసింది. మార్కెట్ ప్రధాన సూచిక సెన్సెక్స్ 693.86 పాయింట్ల లాభంతో 81,306.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని పెద్ద కంపెనీలలో కూడా అమ్మకాలు కనిపించాయి. ఇది పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ షేర్లపై కూడా ప్రభావం చూపింది. పతంజలి షేర్లు 0.47 శాతం స్వల్ప క్షీణతతో రూ.1804.05 వద్ద ముగిశాయి.

# నేడు స్థిరంగా బంగారం ధరలు

పెళ్లీల సీజన్, పండుగలు కూడా రానుండటంతో చాలా మంది ఇప్పటి నుంచే తమకు కావాల్సిన బంగారు ఆభరణాలు చేయించుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. కానీ ఈ మధ్య బంగారం ధరలు అనేవి విపరీతంగా పెరుగుతూ అందరికీ షాకిస్తున్నాయి.అయితే ఆగస్టు 24న బంగారం ధరలు ఎలాంటి మార్పులేదు. గోల్డ్ రేట్స్ నేడు స్థిరంగా ఉన్నాయి.నేడు ఆగస్టు 24 ఆదివారం రోజున 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,620 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,150 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1, 01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది.

# క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా.. జాగ్రత్త

*క్రెడిట్ కార్డు మోసాలు ఈ మధ్య కాలంలో అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లను ఓ ముఠా టార్గెట్ చేసి కోట్లు కొల్లగొట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ మోసంలో సుమారు 350 మంది రూ. 2.6 కోట్ల వరకు నష్టపోయారు. ఈ కేసులో ఆరు నెలల తర్వాత పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు. ఇందులో కాల్ సెంటర్ ఉద్యోగులు, ప్రాంతీయ ఏజెంట్లు, సిమ్ కార్డు ప్రొవైడర్లు, క్రిప్టోకరెన్సీ వినియోగదారులు వంటి అనేకమంది ఉన్నారు. ఈ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా, అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డ్ మోసాల నుండి మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవచ్చో కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకుందాం.*

**ఎవరికీ చెప్పొద్దు:**

మీ క్రెడిట్ కార్డ్ ఓటీపీ, సీవీవీ, పిన్ లేదా పాస్‌వర్డ్ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకండి. బ్యాంక్ అధికారినంటూ మీకు ఎవరైనా మీకు కాల్ చేసినా లేదా మెసేజ్ చేసినా మీ సమాచారాన్ని పంచుకోవడం చాలా ప్రమాదకరం. గుర్తుంచుకోండి, ఏ బ్యాంకూ మీకు కాల్ చేసి ఇలాంటి సమాచారం అడగదు.




**బ్యాంక్ కాల్స్:**

మీకు బ్యాంక్ నుండి ఏదైనా కాల్ వచ్చి, వారు సమాచారం అడిగితే, ముందుగా వారి గుర్తింపును సరిచూసుకోండి. దీని కోసం మీరు అధికారిక బ్యాంక్ వెబ్‌సైట్ లేదా కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేసి నిర్ధారించుకోవచ్చు. అనుమానాస్పద కాల్‌లను ఎప్పుడూ నమ్మవద్దు.

**లావాదేవీలపై అలర్ట్ :**

మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై నిరంతరం దృష్టి పెట్టండి. మీ మొబైల్‌లో లావాదేవీ హెచ్చరికలను సెట్ చేసుకోండి. తద్వారా ఏదైనా అనధికార లావాదేవీ జరిగితే మీకు వెంటనే తెలుస్తుంది. ఏదైనా అనుమానాస్పద లావాదేవీ కనిపిస్తే, వెంటనే మీ బ్యాంకుకు, పోలీసులకు తెలియజేయండి.

**డిజిటల్ సేఫ్టీ:**

బ్యాంకింగ్ లేదా డబ్బు సంబంధిత లావాదేవీలు చేసేటప్పుడు పబ్లిక్ వైఫైని ఉపయోగించవద్దు. మీ మొబైల్, బ్యాంకింగ్ యాప్‌లను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండండి. గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్‌స్టోర్ నుండి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోండి. వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు.

**తక్షణ చర్య :**

ఒకవేళ మీరు ఏదైనా మోసం జరిగిందని అనుమానిస్తే, వెంటనే మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయండి. తర్వాత వెంటనే మీ బ్యాంకుకు తెలియజేయండి. పోలీసులకు ఫిర్యాదు చేయండి. మీరు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. త్వరితగతిన చర్య తీసుకోవడం వలన మీ నష్టాలను తగ్గించుకోవచ్చు.ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు ఆర్థిక మోసాల నుండి మిమ్మల్ని మీరు సులభంగా రక్షించుకోవచ్చు. అవగాహనతో ఉండటమే మోసగాళ్లను ఎదుర్కొనే మొదటి అడుగు.

### బంపర్ ఆఫర్ అంటే ఇదీ..

# అతి తక్కువ ధరకే డైలీ 3 డేటా.. 84రోజుల వ్యాలిడిటీ

*గత కొంత కాలంగా బీఎస్ఎన్ఎల్ మంచి మంచి ఆఫర్లతో కస్టమర్లను అట్రాక్ట్ చేస్తుంది. ఇప్పటికే చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు మళ్లారు. ఎయిర్‌టెల్, జియో కంపెనీలు ఏడాది క్రితం రీఛార్జ్ ధరలు పెంచడంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయ్యారు.ఇప్పుడు ఈ ప్రభుత్వ సంస్థ ఓ అద్భుతమైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌లో డేటా, కాలింగ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.*


**84 రోజులు.. 3జీబీ డేటా..**

బీఎస్ఎన్ఎల్ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఈ కొత్త ప్లాన్ గురించి వెల్లడించింది. ఈ ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో అందుబాటులో ఉంది. అన్‌లిమిటెడ్ కాల్స్, ప్రతి రోజూ 3జీబీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. దీంతో పాటు ఈ ప్లాన్‌లో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అయితే ఈ ప్లాన్ ధర కేవలం రూ.599 మాత్రమేనని బీఎస్ఎన్ఎల్ వెల్లడించింది. ఇంత తక్కువ ధరతో ఇతర ఏ నెట్‌వర్క్ ఇటువంటి ప్లాన్ అందించడం లేదు.

**రూ.1కే సిమ్.. డేటా, కాలింగ్**




ఈ అద్భుతమైన ప్లాన్‌తో పాటు బీఎస్ఎన్ఎల్ మరో బంపర్ ఆఫర్‌ను కూడా కొనసాగిస్తోంది. కొంతకాలం క్రితం కంపెనీ ప్రకటించిన ఫ్రీడమ్ ఆఫర్ కింద వినియోగదారులు కేవలం రూ.1కే బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డును పొందవచ్చు. సిమ్ కార్డ్ మాత్రమే కాదు, ఈ ఆఫర్‌తో 30 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 2జీబీ డేటా, ఏ నెట్‌వర్క్‌కైనా అన్‌లిమిటెడ్ కాల్స్ సౌకర్యం కూడా లభిస్తుంది. అయితే ఈ ఆఫర్ ఆగస్టు 31 వరకు మాత్రమే చెల్లుతుంది. ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ ఇలాంటి ఆకర్షణీయమైన ప్లాన్‌లతో ముందుకు వస్తోంది.



### మీ కష్టార్జితాన్ని సక్రమంగా

# ఖర్చు పెడుతున్నారా?

### ఈ 5 పాయింట్లతో చెక్ చేసుకోండి..!



*నేటి ప్రపంచంలో వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ మరింత క్లిష్టంగా మారింది. పెరుగుతున్న జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం, క్రెడిట్ సులభంగా అందుబాటులో ఉండటం వల్ల చాలా మందికి వారు నిజంగా స్థిరమైన ఆర్థిక స్థితిలో ఉన్నారో లేదో అని కచ్చితంగా తెలియదు. విజ్డమ్ హాచ్ వ్యవస్థాపకుడు ప్రముఖ ఫిన్‌ఫ్లూయెన్సర్ అయిన అక్షత్ శ్రీవాస్తవ ఆర్థిక స్థిరత్వాన్ని సూచించే ఐదు ముఖ్యమైన సూచికల గురించి వివరించారు. మీ కష్టార్జితాన్ని సక్రమంగా ఖర్చు చేస్తున్నారా? లేదా అన్నది వాటి ఆధారంగా తెలుసుకోవచ్చు..*

**1. మీ ఆదాయంలో కనీసం 20 శాతం ఆదా చేయడం..** మీ కుటుంబ ఆదాయంలో 20 శాతం లేదా అంతకంటే ఎక్కువ నిరంతరం ఆదా చేయడం ఆర్థిక క్రమశిక్షణకు బలమైన కొలమానం. అధిక నికర విలువ కలిగిన వ్యక్తులలో సగం కంటే తక్కువ మంది మాత్రమే దీనిని నిర్వహిస్తున్నారని శ్రీవాస్తవ వెల్లడించారు. క్రమం తప్పకుండా పొదుపు చేయడం వల్ల అత్యవసర పరిస్థితులకు భద్రతా వలయం ఏర్పడటమే కాకుండా పెట్టుబడులు, దీర్ఘకాలిక సంపద సేకరణకు పునాది కూడా వేస్తుంది.

**2. ఇంటిని సొంతం చేసుకోవడం..** గృహ యాజమాన్యం ఆర్థిక స్థిరత్వానికి కీలకమైన సూచికగా ఉంది. ముఖ్యంగా యువతరం పెరుగుతున్న గృహ ఖర్చులను ఎదుర్కొంటున్నందున. ఆస్తిని సొంతం చేసుకోవడం భద్రతను అందిస్తుందని, అద్దె చెల్లింపులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, విలువ పెరిగే దీర్ఘకాలిక ఆస్తిగా పనిచేస్తుందని శ్రీవాస్తవ నొక్కి చెబుతున్నారు. ఆహారం, వైద్యం, గృహ ఖర్చులు పెరుగుతూనే ఉండటంతో, ఇల్లు కలిగి ఉండటం కేవలం జీవనశైలి ఎంపిక కంటే ఎక్కువ - ఇది జీవితంలోని ప్రారంభంలోనే కొంతమంది సాధించగలిగే వ్యూహాత్మక ఆర్థిక ప్రయోజనం.

**3. రుణాన్ని నిర్వహించగలిగేలా ఉంచడం..** అప్పు అనేది స్వతహాగా చెడ్డది కాదు. కానీ దానిని బాధ్యతాయుతంగా నిర్వహించడం చాలా ముఖ్యం. మీ ఇంటి ఆదాయంలో మూడో వంతు కంటే తక్కువ మొత్తాన్ని చెల్లించాలని శ్రీవాస్తవ సలహా ఇస్తున్నారు. చాలా మంది తెలియకుండానే రుణాలతో తమను తాము ఎక్కువగా ఖర్చు చేసుకుంటారు. దీనివల్ల ఆర్థిక ఒత్తిడి ఏర్పడుతుంది. అప్పును అదుపులో ఉంచుకోవడం వల్ల మీరు అధిక తిరిగి చెల్లించే బాధ్యతల చిక్కుల్లో పడకుండా అవసరమైన వాటిని కవర్ చేసుకోవచ్చు, ఆదా చేసుకోవచ్చు, పెట్టుబడి పెట్టవచ్చు.

**4. రెండేళ్ల ఆర్థిక రన్‌వే కలిగి ఉండటం..** రెగ్యులర్ ఆదాయం లేకుండా రెండేళ్లపాటు జీవించగలగడం ఆర్థిక భద్రతకు బలమైన సంకేతం. ఈ ప్రయాణం కెరీర్ మార్పులను అన్వేషించడానికి, వ్యాపారాన్ని ప్రారంభించడానికి లేదా అత్యవసర పరిస్థితులను భయం లేకుండా నిర్వహించడానికి స్వేచ్ఛను అందిస్తుందని శ్రీవాస్తవ వివరించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరసన తెలిపే
# హక్కులను కాల రాయడం దుర్మార్గం

### స్వేచ్ఛ స్వాతంత్రాలను కాల రాయడం అమానుషం

### ఇఫ్టు, సిఎంఎస్, పిఓడబ్ల్యు(విముక్తి) ప్రజా సంఘాలు



**జవహర్‌నగర్, ఆగస్టు 24 (నినాదం):** ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరసన తెలిపే హక్కులను ప్రభుత్వాలు కాల రాయడం దుర్మార్గమని ప్రజా సంఘాలు వ్యాఖ్యానించాయి. బిజెపి ఆర్ఎస్ఎస్ కను సన్నల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నారని ప్రధాని ఒత్తిడితోనే వరంగల్ సభను తెలంగాణ పోలీసులు భగ్నం చేయడంతో తేట తెల్లం అయిందని ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరసన తెలిపే హక్కులను కాలరాయడం దుర్మార్గమని ఇఫ్టు, సి ఎం ఎస్, పి ఓ డబ్లు, (విముక్తి) ప్రజాసంఘాలు వ్యాఖ్యానించాయి. వరంగల్ సభను తెలంగాణ ప్రభుత్వం భగ్నం చేయడానికి నిరసిస్తూ ఆదివాసుల హక్కుల నేతలు ఇచ్చిన పిలుపులో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పిఓడబ్ల్యు (విముక్తి) నాయకులు చుక్క కళా ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇఫ్టు జాతీయ కార్యదర్శి షేక్షావలి మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు సంఘీభావ వేదికను విజయవంతం చేయాలని గత నెల రోజులుగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటే తెలంగాణ ప్రభుత్వం సభకు పర్మిషన్ లేదంటూ తిరస్కరించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్వేచ్ఛ స్వాతంత్రాలను కుట్రపూరితమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య న్యాయమైన ప్రజల డిమాండ్లను పరిష్కారం కొరకు జరుగుతున్న ఆందోళన నిరసనలను అడ్డుకోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా పాలన అస్తవ్యస్తంగా మారిందని రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇది విడ్డూరంగా ఉందని తెలిపారు. సీఎం మాటలు నీటి మూటలుగా మిగిలాయని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, మహమ్మద్ రషీద్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ స్పెషల్ డ్రైవ్



**జవహర్‌నగర్, ఆగస్టు 24 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తన ఆదాయాన్ని పెంచుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందరోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేపట్టిన ఈ తనిఖీల్లో ట్రేడ్ లైసెన్స్ లేని వారికి అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని లేకపోతే చట్ట పరంగా చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. లైసెన్సుదారులు తమ ట్రేడ్ లైసెన్సులను ప్రతిఏటా తప్పనిసరిగా రెన్యువల్ చేయించుకోవాలని తద్వారా కార్పొరేషన్ కు తగిన విధంగా సహాయ పడాలని తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మిగతా అన్ని కార్పొరేషన్ల కంటే అభివృద్ధిలో ముందంజలో ఉండాలని కమిషనర్ వసంత ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తుడు విధిగా వ్యాపార ఫీజులు చెల్లించాలని తద్వారా కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కూనా శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, భూపతి రెడ్డి గార్లతో పాటు టీపీసీసీ సభ్యులు, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా..

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**అల్వాల్. ఆగస్టు, 24 (నినాదం):** గెలిపించిన ప్రజల ఋణము అభివృద్ధితో తీర్చుకుంటానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్‌లోని చిత్తరయ్య రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ టూల్ రూమ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్, హాజరయ్యారు. ప్రారంభోత్సవాన్ని నిర్వహించి, కాలనీ అభివృద్ధిలో భాగస్వాములైన వారందరికీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని, మల్కాజిగిరి అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తరయ్య రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాలమల్లు, ఉపాధ్యక్షుడు బిక్షపతి గౌడ్, సంయుక్త కార్యదర్శి నారప్ప రెడ్డి, కోశాధికారి సత్యనారాయణమూర్తి, సంఘ సేవకులు డా. పట్టాభి, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రామచంద్రయ్య కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ ,బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, హేమంత్ పటేల్, డిల్లీ పరమేష్, సురేందర్ రెడ్డి, సురేష్, మోసిన్ , ప్రభాకర్ గౌడ్, జమ మహేందర్, జమ్మధర్ ముత్యాలు, జనార్ధన్ తదితర నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### తెలంగాణ కురుమ సంఘం ఎన్నికల ప్యానెల్
### మల్కాజిగిరి మీడియా కమిటీ కన్వీనర్‌గా సాయి ప్రసాద్



**అల్వాల్. ఆగస్టు, 24 (నినాదం):** కురుమ సంఘం ఐక్యతకు, అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల ప్యానెల్ "మల్కాజిగిరి మీడియా కమిటీ కన్వీనర్"గా ఎంపికైన కుంట సాయి ప్రసాద్ కురుమ తెలిపారు. ఆదివారం అల్వాల్లో మీడియాకు ఆయన ఓ ప్రకటన ద్వారా వివరించారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం స్టేట్ మీడియా కమిటీ తరపున రాష్ట్ర ఎన్నికల ప్యానెల్ స్టేట్ మీడియా కమిటీ కన్వీనర్ దొడ్డి శ్రీనాథ్ కురుమ తనకు నియామక పత్రం అందించారని సాయి ప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు కురుమ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో..
# మౌలిక వసతులు కల్పిస్తాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే అనేక సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి అనువైన స్థలాలను కేటాయించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల అసోసియేషన్ సభ్యులు షేక్ సాజిద్, వేణు సాదుల, నాయుడు, ఖయూమ్, రెహమాన్, మోహన్ రెడ్డి, అంజద్, కృష్ణ, మున్నా, షఫీ, ప్రమీల, లక్ష్మి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య స్కూల్

### ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్‌ను సీజ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్




**చేవెళ్ళ ఆగస్టు 24(నినాదం):** నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు పెరిగిపోతుందని టీవీ, పేపర్స్ లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకొని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు చేవెళ్ల శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత బీఈడీ చేసినటువంటి టీచర్లు లేరని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూం లు మూత్రశాలలు లేవని అన్నారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ సెల్లార్లో తరగతులు నిర్వహిస్తున్నారని వెంటనే డి ఈ ఓ, ఎంఈఓ పాఠశాలను సందర్శించి శ్రీ చైతన్య స్కూలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్పొరేట్ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య పాఠశాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు మాల చందు, రిషికిరణ్, అల్తాఫ్, జుబేర్, కైఫ్, శివ కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ఐఐసీ కాలనీ అభివృద్ధిలో..
# సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 – సూరారం డివిజన్ టీఎస్ఐఐసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఎస్ఐఐసీ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గానికి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్లలో గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామన్నారు. టీఎస్ఐఐసీ కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం పాత్ర ఎంతో కీలకమని అందుకు నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నేతి రాజా, ఉపాధ్యక్షులు గోపి యాదవ్, ప్రధాన కార్యదర్శి గిరిధర్, కోశాధికారి కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు చెక్క సురేష్ బాబు, కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామిని..
## దర్శించుకున్న సిజిఆర్ కుటుంబసభ్యులు



**జిన్నారం/పటాన్ చెరు, ఆగస్టు 24 (నినాదం):** మల్లికార్జున స్వామి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సంధ్య దంపతులు, అనంతారం మాజీ సర్పంచ్ చిమ్ముల నరేందర్ రెడ్డి, దీపా దంపతులు ఆదివారం శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... మల్లికార్జున స్వామి కృపతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు

### కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలు కోసం
### 25న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి
### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం):** సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25న చేపట్టనున్న చెల్లెలు కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల శాఖ అధ్యక్షులు కీలు కానీ లక్ష్మణ్ తెలిపారు. సూరారం డివిజన్ షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో పసుల అంజయ్య అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శుల సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలు కానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచలేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరుకులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు ఇప్పటివరకు ఇవ్వలేదు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గత 15 రోజుల నుండి సూరారం డివిజన్ లో పలు బస్తీలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా సూరారం డివిజన్ లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మాన్యువల్స్ నుండి మురుగునీరు రోడ్లమీద పారుతూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా గుంతల మయంగా రోడ్లు ఉన్నాయని, షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డు రాజీవ్ గాంధీ పార్కు దగ్గర నుండి షాపూర్ నగర్ సిఎంఆర్ స్కూల్ వరకు షాపూర్ నగర్ బొడ్రాయి నుండి మారుతి మెడికల్ హాల్ వరకు పూర్తిగా ఆక్రమణకు గురై ప్రజలు నడవడానికి కూడా అసౌకర్యంగా మారాయి అన్నారు. ఎమర్జెన్సీ టైంలో కనీసం అంబులెన్స్ వచ్చే దారి కూడా లేదని డివిజన్‌లో కమ్యూనిటీ హాల్స్ ఉన్నా ప్రజల అవసరాలకు ఉపయోగపడకుండా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని వాటిని వెంటనే గుర్తించి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు సౌకర్యాలు లేవని కనీసం మంచినీళ్లు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వపాఠశాలల బాత్రూంల దగ్గర నుండి వెళితేనే ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తుందని, టాయిలెట్లలోకి వెళ్ళే విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచన చేయాలని అన్నారు. డివిజన్ లో ఉన్న అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు లేక అద్దె రూములలో పిల్లలు, టీచర్స్ ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే అంగన్వాడి సెంటర్ల అన్నింటికి సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, కరుణాకర్, భాష తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రారంభం

### పాల్గొన్న ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు24,(నినాదం):** జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ , టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి. మాజీ ఏమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లు వజ్రేష్ యాదవ్, బండి రమేష్ , కోలన్ హనుమంత్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి మినీ భారతదేశం లాంటిది

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి మినీ భారతదేశం లాంటిదని అన్ని రాష్ట్రాలు ప్రజలు ఇక్కడ నివసిస్తారని వారందరికీ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కూకట్ పల్లి శాసనసభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా నాతోపాటు కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీకు అండగా ఉంటాడని భరోసా ఇచ్చాడు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా శేరిలింగంపల్లికి అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి సంక్షేమం పెద్ద ఎత్తున చేశామన్నారు. రూ.9,500 కోట్లతో రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించామని చెప్పారు. ఒక లక్ష మందికి పట్టాలు, పెన్షన్లను రూ.200 నుండి రూ.2000కి పెంచామని గుర్తు చేశారు. నోటికొచ్చినట్లుగా 420 హామీలు ఇచ్చి ఒక్కటీ నిలబెట్టుకోలేదన్నారు. హైడ్రా ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో బ్లాక్‌మెయిల్ జరుగుతోందని, పేదల ఇళ్లు కూల్చి హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్ప కూల్చారని, పేదల మీద హైడ్రా ప్రతాపం చూపిస్తూ బడా బాబులకు కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు. దుర్గం చెరువు పరిధిలో రేవంత్ రెడ్డి ఇల్లు ఉంటే వాటిని కూల్చే ధైర్యం కాంగ్రెస్ కు లేదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. భవిష్యత్తులో ఉప ఎన్నికలు తప్పక వస్తాయని, శేరిలింగంపల్లిలో పార్టీ పునర్వ్యవస్థీకరణ కోసం కొత్త కమిటీలు ఏర్పాటు చేసి అందరూ కలసి పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో మళ్ళీ కెసిఆర్ నాయకత్వం రావాలంటే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.

## ముదిరాజ్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేస్తా..

### ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి హామీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు24, (నినాదం):** ఉప్పల్‌లోని ముదిరాజ్ భవన్ కు మంచి రోజులు రాబోతున్నాయి. ఆధునిక హంగులతో భవనం అందుబాటులోకి రానుంది. ఉప్పల్ ముదిరాజ్ భవన్‌ను గతంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు. ఆ తర్వాత మిగతా పనులన్నీ కూడా పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి, ముదిరాజ్ భవనాన్ని పరిశీలించారు. భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ , ఏఈ రాజ్ కుమార్ , మహంకాళి కృష్ణ,మామిళ్ళ బాలరాజు,ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్, కావలి రాము పాల్గొన్నారు.

## సమస్యలపై వినతిపత్రం అందజేత



**కీసర, ఆగస్టు 24, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి 15 వార్డు ప్రశాంత్‌నగర్ కాలనీలో నూతనంగా ఎన్నుకో బడిన కార్యవర్గం కాలనీ అధ్యక్షుడు ఎర్రబోయిన కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ కార్యవర్గ సభ్యులు తమ కాలనీలో ఉన్న సమస్యలపై ముప్పు శ్రీనివాస్ రెడ్డితో చర్చించి రోడ్లు, డ్రైనేజీల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# విశ్వకర్మ కాలనీలో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### అవసరమైన వారికి మందులు అందజేత



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం):** వాతావరణ ప్రభావం దృష్ట్యా సీజనల్వ్యాధులు ప్రబలకుండా విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ల్లో సూరారం నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు లో 60 మంది చిన్నపిల్లలు,150 మంది పెద్దలు వైద్యులచే పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వారందరికీ బీపీ, షుగర్ , ఎత్తు, టెంపరేచర్, బరువు వంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన వారికి కావలసిన మందులు ఉచితంగా పంపిణి చేశారు. అవసరమైన కుటుంబ సభ్యులకు ఉచితముగా హెల్త్ కార్డులు అందజేసి ఈ కార్డులు పొందిన వారిలో అత్యవసరమైన సమయంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతోపాటు, ఆపరేషన్లు కూడా ఉచితముగా చేస్తామని వైద్యుల బృందం తెలిపారు. ఈ క్యాంపు కార్యక్రమంలో స్త్రీ సంబంధిత వ్యాధుల డాక్టర్ల బృందం, చిన్న పిల్లల డాక్టర్ల బృందం, క్యాంప్ ఆర్గనైజర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది విశ్వకర్మ కాలనీ నాయకులు , యువకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది సారంగం హఠాన్మరణం

**జైలర్ వృత్తికి రాజీనామా చేసి న్యాయవాదిగా గుర్తింపు**

**కేసు చేపడితే విజయం ఆయన సొంతం**



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం) :** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది శేషాల సారంగం (66) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. సారంగం మృతి తీరనిలోటు ఆయన అనేక కోర్టులలో ప్రభావవంతమైన సేవలు అందించాడు. ఏడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైనప్పటికీ న్యాయవాద వృత్తిని నిరాటకంగా కొనసాగించాడు. జమ్మికుంట ఆదర్శ కాలేజీ విద్యార్థిగా ప్రస్థానం ప్రారంభించిన సారంగం విద్యార్థి సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందారు. అటు చదువు, ఇటు ఆటలు, వ్యాస,వకృత, పోటీలలో అసమాన ప్రతిభ పాటవాలను చూపి ఆల్ రౌండర్ గా గుర్తింపు పొందారు. విద్యార్థిగా ఉన్నప్పుడే తలుపులు పగులగొట్టి ఇంట్లోకి వచ్చిన పదిమంది దొంగలను చావబాదిన అంశం అప్పట్లో సంచలనం సృష్టించింది. సారంగం ధైర్య సాహసాలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు నేరుగా జైలర్ గా ఉద్యోగాన్ని ఇచ్చింది. జైలర్ గా కొన్ని సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించిన ఆయన ప్రతిష్టాత్మకమైన పబ్లిక్ సర్వీస్ పరీక్షలకు ప్రిపేర్ కావడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అదే సమయంలో న్యాయవిద్యనభ్యసించి నేరుగా ప్రాక్టీస్ లోకి వచ్చి అనేక కేసులలో విజయం సాధించారు.ఇంగ్లీషు భాషలో సారంగం అనర్గళంగా వాదించే విధానాన్ని చూసి అనేకమంది న్యాయమూర్తులు ప్రశంసించేవారు. చిన్న ప్రమాదంలో స్పైనల్ కార్డ్ దెబ్బతిని ఏడు సంవత్సరాల నుండి మంచానికే పరిమితమై ఉండి కూడా న్యాయవిద్యలో వచ్చే నవీన పోకడలను అధ్యయనం చేసేవారు. ఆయన సలహాలు, సూచనలు, డ్రాఫ్టింగ్ కోసం తెలంగాణ నలుమూలల నుంచి సీనియర్ న్యాయవాదులు వచ్చేవారు.

## లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం నూతన సంఘం ఎన్నిక

**అధ్యక్షులుగా మారేపల్లి రామస్వామి**



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని లారీ ఓనర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఓటింగ్ పద్ధతిన ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా మారేపల్లి రామస్వామి ఉపాధ్యక్షులుగా విలాసాగర్ గ్రామానికి చెందిన వజ్జపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పొనగంటి మల్లయ్యను ఎన్నికైన సభ్యులు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను గౌరవ అధ్యక్షు లు పొనగంటి మల్లయ్య ఘనంగా సన్మానించారు. జమ్మికుంట లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా మారేపల్లి రామస్వామి, ఉపాధ్యక్షులుగా వజ్జపల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా మారేపల్లి దేవేం దర్ ఎన్నిక కాగా సెక్రెటరీగా షేక్ ఫిరోజ్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భం గా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యద ర్శులు మాట్లాడుతూ సంఘం సభ్యులకు సమస్యలు ఉన్నట్లయితే అందుబాటులో ఉండి వాటి పరిష్కారా నికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జమ్మికుంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిగురు సదానందం, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేయూత

**అధ్యక్షులు బోల్ల సుధాకర్**



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారు లకు సభ్యత్వాల కొరకు, నూతన మత్స్యశాఖ సొసైటీల ను ఏర్పరు్చ కోవడానికి హైదరాబాద్ ఆఫీసుల చుట్టూ తిరు గుతూ అనేక ఇబ్బందుల పాలవుతున్నారని జిల్లాకు వచ్చిన పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీహరి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కరీంనగర్ జిల్లా మత్స్యశాఖ ఆధ్వ ర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు బోల్ల సుధాకర్ తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి క్యాబినెట్లో ఆయా జిల్లాలకు సభ్యత్వాలను ఏర్పరచుకునే విధంగా జీవో ను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇదే తరహాలో 100% చేప పిల్లల పంపిణీ చేస్తామని, చెరువులలో చేప పిల్లలు వదిలేందుకు సర్వం సిద్ధం చేసినట్లు హామీ ఇచ్చారు .మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించినటువంటి మత్స్య శాఖ మంత్రి శ్రీహరి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు జమ్మికుంట మత్స్యశాఖ ఆధ్వ ర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జమ్మికుంట మత్స్యశాఖ అధ్యక్షులు బోల్ల సుధాకర్,ఉపాధ్యక్షులు నేదురు సమ్మయ్య, కార్యదర్శి కంకణాల బిక్షపతి , డైరెక్టర్లు, దేశ బోయిన మురళి, సుధా వేణుమాధవ్ , స్వామి,శంకరయ్య, రాజు, గణేష్, పెద్ద మనుషులు పిట్టల సదానందం, భోల్ల రాజేందర్, రాజు,సర్వ సభ్యులు రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పహేల ప్రకాష్ పురబ్ గురుగ్రంధ్ మహోత్సవం



**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం) :** కరీంనగర్ గోబింద్ నగర్‌లోని గురుద్వారాలో పహేల ప్రకాష్ పురబ్ గురుగ్రంధ్ మహొత్స వాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. గురుద్వారా అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ హర్మీందర్ సింగ్, కార్యదర్శి రష్పాల్ సింగ్ ప్రత్యేక ఆహ్వానం మేర కు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గురువచ నాలను ఆలకించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సిక్కు మత పెద్దలు టిఎన్జీవోల నాయకులను మనఃపూర్వకంగా ఆశీర్వదించి ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, గేజిటేడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపేల్లి కాళిచరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, రాగి శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మంజీత్ సింగ్, జిల్లా నాయకులు బల్బీర్ సింగ్, బచ్చన్ సింగ్ జగన్ గౌడ్ ఎమ్ఎన్.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**ఆర్యవైశ్యుల్లో రాజకీయ చైతన్యం రావాలి**

**ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్**

**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం) :** ఆర్యవైశ్య మహాసభ జమ్మికుంట పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళ నాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య ఘనంగా ఆదివారం నిర్వహించుకున్నారు. పట్టణంలోని శ్రీ దుబ్బ మల్లన్న స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు చందా రాజు హాజరయ్యారు. పట్టణానికి చెందిన సుమారు 600 మంది వైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మహిళలు కూడా సంతోషంతో వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొని బహుమతులు పొందారు. ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్ మాట్లాడుతూ, అన్ని రంగాల్లో వైశ్యులు ముందు వరుసలో ఉంటున్నారని, ఎవరికి కష్టం వచ్చినా ముందు నిలబడి సహాయం చేసేది వైశ్యులే అని అన్నారు. అలాంటి వైశ్యుల్లో రాజకీయ చైతన్యం పెరగాలని, మనమంతా ఏకతాటిపై ఉంటే గెలుపు సాధ్యమే అని తెలిపారు. రాబోయే రోజుల్లో అందరూ ఏకతాటిపై నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల సత్తా చాటాలని కోరారు.

**సహాయం చేసే గుణం వైశ్యులకే ఉంది : రాజేంద్రప్రసాద్**

మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆర్య వైశ్య మహాసభ జమ్మికుంట మండలం అధ్యక్షుడు ఎలిమిల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ. సమాజంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేది ఆర్యవైశ్యులు మాత్రమే అని.. అలాంటి వైశ్యుల్లో చైతన్యం పెరిగి రాబోయే రోజుల్లో కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. అందరికీ సహాయం చేసే వైశ్యులు మన వైశ్యులకు కష్టం వస్తే కూడా కలిసికట్టుగా సహాయం చేసి వారికి అండగా నిలబడాలని తెలిపారు.





**వ్యాపారులకు పిల్లనివ్వండి : కెఆర్వి నరసయ్య**

ఆర్యవైశ్య మహాసభ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కేఆర్వి నరసయ్య మాట్లాడుతూ..ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని కానీ, వ్యాపారం చేసుకునే మనము మన ఇంటి ఆడపిల్లలు ఇవ్వడానికి మాత్రం సాఫ్ట్ వేర్ఉ ద్యోగం కావాలని, ప్రభుత్వ ఉద్యోగి కావాలని ఎదురుచూస్తూ ఉంటున్నారని తెలిపారు. ఇది కరెక్ట్ పద్ధతి కాదని సూచించారు. వ్యాపారం చేసుకుని జీవితంలో స్థిరపడిన వారికి ఆడపిల్లను ఇవ్వడంలో తప్పులేదని, ఈ విషయంలో ఆడపిల్లల తల్లిదండ్రులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగానికి మంచి రోజులు లేవని.. ఆర్థికంగా స్థిరపడి వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులకు.. ఆడపిల్లలను ఇస్తే.. వారి కుటుంబం ఆనందంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోజనాలను సభకు హాజరైన వారు స్వీకరించారు. కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి బాదం సురేష్, ఆర్య వైశ్య మహాసభ జిల్లా నాయకులు యాదవ సతీష్, ఆకినపల్లి మురళి, సుధాకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముక్క మాధవి, యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి శ్యామ్, వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట రాజు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వామి శెట్టి, అఖిలాండం ప్రధాన కార్యదర్శి నూక సంధ్యారాణి మాజీ వైశ్య కౌన్సిలర్లు రావి కంటి రాజు మద్ది లావణ్య సంపత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్ కోల అన్నారెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం) :** అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, వాసుదేవ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ ఇంజనీర్, సామాజికవేత్త కోల అన్నా రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం రోజున స్థానిక వాసుదేవ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ.కార్యక్రమం వేదపండితుడు అల్లాడి ఆనంద్ శర్మ వేదమంత్రోచ్చారణలతో విజయవంతంగా ప్రారంభమైంది. అనంతరం హాస్పిటల్‌లోని రోగులకు, సహాయకులకు అల్పాహారం వితరణ చేసి, పండ్ల పంపిణీ కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ,ఇంజనీర్ కోల అన్నా రెడ్డి సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్నారు. ఆయన ఇప్పటి వరకు దాదాపు 6000 మందికి పైగా కంటి శుక్లాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి అందించారు. ఆయన సేవాభావం అందరికీ ఆదర్శప్రాయం. అని ప్రశంసించారు. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్య సౌఖ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కోల అన్నారెడ్డి ని శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ , డిస్ట్రిక్ట్ గవర్నర్ చరిమెల వెంకటేశ్వర్లు, అడ్వకేట్ ఎన్-



ఎల్.వి. ప్రసాద్, పులాల శ్యామ్, ఈద కుమారస్వామి, గాలిపల్లి నాగేశ్వర్, విద్యాసాగర్ రెడ్డి, పండుగ నాగరాజు, సోమారపు వెంకన్న, కె.వెంకటేశ్వరరావు, కొడిమ్యాల రాకేష్, గాలిపెల్లి శ్రీనివాస్, అల్లాడి ఆనంద్ కుమార్, అడ్వకేట్ రేణుక, అడ్వకేట్ నాజియా, వసంత, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాయి మేఘన, సాయి ప్రీతం, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**హుస్నాబాద్/అక్కన్నపేట ఆగస్టు24 (నినాదం) :** అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బూరుగు రాములు(50) ప్రమాదవశాత్తు కాలుజారి తాడిచెట్టు మీద నుండి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హనుమకొండ కు తరలించారు.

## యోగాసనం పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన తాటిపల్లి విద్యార్థులు



**మల్యాల, ఆగస్టు 24 (నినాదం):** జిల్లాస్థాయి యోగాసనం పోటీలు కోరుట్లలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని తాటి పెల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులు పాల్గొని విజయం సాధించారు. దీనిలో 14 మంది విద్యార్థినిలు గోల్డ్ మెడల్ సాధించగా, మరో ముగ్గురు విద్యార్థినీలు సిల్వర్ మెడల్ లో విజయం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మానస తెలిపారు.

## మాచనపల్లిలో విద్యార్థులకు చేతిరాత శిక్షణ కార్యక్రమం



**జమ్మికుంట, ఆగస్టు 25 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ ఆధ్వర్యంలో చేతిరాత శిక్షణ కార్యక్రమం పాఠశాల విద్యా ర్థులకు నిర్వహించడం జరిగింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులకు చేతిరాత పోటీలను నిర్వహిస్తున్నందున అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ చేతిరాత యందు అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ మెలకువలు, పెన్ను పట్టుకునే పద్ధతి, అక్షర సక్రమంగా ఎలా రాయాలి, ఎలా కూర్చోవాలి ,అక్షర ఒకే విధంగా ఎలా రాయాలి, సులభంగా వేగంగా ఎలా రాయాలి, మొదలగు అంశాల గురించి ఆదివారం రోజు పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి వేణుమాధవ్,ఉపాధ్యాయులు ఎం.విజయ్ కుమార్, పి సునీత, సభ్యులు బి. రజిని తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. శిక్ష అనంతరం దిడ్డి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు 20 నిమిషాలు చక్కగా ప్రాక్టీస్ చేసినట్లయితే 21 రోజుల్లో చక్కని చేతిరాత మీ సొంతం అవుతుందని ఆ చక్కని చేతి ద్వారా పరీ క్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించుకోవచ్చు అని నోట్స్ చక్కగా ప్రిపేర్ చేసుకోవచ్చు అని తెలిపారు అలాగే చేతి రాత పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది.

## ఘనంగా సికిందర్ భక్త్ జయంతి వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం) :** బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు , మాజీ ఎంపీ, మాజీ గవర్నర్ ,కేంద్ర మంత్రివర్యులు, పద్మ విభూషణ్ సికిందర్ భక్త్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా సికిందర్ భక్త్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిందర్ భక్త్ భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల్లో ఒకరన్నారు. పార్టీ ఉపాధ్య క్షులుగా , రాజ్యసభ సభ్యులుగా, అటల్ బిహారీ వాజ్‌పాయ్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. సికిందర్ భక్త్ దేశానికి చేసిన సేవలుగాను ఆయనను గౌరవిస్తూ భారత ప్రభుత్వ రెండవ అత్యున్నత పౌర గౌరవమైన పద్మభూషణ్ అవార్డు ఇచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నిజాయితీపరుడైన, సూత్రాలకు కట్టుబడిన వ్యక్తిగా, స్నేహపూర్వక స్వభావాన్ని కలిగిన వ్యక్తిగా , అతనితో పరిచయం ఉన్న వారందరికీ



తనను తాను ఇష్టమైన వ్యక్తిగా సికిందర్ భక్త్ చరిత్రలో నిలిచిపో యారని తెలిపారు. ప్రధానంగా భారతీయ ముస్లిం సమాజాన్ని జాతీయ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో సికిందర్ భక్త్ ఎంతో కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, తాజుద్దీన్, సమ్యుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్ ఫసి,సిద్ధిక్,సైద్, అర్షన్, ఫైయ్యాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన లేక్ పోలీసులు



**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం) :** కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని శనివారం అర్ధ రాత్రి కరీంనగర్ లేక్ పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడారు. సిద్దిపేట జిల్లా, కోహెడ మండలం, ఎన్.టి.ఆర్. కాలనీకి చెందిన వేల్పుల సంపత్ 39 ప్రస్తుతం కట్టరాంపూర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకో వడానికి డ్యామ్ వద్దకు వచ్చాడు. ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్ వెంటనే అప్రమత్తమై అతన్ని ఆత్మహత్య ప్రయత్నం నుంచి విరమింపజేసి, సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం, సంపత్ ని లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తీసుకువచ్చి, అతనికి ధైర్యం చెప్పి, కౌన్సిలింగ్ ఇచ్చారు. కాగా, సంపత్ అదృశ్యంపై కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో దయల్ 100 ద్వారా ఇప్పటికే ఫిర్యాదు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సంపత్ ని వన్ టౌన్ బ్లూ కోల్ట్స్ పోలీసులకు సురక్షితంగా అప్పగించగా అతన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన హోంగార్డు శ్రీనివాస్ ధైర్యసాహసాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.

## రైతులకు యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం..!

**అక్రమ అరెస్టులతో రైతుల ఉద్యమాన్ని ఆపలేరు..!!**

**అవగాహన లేని దద్దమ్మ కేంద్ర మంత్రి బండి సంజయ్**

**అల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, డి.తిరుపతి నాయక్**



**హుస్నాబాద్, ఆగస్టు 24 (నినాదం) :** రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెంది యూరియా కొరత పై పోరాటం చేసే వారిని పోలీసుల చే గృహ నిర్బంధం చేసి అక్రమ అరెస్టులు చేయడం ద్వారా రైతు ఉద్యమాలను ఆపలేరని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ అన్నారు.యూరియా సరఫరా పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదివారం రోజున అల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇల్లు ముట్టడి సందర్భంగా పలువురిని అక్రమంగా అరెస్టు చేశారని ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా కోసం రోజుల తరబడి క్యూ లైన్ లో నిలబడ్డ యూరియా దొరకడం లేదని, యూరియా కోసం రైతులు స్వచ్ఛందంగా రాజకీయాలకు అతీతంగా రోడ్లపై ఆందోళనలు చేస్తుంటే రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో రైతులకు ఎంత యూరియా సరఫరా చేయాలనే విషయంపై సరైన అవగాహన లేదని, సరిపడా యూరియా సరఫరా చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కడ నిలబడలేదనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు.రాష్ట్రంలో ఇంత జరుగుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ యూరియా సమస్యను పరిష్కారానికి మార్గాలు చూడకుండ తప్పుడు కూతలు కుస్తూ సమస్యను పక్క దారి పట్టించాదానికి ప్రయత్నం చేస్తున్నారని, యూరి యా సమస్య పై అవగా హన లేని దద్దమ్మ అని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందనే అక్కసుతో వారి రాజకీయ జోక్యంతో రాష్ట్ర రైతుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నరాని, యూరియా సరఫరా చేయాలసిన సామాజిక బాధ్యత కేంద్రానిదనే విషయాన్ని గుర్తించు కోవాలని, వెంటనే రాష్ట్ర రైతులకు సరిపడ యూరియాను సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల అగ్రహానికి గురికాక తప్పదని, అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరని తిరుపతి నాయక్ హేచ్చరించారు.

## క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే జనహిత పాదయాత్ర..!

**బంక చందు, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు**

**జనహిత పాదయాత్ర కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు**

**హుస్నాబాద్, ఆగస్టు 24 (నినాదం) :** క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్ర చేపట్టడం జరిగిందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో లో జరిగే ఆయన జనహిత పాదయాత్రకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు, పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి నాయకులు వెన్నరాజు, భూక్య రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**మల్యాల, ఆగస్టు 24(నినాదం) :** మండలంలోని బి ఆర్ ఎస్ నాయకులను ఆదివారం ముందస్తుగా మల్యాల పోలీసులు అరెస్టు చేశారు. నియోజకవర్గంలోని గంగాధర్ లో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ఉన్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసినట్టు మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ లు బద్దం తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, బుచ్చయ్య, బద్దం తిరుపతిరెడ్డి ,రౌతు రవి వర్మ, నాయకులు దొంతర వేణి శేఖర్, పోచంపల్లి రాజమల్లు ,మిట్టపల్లి దశరథం, ఆకుల నగేష్, సంగ సత్యం, అరుణ్, ఉన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 24(నినాదం ):** నల్లబెల్లి, చెన్నారావుపేట మండ లాలలో మృతి చెందిన కుటుం బాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామ ర్శించారు. చెన్నారావుపేట మండ లం అక్కల్ చెడ గ్రామ పంచాయి తీకి చెందిన మంకు శశికళ ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా వారి మృతదేహానికి పెద్ది పూల మాల వేసి నివాళులర్పించారు. ఉప్పరపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నల్లబెల్లి మండలం గోవిందాపురం మాజీ సర్పంచ్ కడారి వెంకట్రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి నివాళులర్పించారు. భానాపురం మండలం మనుబోతుల గడ్డ కు చెందిన దుస్సపోతుల మంజుల-సంపత్ కుమారుడు వాసు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. బంధువేది మామిడితండాకు చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మి-బాలరాజు తల్లి తారమ్మ మరణించడం జరిగింది. ఆయా కుటుంబాల సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ, పిఎసిఎస్ చైర్మన్, మాజీ జెడ్పీ కో ఆప్షన్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటాలి



**నర్సంపేట, ఆగస్టు 24 (నినాదం):** దక్షిణ భారత తొలి బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బహుజనులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని గీ సారయ్య గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అధ్యక్షత లో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ క్షత్రియ వంశస్థులైన రాజులు కావాల్సిన తరుణంలో ఒక సామాన్యుడు, గీత కార్మిక కుటుంబానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ 33 కోటలను జయించిన వీరుడన్నారు. ఎలాంటి అవకాశాలు లేని పాపన్న గౌడ్ గోల్కొండ కోటకు రాజయినప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలున్న నేటి తరుణంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తులు ఇతర బీసీ కులాలతో ఏకమై అధిక స్థానాలు సాధించాలన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక్క గౌడ కులస్తులకే చెందిన వాడు కాదని, బావుజను లందరికి చెందిన వాడన్నారు.ఛత్రపతి శివాజీకి సమాకాలీకుడయిన పాపన్న గౌడ్ చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యంశాల్లో చేర్చాలని, అసెంబ్లీ, పార్లమెంట్ హాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటం పెట్టాలని సారయ్యగౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గండి లింగయ్య గౌడ్, సొల్తీ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి ఉద్యమకారుల పోస్ట్ కార్డులు



**మహాదేవపూర్ ఆగస్టు 24, ( నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం తెలంగాణ ఉద్య మకారులు పోస్టు కార్డులను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా టఫ్ మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తమకు ఎన్నికల హామీల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆయన అన్నారు. 20 నెలలుగా తాము పోరాటాలు చేస్తున్న తమకు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఈ పోస్ట్ కార్డులను పంపిస్తున్నట్లు ఆయన వివరించారు. టఫ్ మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, ఆర్గనైజింగ్ అధ్యక్షుడు ఆన్కారి ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి అయుబుద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి అక్రముద్దీన్, తుంగల సమ్మయ్య, పోత రమేష్, గయాస్ ఖాన్, ఇర్షాద్ అహ్మద్ పాల్గొన్నారు.

## అత్యున్నత ప్రమాణాలతో

# నవోదయ విద్యాలయ నిర్మాణం

**పురోగతిపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష సమావేశం**

**సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ,ఆగస్టు 24 (నినాదం):** కోదాడ కు కొత్తగా మంజూరు చేయబడిన జవహర్ నవోదయ విద్యాలయం (జెఎన్వి) పురోగతిని అంచనా వేయడానికి నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) నిర్మాణానికి రెండేళ్ల కాలక్రమాన్ని ఆమోదించినప్పటికీ, పాఠశాల నిర్మాణం ఒక సంవత్సరంలోపు పూర్తయ్యేలా చూడాలని మంత్రి అధికారులను కోరారు.మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం భవన నమూనాలను ఖరారు చేయడం, నిర్మాణ లేఅవుట్‌లను సమీక్షించడం నిర్మాణ సమయాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించింది. భవనాల ఎత్తు నిర్మాణ నైపుణ్యాన్ని ప్రతిబింబించాలని , మొత్తం క్యాంపస్ వాతావరణం దృశ్యపరంగా ఆకర్షణీయంగా విద్యార్థులకు స్వాగతం పలికేలా ఉండాలని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేటాయించిన 19.12 ఎకరాల స్థలాన్ని విద్యా భవనాలు, హాస్టళ్లు, సిబ్బంది క్వార్టర్లు మరియు వినోద ప్రదేశాల కోసం సమర్థవంతంగా ఉపయోగించాలని ఆయన ఆదేశించారు. నాణ్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ప్రతి నిర్మాణాన్ని పూర్తిగా ఉండి అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి కూడా చర్చల్లో పాల్గొని, భవన ప్రణాళికలకు అనుకూలమైన మార్పులను సూచించారు. క్యాంపస్‌లోని ప్రతి భాగాన్ని విద్యార్థుల సౌకర్యం, భద్రత మరియు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్, ఎన్ వి ఎస్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ అభిజిత్ బేరా, జే ఎన్ వి ఖమ్మం ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసులు, ఎన్బిసిసి (హైదరాబాద్) డిజీఎం అబ్దుల్ రహీం ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : భీమ్ భరత్




**చేవెళ్ళ ఆగస్టు 24(నినాదం):-** అన్ని వర్గాల ప్రజల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చేవెళ్ల నియోజక వర్గం చేవెళ్ళ నియోజ కవర్గ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పనుల జాతర లో భాగంగా చేవెళ్ల నియోజక వర్గం మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామం లో ఎంపీ నిధుల తో 5 లక్షల నిధులతో ప్రారంభించనున్న సీసీ రోడ్డుకు పనులకు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు స్లాబ్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి క్రాంగ్రెస్ పార్టీతోనే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాన య్య మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు, బాకారం మా జీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కరణ్ కుమార్, ఫిషర్ మెన్ అధ్యక్షులు బిక్షపతి, తోల్కట్ట మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ , మినజుద్దీన్ , కాజ పాషా , సుధాకర్ , దేవదాస్ , గ్రామ అధ్యక్షులు గౌరీ రవి , కృష్ణ , మల్లేష్ , శ్రీకాంత్ , సురేష్ , హమీద్ , ఖలీల్ , గణేష్ , మల్లేష్ , రవి , మధు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణ కాలనీలో దొంగల బీభత్సం



**కోదాడ,ఆగస్టు 24(నినాదం):** అర్ధరాత్రి ఓ ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి తాళం పగిలగొట్టి ఇంట్లోకి జొరబడి బీరువా తాళం వెతికి బీరువాలో ఉన్న సుమారు 12 తులాల బంగారం,2 లక్షల రూపాయల నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కోదాడ పట్టణంలో నీ శ్రీమన్నారాయణ కాలనీలో నివాసం ఉంటున్న చింతలపాటి శ్రావణ్,భార్య ఆకాంక్ష ఇద్దరు డాక్టర్లు కావడంతో భార్య ఆకాంక్ష శనివారం సూర్యాపేట తల్లి ఇంటికి వెళ్లగా శ్రావణ్ హాస్పిటల్ లో పేషంట్లతో బిజీగా ఉండి నైట్ హాస్పటల్లోనే స్టే చేశాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు శనివారం అర్ధరాత్రి సమయంలో దొంగతనానికి పాల్పడినట్లుగా తెలుస్తుంది.గతంలో రెండు మూడు సంవత్సరాల క్రితం ఇదే ఇంట్లో అద్దెకు ఉన్న బ్యాంక్ ఉద్యోగులు ఉన్న సమయంలో కూడా దొంగలు పడ్డారు.ఘటనా స్థలానికి చేరుకొని పట్టణ సీఐ శివశంకర్,క్లూస్ టీం, ఆధారాలు సేకరిస్తున్నారు.

## వాటర్ డైవర్షన్ బ్రిడ్జి కుప్పకూలింది



**నల్లబెల్లి ఆగస్టు 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మం డలం శంషాబాద్‌లో దేవా దుల కాలువపై నిర్మించిన వాటర్ డైవర్షన్ బ్రిడ్జి కుప్ప కూలింది. స్టీల్ వినియోగం లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని రైతు లు ఆరోపి స్తున్నారు. బ్రిడ్జి కూలి పోవ డంతో నిర్మాణంలో నాణ్య త లోపాలు బహిర్గతమయ్యాయి. బ్రిడ్జి కూలడంతో వేపలకుంట నీరు తుమ్మల కుంటకు చేరకుండా దేవాదుల కాలువలోకి చేరుతున్నాయి. దీంతో తుమ్మల కుంటలో నీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.పంటలు ఎండిపోతాయనే భయంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధ్యత వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

## విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**కోదాడ,ఆగస్టు 24(నినాదం):** ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం వారి మాజీ నిర్వాహకురాలు దాది ప్రకాష్ మణి 18వ స్మృతి దినోత్సవం సందర్భంగా విశ్వబంధుత్వ దినోత్సవం లో భాగంగా ఆదివారం స్థానిక బ్రహ్మకుమారి వారి ఆధ్వర్యంలో తిరుమల బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ డాక్టర్ ప్రమీల, రాజయోగిని బ్రహ్మకుమారి లక్ష్మి, బ్రహ్మకుమారి త్రివేణి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ బ్రహ్మకుమారి శివారు దయా హృదయంతో సమాజం మానవాళి యొక్క ఆరోగ్యం శాంతి సుఖవంతమైన జీవితం జీవించటానికి ఎంతో కృషి చేస్తున్నారని అభినందనలు తెలిపారు. రాజయోగి బ్రహ్మకుమారి త్రివేణి మాట్లాడుతూ... రక్తం యొక్క విలువను రక్తం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ రక్త దాతలకు భగవంతుని ఆశీర్వాదాలు లభిస్తాయని వారు తెలిపారు. ఎంతోమంది జీవితాలను నిలబెట్టే అదృష్టం కలుగుతుంది అని విశేషంగా సంస్థ యొక్క సభ్యులు ప్రతి ఒక్కరు తమ తమ సహాయోగం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. 30 మంది రక్తదానం చేసినట్లుగా పేర్కొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజా ఉద్యమాలే శరణ్యం




**నర్సంపేట, ఆగస్టు (నినాదం ):** వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ఉద్యమాలను చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఆదివారం రంగశాయి పేట ఏరియా 17, 41, 42,43, 44 డివిజన్స్ ముఖ్య కార్యకర్తల సమావేశం తాటికాయల రత్నం అధ్యక్షతన వందన హోటల్‌లోని కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాల విభజన జరిగి 8 సంవత్సరాలు దాటిన వరంగల్ జిల్లాకు కనీసం జిల్లా కేంద్ర కార్యాలయాలు లేకపోవడం జిల్లా వెనుకబాటుతనానికి నిదర్శనమన్నారు. వరంగల్ జిల్లా నుంచి ఎన్నికైన గత ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు జిల్లా అభివృద్ధిపై కనీస చిత్తశుద్ధి లేదన్నారు. చేసేది గోరంత ప్రచారం కొండంత లాగా ప్రచార ఆర్భాటంతో కాలం వెళ్లదీస్తూ జిల్లా గ్రామీణ ప్రాంతాన్ని, వరంగల్ నగరాన్ని కనీస నిధులు కేటాయించకుండా అభివృద్ధిలో వెనుకబడటానికి కారణం అవుతున్నారన్నారు. ఈ క్రమంలో తక్షణమే జిల్లా కలెక్టరేట్ ఇతర కార్యాలయాల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలని, వరంగల్ ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ కుంటి సాకులతో ఆపకుండా నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వ్యవసాయ పారిశ్రామికరణ చేపట్టాలని, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో జిల్లాకు ప్రాముఖ్యత ఇచ్చి యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం రంగశాయి పేట ఏరియా కార్యదర్శిగా గణిపాక ఓదెలు, సహాయ కార్యదర్శిగా తాటికాయల రత్నం, మాలోత్ ప్రత్యూష,సింగారపు దాసు,అప్పనపురి నర్సయ్య,కమిటీ సభ్యులుగా వెలుగు మాధవి,లక్ష్మణ్, టి రాజల్ల, ఎండి కైసర్, పూలమ్మ, కళ, సల్మా, విజయ, శ్రీనివాస్ ఎం అనిల్ డి రమేష్, కమలాకర్ పెద్దరాజు వెంకన్న యాకయ్య, కోటేశ్వర్, ఆశా బేగం లు ఎన్నికైనట్లు సాగర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి,నగర నాయకులు ఐతమ్ నాగేష్, మహబూబ్ పాషా, మాలి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం



**దమ్మపేట, ఆగస్టు 24(నినాదం):** అశ్వారావుపేట మండలంలోని నారవారిగూడెం గ్రామంలో సులా దుర్గారావు దశదిన కర్మలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం ఆదివారం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గేదల సురేష్ నాయుడు వున్నారు.

## సురంవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులు



**వైరా ఆగస్టు 24 (నినాదం):** వైరా రింగ్ రోడ్డు సెంటర్లో భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు నందు కమ్యూనిస్టు దిగ్గజం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వైరా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మరియు టౌన్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి,ఈ కార్యక్రమంలో వైరా మండల ప్రధాన కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, దొబ్బల కృష్ణయ్య, బిఆర్ఎస్ నాయకులు ఏదునూరు శ్రీను, ఒర్సు నరసింహ, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షపాతి సురవరం సుధాకర్ రెడ్డి

**-దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**



**మహేశ్వరం 24 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఆగస్టు 22 శుక్రవారం రాత్రి 9.30 కు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ వారి భౌతిక దయాన్ని నివాళులు అర్పించి అంతిమయాత్ర లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సురవరం సుధాకర్ రెడ్డి గారు తన జీవితాంతం ప్రజల కోసం కార్మికుల కోసం బడుగు జీవుల హక్కుల కోసం ముందుండి పోరాటం చేసిన నడిపించినటు వంటి త్యాగధనుడు సుధాకర్ రెడ్డి గారు. వామపక్ష పార్టీలను ఐక్యం చేసి విద్యుత్తు ఉద్యమాన్ని నడిపించిన ముఖ్య నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి.

## ఐటిఐలు వృత్తిపరమైన శిక్షణ అందిస్తాయి

**విద్యార్థుల నైపుణ్యంతో ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉపాధి**

**ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ బాబు వెల్లడి**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం)** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ) లు విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణను అందించి ఆచరణాత్మక నైపుణ్యాలను నేర్పిస్తాయని వనపర్తి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ బాబు వెల్లడించారు. ఆదివారం ఆయన 'నినాదం' ప్రతినిధితో ఐటిఐ లో పలు ట్రేడులు, విద్యార్థుల శిక్షణ, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై మాట్లాడారు. వనపర్తి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఏటీసీ విభాగంలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ టెక్నీషియన్ ట్రేడులో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇంజనీరింగ్ డీసిన్ టెక్నీషియన్ ట్రేడులో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐటిఐలో డ్రాఫ్ట్ మెన్ సివిల్ ట్రేడులో 4 సీట్లు, కంప్యూటర్ ఆపరేటింగ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ట్రేడులో 25 సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. మిగిలిపోయిన సీట్లు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈ నెల 28 వరకు అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకొని విద్యార్థులు నేరుగా ఐటిఐ కళాశాలకు వచ్చి సంప్రదించాలని ఆయన కోరారు. ఐటిఐ చేయడం వల్ల యువతను ఉద్యోగ మార్కెట్ కు సిద్ధం చేయడమే కాకుండా పారిశ్రామిక రంగంలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పరిశ్రమల అవసరాలు, శిక్షణ కార్యక్రమాల మధ్య ఉన్న అంతరాన్ని పూరించడంలో ఐటిఐలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ప్రాచుర్యం పొందిన ట్రేడుల్లో శిక్షణ తీసుకొని ఐటిఐ సర్టిఫికెట్లు పొందిన వారికి అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వివిధ ట్రేడులలో శిక్షణ పొందడం వల్ల విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందే అవ కాశాలు ఎక్కువగా ఉంటాయని గుర్తు చేశారు. వనపర్తి ప్రభుత్వ ఐటిఐ లో అన్ని వసతులతో ఉన్న వివిధ ట్రేడుల్లో విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని ఆయన కోరారు

## కార్మిక సంఘ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**యల్క సోమయ్య గౌడ్**




**హుజూర్ నగర్/పాలకవీడు ఆగస్టు24(నినాదం):** పాలకీడు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3 వ మహాసభకు ముఖ్య అతిథిగా సి ఐ టి యు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్ర దం చేయాలని వారు కార్మికులతో అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఉపసంహరించుకోవాలని, పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి కార్మికులకు నష్టం కలిగించే బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని, సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం చెప్పా లని,సెప్టెంబరు 1 న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయ ప్రద చేయాలని కార్మికులను కోరారు.సమావేశ అనంతరం సిఐటియులో 50 మంది కార్మికులు సంఘంలో చేరారని వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధా కృష్ణ మాట్లాడుతూ పాలకీడు మండలంలో 22 గ్రామ పంచాయతీలలో మన సంఘం విస్తరించి తొమ్మిదిరం గాల కార్మికులందరినీ వెల్ఫేర్ బోర్డులో చేర్పించాలని బోర్డు ద్వారా పథకాలను కార్మికులకు అందే విధంగా చూడాలని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా దానవత్ నెహ్రూ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రూపవత్ ఏడుకొండలు హజిమ్ మౌలాలి తురక వెంకన్న స్వామి రవీందర్ రూతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకావత బాలాజీ నాయక్ వేముల రామయ్య వెంకటేశ్వర్లు సైదులు సీత తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పెళ్లికొడుకుపై పోక్సో కేసు నమోదు..

**-సూర్యాపేట జిల్లా నడిగూడెంలో పనిచేస్తున్న నిందితుడు కృష్ణంరాజు**

**-13 ఏళ్ల బాలికను పెళ్లాడిన కానిస్టేబుల్**

**-గతంలో ముగ్గురితో వివాహం, విడాకులు**




**కోదాడ,ఆగస్టు 24(నినాదం):** సూర్యాపేట జిల్లాలో వరుస వివాహాలు చేసుకుంటూ ఓ కానిస్టేబుల్ నిత్య పెళ్లికొడు కుగా చలామణి అవుతున్న ఉదంతం వెలుగులోకి వచ్చిం ది. అతను చేసుకున్న నాలు గు పెళ్లిళ్లలో ఓ మైనర్ బాలిక ఉండటం గమనార్హం. ఈ విషయం బయటకు పొక్కడం తో పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిం చారు.తాజాగా ఆ కానిస్టేబుల్‌పై పోక్సో కేసు నమోదైంది.సూర్యాపేట జిల్లాలోని నడిగూడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వరిస్తున్న కృష్ణంరాజు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. అతను వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకోగా మూడో వివాహం సూర్యాపేట మండలానికి చెందిన మైనర్ బాలికతో అయినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్ కృష్ణంరాజుని సస్పెండ్ చేశారు. మైనర్‌ని పెళ్లి చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు.కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు.

## దివి నుంచి భూమికి తరలివచ్చిన విఘ్నేశ్వరుడు

**-రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీలో ఘనంగా గౌరీ పుత్రుని ఊరేగింపు**



**కీసర, ఆగస్టు 24, (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి ఒకటో వార్డు, రాంపల్లి సమీపంలో ఉన్న రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీలో గణనాథుని అత్యంత వైభవంగా, ఘనంగా డప్పుల చెప్పులతో ఊరేగింపుతు కాలనీకి విచ్చేసిన గణేష్ ని ప్రత్యేక పూజలు చేస్తూ, కాలనీవాసులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ మెంబర్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వాణిజ్య సంఘం ఎన్నికలు



**ధర్మారం ఆగస్టు 24 (నినాదం) :**
ధర్మారం పట్టణ వర్తక వాణిజ్య సంఘం ఎన్నికలు ఈరోజు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా తలమక్కి రవీంద్ర శెట్టి కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి జైన చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా కొలిపాక ఉమాశంకర్ వెన్నెల ఎల్లారెడ్డి ఎండి జహీర్ భూస లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల అశోక్, కోశాధికారిగా తిరుపతి, సహాయ కార్యదర్శిగా ఎండి ముజాహిద్ ప్రచార కార్యదర్శిగా మిట్ట రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## టీబీజీకేఎస్‌తోనే సింగరేణి పరిరక్షణ
### ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి




**ఆగస్టు 24(నినాదం):**
సింగరేణి సంస్థ మనుగడ టీబీజీకేఎస్ తో నే సాధ్యమని యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం లాభాలు ప్రకటించి వెంటనే కార్మికులకు 35 శాతం లాభాల వాట ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.43 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కా రంపై పోరాటానికి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 2 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఈ నెల 28న సింగరేణి వ్యాప్తంగా గనులు, ఓసీపీలు, డిపార్ట్మెంట్లపై కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి ఉన్నతాధికారులకు, 29న సింగరేణిలోని అన్ని అన్ని ఏరియాల జీఎంలకు వినతి పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 2న కొత్తగూడెంలో ప్రధాన కార్యాలయం వద్ద మహా ధర్నా చేసి సీఎండీకి వినతి పత్రం అందిస్తామని తెలిపారు. జూలై నెల మెడికల్ లో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అని 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డుకు పిలిచి వారందరినీ అన్ఫిట్(ఇన్వాలిడేషన్) చే యాలని డిమాండ్ చేశారు. వేలం పాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలని పేర్కొన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.43 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సమస్యలపై టీబీజీకేఎస్ తో కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

### బిఆర్ఎస్ జెండా ధ్వంసం
## చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చెన్నూరు ఆగస్టు 24(నినాదం):**



చెన్నూరు మున్సిపాలిటీ 13వ వార్డు లైన్ గడ్డ స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి జెండా గద్దె మరియు స్తంభం ధ్వంసం చేసి గుర్తు తెలియని వ్యక్తులు పైపు నెత్తికెళ్లడం జరిగినది ఇట్టిరీత్యా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ గారి పిలుపుమేరకు ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇవ్వడం జరిగినది ఎవరైతే ధ్వాంసము చేసి పైపు నెత్తికెళ్ళిన దుండగులను అరెస్టు చేయాలని నేడు చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చి రావడం జరిగినది అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ దుండగులను అరెస్టు చేయకపోతే రాస్తారోకోలు నిరసనలు జిల్లావ్యాప్తంగా కొనసాగుతాయి మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలో అమలు చేయాలని ఈ గద్దెల పూల కొడితే రాజకీయ సన్యాసులుగా మిగులుతారని మీరు ఈరోజు అధికార అండతో వీరవీగుతున్న నాయకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాం సాంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న ఈ ఒక్క చెన్నూరు పట్టణంలో శాంతిభద్ర లకు విగాథం కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆగడాలు మానుకుంటే టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి సాధిస్తాం.

# ఆర్ఎంపీ వైద్యం.. గ్యారంటీ లేని ప్రాణం

### అర్హత లేకున్నా అడ్డగోలు వ్యవహారం
### రోగులకు యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్, యాంటీ మలేరియల్ ఇంజక్షన్ వేస్తూ ప్రాణ సంకటం






**సుల్తానాబాద్, ఆగస్ట్ 24(నినాదం):**
చదువుతో సంబంధంలేకుండా సుల్తానాబాద్ పట్టణం, మండలంలో కొందరు ఆర్ఎంపీలు డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. శంకర్ దాదా ఎం బీ బీ ఎస్ సినిమాను తలపించేలా ఇక్కడి ఆర్ ఎం పీలు వ్యవరిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు హెచ్చరికలు కాగితాలకే పరిమితం కావడం తోఆర్ఎంపీలు భయపడడం లేదు,చోట మోటా చదువులేనిపెద్ద డాక్టర్లుగాచలామణి అవుతున్నా రు. వైద్య ఆరోగ్య నిబంధనలను తుంగలో తొక్కి కాసులకోసం ప్రజల ప్రాణాలతో చెలగాటంమాడుతున్నారు.

**అధికారులకు మామూలే...**
ప్రథమ చికిత్సకే పరిమితం కావలసిన ఆర్ఎంపీ లు పరిధి దాటుతున్నారు. తమ అర్హత మరిచి బె డ్స్ సౌకర్యంతో పాటు మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. ఫ్లూయిడ్స్ ఎక్కించడం,ఇంజక్షన్ వేయడం నిత్యం జరుగుతున్నదే. ఇంకా తమ స్థాయిని మించినవెన్నో చేస్తున్నారు. ఇదంతటికీ అధికారు ల అండదండలే 'మామూలే'అన్నది ఎవరు కాదన లేని సత్యం. సుల్తానాబాద్ పట్టణంలోనే సుమారు పది మంది ఆర్ఎంపీలు అర్హత మరిచి క్లినిక్ లు నిర్వహిస్తున్నారు. ఇదేదో రహస్యం కాదు. అంతా బహిరంగా జరుగుతున్నదే అంతా తెలిసినా అధికారులే సమాధానం చెప్పాలి.

**అంతా మా ఇష్టం**
ఆర్ఎంపీలు అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అలసత్వమే అభయంగా ఆర్ఎంపీలు తనకు తోచినట్లు వైద్యంచేస్తున్నారు. ప్రాణాలు పోతు న్నా ఆర్ఎంపీల అడ్డగోలు వైద్యం కొనసాగుతూనే ఉంది. ప్రిస్క్రిప్షన్ రాయడంతో యాంటీబయాటిక్స్ ఇస్తున్నారు. నొప్పులు గాయాలతో తమ వద్దకు వచ్చే అమాయకులైన రోగులకు పెయిన్ కిల్లర్స్ ఇస్తున్నా రు. ఇటీవల ఆర్.ఎం.పి వైద్యం వికటించి మృతి చెందిన సంగ తి తెలిసిందే. అలాగేఆర్.ఎం.పిఇంజక్షన్ ఇవ్వడం తో అస్వస్థకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినప్పటికీ ఆర్ఎంపీల తీరు మారకపోగా అధికారుల చర్యలు కానరావడం లేదు. మరోవైపు సుల్తానాబాద్ లో మెడికల్ షాప్ లు, ల్యాబ్ ల నియంత్రణ కొరవడింది. బి ఫార్మసీ,ఎం. ఫార్మసీ సర్టిఫికెట్లు ఒకరివైతే మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ది జగమెరిగిన సత్యమే,నెలనెల మామూళ్లతో సంబంధిత అధికారులు చోద్యంచూస్తున్నారు. రిజిస్ట్రేషన్చేయించని ల్యాబ్లువీధికొకటి వెలుస్తున్నాయ నే ఆరోపణలు వస్తున్నాయి. కేవలం అధికారుల ని ర్లక్ష్యంతోనేజరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం

### పర్యావరణ పరిరక్షణకు చేయూతనిద్దాం
### యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 24(నినాదం):**
సహజరంగులతో తయారు చేసిన మట్టి గణేష్ వి గ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని, పర్యా వరణ పరిరక్షణకు మనవంతు బాధ్యతగా చేయూ త నదించాలని యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, వినాయక చవతి విశిష్టతను కాపాడుటకు మన మందరం సముష్టిగా కృషి చేయడంవల్లగొప్పమా ర్పును సాధించగలమని పేర్కొన్నారు. మనమంద ర ము వినాయక చవితి పండుగను పర్యావరణ కు అనుకూలంగా జరుపుకోవాలని అన్నారు. మ న చెరువులు ,జలవనరులకు నష్టం కలిగించే వ్య ర్థ పదార్థాలనువినియోగం తగ్గించాలని ప్రజలను కోరారు. గత 17 సంవత్సరాలుగా 15 వందల మ ట్టి వినాయక విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మంగళవారం మధ్యా హ్నం 3 గంటలకు.. పర్యావరణ పర్యవేక్షించుకు నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు 17 సంవత్సరాల క్రితం మొదలుపెట్టిన ఈ మహా యజ్ఞాన్ని నిర్విరం గా కొనసాగిస్తున్నానని, నా సొంత డబ్బులతో ప్ర తి సంవత్సరం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గణపతి దేవుని పూజించడం వల్ల మనకు మోక్షం రావాలని కోరుకుంటానని అన్నా రు. తొమ్మిది రోజులు నిష్టగా పూజలు చేసి, రసా యన కెమికల్స్ తో కూడిన విగ్రహాలను నీటిలో వేయడం వల్ల జీవరాశులకు హాని జరుగుతుంద ని పేర్కొన్నారు. అందుకే మట్టితో తయారుచేసిన వినాయకులనే వాడాలని సూచించారు.

**మట్టి చేసిన ప్రతిమలను వాడదాం.....**
17 సంవత్సరాల క్రితం మట్టి వినాయక విగ్ర హాలపై కరపత్రాలతో మొదలైన యజ్ఞం,నా సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం 15వందల మట్టి వి నాయకుల పంపిణీ నేటికీ కొనసాగుతుందని అ న్నారు. ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వి నాయకుడి ప్రతిమలను వినియోగించాలని, మట్టి విగ్రహాలను వాడదాంపర్యావరణ పరిరక్షణ కు చే యూత నివ్వడం మన అందరి బాధ్యత అని అ న్నారు.

## తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులు పరిశీలన



**సుల్తానాబాద్, ఆగస్ట్ 24(నినాదం):**
త్రాగునీటి పైప్ లైన్ మరమ్మత్తు పనులను ఆది వారం తిప్పరాజు రమేష్ పరిశీలించారు. సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శివాలయం నుం డి గడ్డం అంజయ్య ఇంటి వరకు పట్టణ అభివృద్ధి లో భాగంగానూతనంగాచేపడుతున్న డ్రైనేజీ పై ప్ లైన్ పనులు జరుగుతుండగా త్రాగు నీటి పైప్ లైన్ పగిలిన కారణంగా 2,3,5,వార్డుల్లో తాత్కా లికంగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో మున్సి పల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ స్పందించి, వెంటనే త్రాగునీటి సరఫరా విభాగం సిబ్బందిచేపగి లిన పైప్ లైన్ మరమ్మతు పనులు తానే స్వయం గా అక్కడనే ఉండి ఆదివారం సాయంత్రం వరకు పూర్తి చేయించారు. నీటి సరఫరా సిబ్బంది పాక మహేష్, ముత్యం వినోద్ గౌడ్ ,కొమ్ముగల్ల బాబు, న్యాతరి రమేష్, సుమన్, ఆరేపల్లి రాకేష్ తో పా టు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న
## మాజీ సర్పంచ్ రాజు నాయక్



**గోదావరిఖని ఆగస్టు 24 (నినాదం):**
రాజీవ్ తండా కు చెందిన బాదావత్ రాజేందర్ గారు మూడు రోజుల క్రితం నడుము ఫ్రాక్చర్ కావడం వల్ల కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్ కరీంనగర్ ఆస్పత్రిలో పరామర్శించి తన వంతు సహాయంగా 10,000పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్ తో పాటు రాజీవ్ తండా పెద్దలు ఫుల్ చంద్, కిషన్, రాజు,తిరుపతి, రాజేష్, రాజు రాజేందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### హాకీ పితామహుడు
## మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు
### స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి



**సుల్తానాబాద్, ఆగస్ట్ 24(నినాదం):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలం గాణ స్పో ర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్, ఖే లో ఇండియా ఖో ఖో సెంట్ర ల్ఆధ్వర్యంలో ఒలంపిక్స్ హాకీ ఆటల్లో 3 సార్లు భారత్ కు బంగారు పతకాలు సాధించిన హాకీ పి తామహుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పు రస్కరించుకొని క్రీడాకారులకు అవగాహన కల్పిం చి, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, ఖేలో ఇండి యా కోచ్ అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధు కర్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉ ల్లాసానికి దోహదపడతాయని విద్యార్థిని విద్యా ర్థులు చదువులతో పాటు క్రీడల్లో ముందు ఉండా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు తాండ్ర ప్రణయ్, కల్వల వెంకటేష్, అజయ్, సీని యర్ క్రీడాకారులు ఎండి నహీం,అమీర్ శెట్టి రా కేష్, యెల్ల.రాజు తదితరులు పాల్గొన్నారు.

### జనహిత పాదయాత్రలో
## మండల కాంగ్రెస్ నాయకులు



**ధర్మారం ఆగస్టు 24 (నినాదం) :**
కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా ఈరోజు చొప్పదండి నియోజకవర్గం పరిధిలోగల కురిక్యాల,ఉప్పర మల్యాల గంగాధర ఎక్స్ రోడ్ మీదుగా పాద యాత్ర చెప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్న ఈ యాత్రకు మద్దతు మండల కాంగ్రెస్ నాయకులు మరియు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి సంగం రాజకుమార్ ఉపాధ్యక్షులు ఎండి రఫీక్ జిల్లా నాయకులు రామస్వామి గుమ్మడి రమేష్ ఇ రుగురాళ్ల శంకరయ్య గంధం పరమేష్ తీగుట్ల ప్రణయ్ ఇరువురాళ్ల మహేష్ కార్యకర్తలు బయలుదేరి పాదయాత్రలో పాల్గొన్నారు.

### హోరాహోరీగా జరిగిన క్రికెట్
## మ్యాచ్‌లో బార్ అసోసియేషన్ విజయం



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో (నినాదం):**
బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ మరియు బెల్లంపల్లి బార్ అసోసియేషన్ మధ్య జరిగిన హోరాహోరీ క్రికెట్ మ్యాచ్ లో మొదటగా టాస్ విజేతగా నిలిచి మంచిర్యాల బార్ అసోసియేషన్ బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓవర్లలో 7 వికెట్స్ కోల్పోయి 102 పరుగులు చేయగా, చేదనలో సెకండ్ బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 100 పరుగులకు పరిమితం కాగా, చివరి బంతి వరకు ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్లో అన్ని విభాగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు 2 పరుగుల తేడాతో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టుపై అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది.

# ఆర్ఎంపీలు పరిధి దాటి వైద్యం చేయరాదు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం):**
ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్యం చేయరాదని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎగ్గేన శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తిని ప్రక్షాళణ, నాణ్యమైన వైద్యం అందరికి అందుబాటులో ఉండేలా చూడడటమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అర్హత లేని వారు అర్హత ఉండి మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ లేనివారు కూడా వైద్యం చేయడం నేరమే, వైద్య వృత్తి లో పరిదులు దాటి ప్రవర్తించిన కాసుల కోసం కక్కుర్తి పడి అడ్డదారిలో ధనార్జనే లక్ష్యంగా వ్యవహిరించే ఆసుపత్రుల పైన మెడికల్ కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పల్లె ప్రాంతాల్లో ఆర్ఎంపీలు పరిధులు దాటి వైద్యం చేయడం వల్ల ఎంతో మంది ఉన్న రోగం తగ్గకపోగా కొత్త రోగానికి ప్రాణం పోస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ తనిఖీలు చేసి 540 నకిలీ వైద్యులని, 100 పైగా నాణ్యత లేని ఆసుపత్రులను గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కాసుల కోసం చీకట్లో అబార్షన్లు చేస్తూ వివహేతర సంబంధాలను ప్రోత్సహిస్తు అవసరం లేని వైద్యం చేస్తూ కొందరు వైద్యులు వైద్య వృత్తికే మచ్చ తెస్తున్నారని వారిని గుర్తించి వైద్య వృత్తిని ప్రక్షాళణ చేయడమే ప్రధాన లక్ష్యంగా మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు. కమిషన్ ఏజెంట్లు గ కొందరు అంబులెన్సు డ్రైవర్ లు ఆర్ఎంపీ లు పేద ప్రజల భయాన్ని సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అలాంటి వారి బెడద లేకుండా తక్కువ ధరకే సరైన వైద్యం అందించేలా విధంగా మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు. ఎవరైనా ప్రజారోగ్యాలతో వ్యాపారం చేయాలనీ చూస్తే ఎన్.ఎం.సి ఆక్ట్ 2019 సెక్షన్ 34 ,54 ప్రకారం సంవత్సరం పాటు జైలు మరియు అయిదు లక్షల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు . ముఖ్య అథితులుగా వీరయ్య మంచిర్యాల జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ... వైద్య వృత్తి చాలా గొప్పదని వైద్యుడు దేవునితో సమానమని అన్నారు. కొంత మంది అధిక డబ్బుల కోసం అనవసర వైద్యం చేస్తూ వైద్య వృత్తి కి గ్రహణం పట్టిస్తున్నారని అన్నారు నకిలీ వైద్యులు అర్హత లేని ఆసుపత్రుల మీద కఠిన చర్యలు తీసుకుంటున్న తెలంగాణ మెడికల్ కౌనికల్ మెంబెర్స్ ని అభినందించారు. ప్రజరోగ్య పరిరక్షణ నాణ్యమైన వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు . బెల్లంపల్లి అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిని వ్యాపారం చేస్తూ ప్రజారోగ్యానికి ముప్పు తెస్తే కఠిన చర్యలు తప్పవని నకిలీ వైద్యులని గుర్తిస్తూ మెడికల్ టాస్క్ ఫోర్స్ పని చేయడం చాలా గర్వకారణం అన్నారు.

## శ్రావణ మాస భజన సమాప్తి



**వికారాబాద్, ఆగస్టు 24 (నినాదం):**
హిందువులకు ఎంతో ప్రీతి పాత్రమైన మాసం శ్రావణమాసం ఈ మాసంలో భక్తులు అత్యంత నిష్టతతో రోజువారీ జీవితాన్ని గడుపుతారు. ఈ నేపథ్యంలో శ్రావణమాసం ముగియడంతో ఆదివారం శ్రావణ మాస ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిధిలోని తాండూర్ పట్టణంలో శ్రావణ మాస భజన సమాప్తి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు పోట్లి మహారాజ్ సంస్థానంలో జరిగిన పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా జిల్లాలోని ఆలయాల్లో భజన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా మద్యం, మాసం లాంటి వాటికి అనేకమంది దూరంగా ఉన్నారు. కొందరు ఈ నియమాలను వదిలేస్తే కొందరు కొనసాగించడం రివాజు. తాండూరు ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త, నాయకుడు బయ్యని శ్రీనివాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## కాంగ్రెసోళ్లకే ఇందిరమ్మ ఇల్లు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 24(నినాదం):** కాంగ్రెస్ వాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని నిరుపేదలకు మొండి చేయి చూపించారని బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన అనంతరం మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో 320 డబుల్ బెడ్ రూమ్ న ఇళ్లను నిర్మించడం జరిగిందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో మీడియా సమక్షంలో,అధికారులకు సమక్షంలో పేదవారికి లాటరీ పద్ధతి ద్వారా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారడం వలన పేదవారికి మంజూరు ఇళ్లను వారికి కేటాయించకుండా, కాలయాపన చేస్తూ, మంజూరైన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయిస్తే దివాకర్ రావు గారికి పేరు వస్తుందన్న అసూయతో, రాజకీయ కక్షతో లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట పేదవారి దగ్గర ప్రతి ఇల్లుకు 50 వేల రూపాయల చొప్పున వసూలు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇలాంటి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు మరియు కార్యకర్తలకు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకుల అనుచరులకే మంజూరు చేశారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యం, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,టీబీజీకేఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిజెపి తెలంగాణ అగ్రనాయకులను కలిసిన నల్లా



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 24(నినాదం):**
ఇటీవల బిజెపిలో చేరిన నల్లా మనోహరరెడ్డి కేంద్రమంత్రులు గంగవరపు కిషన్ రెడ్డి,బండి సంజయ్, పట్టాభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డిని హైద్రాబాదులో ఆదివారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మనోహరరెడ్డి మాట్లాడుతూ,బిజెపిలో చేరడం ఆనందంగా ఉందని,దేశ శ్రేయస్సుకోసం ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు మరింత ఉత్సాహా న్నిస్తున్నాయని అభిప్రాయ పడ్డారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బిజెపి పాగా వేయనుందని తెలిపిన ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో సత్తా చాటుతామన్నారు. అత్యధిక జడ్పిటీసీ,ఎంపిపి, సర్పంచ్, కౌన్సిలర్లు, ఎంపిటీసీలను గెలిపించుకోబోతున్నామని పేర్కొన్నారు. పార్టీ కోసం అనేక త్యాగాలు చేస్తున్న కార్యకర్తల గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని సిద్ధాంతమే ఊపిరిగా నిలబడ్డ ప్రతీ పార్టీ సైనికుడిని ప్రజాప్రతినిధిగా మలు చుతామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కి కిషన్ రెడ్డికి ఆయన హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జ్ఞాపికగా అందించారు. రాష్ట్ర నాయకులు ఎస్. కుమార్,జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, కోమల్ల మహేష్ తదితరులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.

# పరుగుతోనే అనారోగ్య సమస్యలకు చెక్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 24(నినాదం):**
అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలంటే పరుగు ప్రధాన ఆయుధం అని బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 21.1 కేయం మారథాన్ లో ఆయనతోపాటు తన కుమార్తె వెరబెల్లి అరుణిమ మరియు మంచిర్యాలకు చెందిన బుద్దినేని స్వరుణ్ తో కలిసి మారథాన్ పూర్తి చేసారు. ఈ సందర్భంగా రఘునాథ్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయమాన్ని తమ దిన చర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. పరుగుతోనే అనారోగ్యం తరిమి కొట్టడమే కాకుండా రోజంతా ఉల్లాసంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరుగు తప్పనిసరి అని పేర్కొన్నారు. నేటి యువతకు స్ఫూర్తిగా నిలవడానికి ప్రతి ఏడాది రెండు సార్లు మారథాన్ పూర్తి చేస్తానని తెలిపారు.

# వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఘనంగా వడ్డెరల కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం**





**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 24 (నినాదం) :** పటాన్ చెరు నియోజకవర్గంలో వెనకబడిన వర్గాలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు.. వడ్డెర కులస్తుల సంక్షేమానికి అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ లో నూతనంగా నిర్మించిన వడ్డెర సంగం కమ్యూనిటీ హాల్ ను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వడ్డెరల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వడ్డెర సామాజిక వర్గంలోనూ ఉన్నత చదువులు చదువుతూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, గోపాల్, ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు రుశ్వంత్ రెడ్డి, యునూస్, దాసు, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు కోమరయ్య, సంఘం ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య వృత్తిని ప్రక్షాళణ చేయడమే
# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లక్ష్యం



**ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం**

**వైద్య వృత్తికే సంకటం**

**ప్రజారోగ్య పరిరక్షణ వైద్యుల భాధ్యత**

**అర్హత లేని వారు వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు : తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డా.యెగ్గన శ్రీనివాస్**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 24 (నినాదం) :** మంచి ర్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ మెడికల్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వ హించడం జరిగింది వైద్య వృత్తిని ప్రక్షాళణ, నాణ్య మైన వైద్యం అందరికి అందుబాటులో ఉండేలా చూడడటమే ప్రధాన లక్ష్యమని డా,, శ్రీనివాస్ తెలిపారు.అర్హత లేని వారు అర్హత ఉండి మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రే షన్ లేనివారు కూడా వైద్యం చేయడం నేరమే, వైద్య వృత్తి లో పరిదులు దాటి ప్రవర్తించిన కాసుల కోసం కక్కుర్తి పడి అడ్డదారిలో ధనార్జనే లక్ష్యంగా వ్యవహరించే ఆసుపత్రులపైన మెడికల్ కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు, పల్లె ప్రాంతాల్లో rmp లు పరిధులు దాటి వైద్యం చేయ డం వల్ల ఎంతో మంది ఉన్న రోగం తగ్గకపో గా కొత్త రోగానికి ప్రాణం పోస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ తనికీలు చేసి 540 మంది నకిలీ వద్యులని 100 పైగా నాణ్యత లేని ఆసుపత్రు లను గుర్తిం చి వారిపైన కఠిన చర్యలు తీసుకోవ డం జరిగిం దని తెలిపారు .కాసుల కోసం చీకట్లో అబార్షన్లు చేస్తూ వివహేతర సంబంధాలను ప్రోత్సహిస్తు అవసరం లేని వద్యం చేస్తూ కొందరు వైద్యులు వైద్య వృత్తికే మచ్చ తెస్తున్నారు వారిని గుర్తించి వైద్య వృత్తిని ప్రక్షాళణ చేయడమే ప్రధాన లక్ష్యంగా మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు, కమిషన్ ఏజెంట్లు గ కొం దరు అంబులెన్సు డ్రైవర్ లు ఆర్ఎంపీ లు పేద ప్రజల భయాన్ని సొమ్ము చేసు కుంటున్నారు అలాంటి వారి బెడద లేకుండా తక్కువ ధరకే సరైన వైద్యం అందించేలా విధంగా మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు, ఎవరైనా ప్రజారోగ్యాలతో వ్యాపారం చేయాలనీ చూస్తే NMC ఆక్ట్ 2019 సెక్షన్ 34 ,54 ప్రకారం సంవత్సరం పాటు జైలు అయిదు లక్షల జరిమా నా విధించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా వీరయ్య మంచి ర్యాల జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ... వైద్య వృత్తి చాలా గొప్పదని వైద్యుడు దేవునితో సమాన మని అన్నారు. కొంత మంది అధిక డబ్బుల కోసం అనవసర వైద్యం చేస్తూ వైద్య వృత్తి కి గ్రహణం పట్టిస్తున్నారని అన్నారు నకిలీ వైద్యులు అర్హత లేని ఆసుపత్రుల మీద కఠిన చర్యలు తీసు కుంటున్న తెలంగాణ మెడికల్ కౌనికల్ మెంబెర్స్ ని అభినందించారు. మనోజ్ IAS బెల్లంపల్లి అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిని వ్యాపారం చేస్తూ ప్రజారోగ్యానికి ముప్పు తెస్తే కఠిన చర్యలు తప్పవని నకిలీ వైద్యులని గుర్తిస్తూ మెడి కల్ టాస్క్ ఫోర్స్ పని చేయడం చాలా గర్వకా రణం అన్నారు. డా,, యెగ్గన సునీ త , IMA ప్రధాన కార్యదర్శి, డా,, విశ్వేశ్వర్ రావు ,డా,, సంతోష్ ,డా,, రమణ ,డా,, అనిల్, డా.కిర ణ్ ,డా,, నరేష్ .తెలంగాణ మెడికల్ టాస్క్ ఫోర్స్ అసోసియేట్ మెంబెర్స్ ఆకుల రవీందర్ అడ్వకేట్ , సల్ల నరేష్ అడ్వకేట్ సురేందర్ మాధంశెట్టి అడ్వొకట్ , చందూరి మహేందర్ IRCS ప్రధాన కార్య దర్శి , నంది రవీందర్ APP , కోటమల్ల య్య (అడ్వ కేట్) , జగన్ మంచిర్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు

## అర్చరీలో క్రీడాకారిని చికితను
# అభినందించిన ఈగ సంజీవరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 24 (నినాదం) :** కెనడాలో జరుగుతున్న అంతర్జాతీయ విలువిద్య పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి చికితను అర్చరి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్య క్షుడు ఈగ సంజీవరెడ్డి, రాష్ట్ర అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ లు అభినందించారు. తెలంగా ణలోని కరీంనగర్ కు చెందినటువంటి చికిత అండర్- 21 కాంపౌండ్ విభాగంలో బంగారు పథకం సాధించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ ఆమె మునుముందు భారతదేశ తరపున పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. అలాగే కోచ్ క్రాంతి కుమార్ కు కూడా అభినందనలు తెలిపారు. చికితకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తరపున తెలంగాణ అర్చరి అసోసియేషన్ నుండి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు.

# జిన్నారంలో నూతన కోర్టు భవనం ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నంద, జిల్లా జడ్జి భవాని చంద్ర, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**





**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 24 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా లోని జిన్నారం లో జె .ఎఫ్. సి. ఎం. కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును తెలంగాణ హైకోర్టు జడ్జి , సంగారెడ్డి జిల్లా పోర్ట్ పోలియో జడ్జి సూరేపల్లి నందా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి మన జిల్లా వాసి అయినటువంటి అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు. హైకోర్టు జడ్జి ని సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పోర్ట్ పోలియో జడ్జ్ సురేపల్లి నంద మాట్లాడుతూ... కొత్తగా కోర్టును ప్రారంభిం చడం ద్వారా పెండింగ్లో ఉన్న కేసులను తొందరగా పరిష్కరించే అవకాశం ఉంటుంది కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మన జిల్లా వాసవి అయినటువంటి తెలంగాణ జడ్జి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కోర్టు కొత్త భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని తొందరగా కోర్టు వారికి కేటాయిం చాలని కలెక్టర్ ని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న కోర్టులో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉంది కాబట్టి కోర్టు పక్కనే ఉన్న పాత కలెక్టర్ ఆఫీస్ లోని ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కేటాయించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి భారతి విషయం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు తెలంగాణ మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు ప్రతాప్ రెడ్డి సంగారెడ్డి జిల్లా న్యాయమూర్తులు, కలెక్టర్, ఎస్పీ మరియు సంగారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అయినటువంటి ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మల్లేశం, లైబ్రరీ సెక్రెటరీ నిజాముద్దీన్, కార్యవర్గ సభ్యులు బుచ్చయ్య, సుభాష్ చంద్ర, మాణిక్ రెడ్డి, రాములు, దత్తాత్రి భాస్కర్ మరియు వివిధ భార్ ఆసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాదులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# మెగా ఫ్యామిలీకి షాక్..

**రాంచరణ్ సినిమాను రిజెక్ట్ చేసిన నటి**



టాలీవుడ్ ఇండస్ట్రీలో రామ్ చరణ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మెగాస్టార్ చిరంజీవి కుమారుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రామ్ చరణ్.. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరోగా కొనసాగుతున్నాడు. కొత్త కథలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ... తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు రామ్ చరణ్. అయితే అలాంటి రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా వస్తున్న నేపథ్యంలో.. సినిమాపై భారీగానే అంచనాలు పెరిగాయి. రాంచరణ్ హీరోగా వస్తున్న ఈ సినిమాకు బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. 300 కోట్లతో వస్తున్నాయి ఈ సినిమాకు వెంకట సతీష్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే.. ఈ సినిమాలో రామ్ చరణ్ తల్లి పాత్రను మలయాళం నటి రిజెక్ట్ చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మలయాళ నటి స్వాసికకు రామ్ చరణ్ తల్లి పాత్ర ఆఫర్ వచ్చిందట. ఈ మేరకు స్వాసికను పెద్ది సినిమా బృందం అడిగినట్లు స్వయంగా ఆమె ఓ వీడియోలో వెల్లడించారు. అయితే.. ఆ పాత్రను స్వాసిక రిజెక్ట్ చేసిందట. రామ్ చరణ్ వయస్సు 40 సంవత్సరాలు అయితే.. స్వాసిక వయసు మాత్రం 33 సంవత్సరాలే. వయసు నేపథ్యంలోనే ఆ పాత్రను రిజెక్ట్ చేసినట్లు తాజాగా వెల్లడించింది స్వాసిక. రెమ్యునరేషన్ ఎక్కువగా ఇస్తామని చెప్పినా వినలేదట. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# హాట్ టాపిక్‌గా మారిన కాజోల్ వీడియో

**బాడీ షేమింగ్ చేయడానికి మీకెంత ధైర్యమంటూ నటి ఫైర్**



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ 'మా' అనే హారర్ థ్రిల్లర్‌లో నటించింది. ఈ మూవీ జూన్ 27న విడుదలై ప్రేక్షకులను అలరించింది. ఇటీవల ఓటీటీలోకి వచ్చిన ఈ సినిమా అత్యధిక వ్యూస్ రాబడుతూ దూసుకుపోతుంది. ప్రస్తుతం 'ది ట్రయల్-2' వెబ్ సిరీస్ చేస్తోంది. ఇందులో కాజోల్ నోయోనికా సేన్‌గుప్తాగా కనిపించనుంది. ఈ సిరీస్‌లో జిషు సేన్ గుప్తా ఆమె భర్తగా నటిస్తుండగా.. అలీ ఖాన్, కుబ్రా సైట్, గౌరవ్ పాండే, కరణ్ వీర్ శర్మ, సోనాలి కులకర్ణి, షిబా చద్దా కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సీజన్-2 సెప్టెంబర్ 19 నుంచి హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. దీంతో ప్రమోషన్స్ మొదలెట్టిన కాజోల్ బిజీ బిజీగా గడుపుతోంది. ఈ సిరీస్‌కు సంబంధించిన ట్రైలర్ లాంచ్‌కు హాజర్ అయింది. ఇక ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. ఇందులో ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్ ధరించి అందరికీ చెమటలు పట్టించింది. ఆ డ్రెస్ టైట్‌గా ఉండటంతో బాడీ పార్ట్స్ క్లియర్‌గా కనిపిస్తున్నాయి. దీంతో అది చూసిన నెటిజన్లు ఆమెపై ట్రోల్స్ చేస్తున్నారు. అంతేకాకుండా కాజోల్ ఫొటోలను జూమ్ చేసి చూసి మరీ బాడీ షేమింగ్ చేస్తున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక అది చూసిన నటి మిని మాథుర్ నెటిజన్లను తప్పు పట్టింది. అసలు ఆమె బాడీని జూమ్ చేయడానికి మీకెంత ధైర్యం.. తాను ఎలా కనిపించాలనేది తన ఇష్టం. ఎలా ఉండాలో అనేది మీరేలా డిసైడ్ చేస్తారంటే ఫైర్ అయింది. నెటిజన్లు కొందరు ఆమె లేనీ బాధ నీకెందుకని రిప్లై ఇస్తున్నారు. వీరిద్దరి పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ వుతున్నాయి.

## పవన్ ఫ్యాన్స్‌కు
# గుడ్ న్యూస్

**సెకండ్ సింగిల్ కు ముహూర్తం ఫిక్స్**




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కు ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఆయన చేసిన ప్రతి సినిమాకు మంచి కలెక్షన్స్ వస్తాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల హరిహర వీరమల్లు సినిమాతో మెరిసిన పవన్ కళ్యాణ్... ఇప్పుడు సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయింది. ఇలాంటి నేపథ్యంలోనే ఈ సినిమా నుంచి బిగ్ అప్డేట్ ఇచ్చింది చిత్ర బృందం. ఈ సినిమా సెకండ్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నట్లు తాజాగా పోస్టర్ ద్వారా తెలిపింది. వినాయక చవితి రోజున అంటే ఈనెల 27వ తేదీన 10:08 కు సెకండ్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నట్లు తెలిపింది. సువ్వి సువ్వి అంటూ సాగే ఈ పాట... అందరినీ ఆకట్టుకుంటుందని కూడా పోస్టర్ ద్వారా తెలియజేసింది చిత్రబృందం. ఇక ఓజి సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన ఫస్ట్ సింగిల్ అందర్నీ ఆకట్టుకుంది. దీంతో సెకండ్ సింగిల్ పై అంచనాలు పెరిగాయి. పవన్ కళ్యాణ్ అలాగే ప్రియాంక కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25వ తేదీన రిలీజ్ కానుంది.

# రోషన్ సఫారీ ప్రారంభమవుతుంది..

**'మోగ్లీ' అనౌన్స్‌మెంట్‌తో సడెన్ షాకిచ్చినమూవీ మేకర్స్.**



స్టార్ యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల 'బబుల్‌గమ్' సినిమాతో హీరోగా మారాడు. మొదటి మూవీతోనే మంచి పాపులారిటీ దక్కించుకున్నాడు. ప్రస్తుతం రోషన్ 'మోగ్లీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ బ్యూటీ సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా టాలీవుడ్‌కు పరిచయం కాబోతుంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, 'మోగ్లీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చి మూవీ మేకర్స్ అందరినీ షాక్‌కు గురిచేశారు. ఈ సినిమా ఆగస్టు 28న థియేటర్స్‌లో విడుదల కాబోతున్నట్లు వెల్లడించడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు. ఇంకా నాలుగు రోజులే ఉన్న సమయంలో రిలీజ్ డేట్ ప్రకటించడం ఏంటనీ ప్రమోషన్స్ ఎప్పుడు చేస్తారని షాక్ అవుతున్నారు. ఇక విడుదల డేట్‌తో పాటు సఫారి ప్రారంభమవుతుందంటూ రోషన్ కనకాల గుర్రాన్ని పట్టుకుని నిల్చున్న పోస్టర్‌ను షేర్ చేసి హైప్ పెంచారు.




## పరం సుందరి'లో..
# జాన్వీ కపూర్ పాత్రపై ట్రోల్స్

**స్పందించిన హీరోయిన్**

జాన్వీ కపూర్ సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పరం సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 29న రిలీజ్ కానుంది. దీంతో ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం.. రీసెంట్‌గా ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే.. ఈ ట్రైలర్‌పై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కేరళ నేపథ్యంలో తెరకెక్కుతున్న మూవీలో.. మాలయాళ హీరోయిన్స్‌ను తీసుకోవచ్చు కదా.. హిందీ అమ్మాయికి కష్టంగా మలయాళ నేర్పించడం ఎందుకు అంటూ నటి పవిత్ర మీనన్ తన సోషల్ మీడియా అకౌంట్ ఇన్‌స్టా ద్వారా ప్రశ్నిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. ప్రస్తుతం వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటున్న జాన్వీ కపూర్ రీసెంట్‌గా దీనిపై స్పందిస్తూ.. మలయాళ సినిమా పట్ల తనుకున్న అభిమానాన్ని వ్యక్తం చేసింది. 'మలయాళీ మూలాలు కలిగిన పాత్రను నేను పోషించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నా పాత్ర తిమళ, మలయాళీ వారసత్వాన్ని కలగలిపింది' అంటూ తెలిపింది. కాగా.. సిద్దార్థ శంకర్, మన్జోత్ సింగ్, సంజయ్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ మాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తుండగా.. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

### ఎన్టీఆర్ నీల్ షూటింగ్‌పై బిగ్ అప్డేట్



ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేష న్‌లో ఓ భారీ ప్రాజెక్ట్ రాబోతున్న విషయం తెలిసిందే. అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఎన్టీఆర్‌నీల్ ప్రాజెక్టుకు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ సెప్టెంబర్ నుంచి స్టార్ట్ కానుందట. ఇందులో ఓ భారీ యాక్షన్స్ సీన్ చిత్రీకరించేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తుండగా.. ఇందులో ముఖ్య తారాగణంతో పాటు ఎన్టీఆర్ కూడా పాల్గొననున్నారని తెలుపుతూ ఓ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. కాగా.. ఈ సినిమాలో రుక్మిణి వసంత్, శ్రద్ధా కపూర్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. ఇప్పటికే రుక్మిణి వసంత్ సెట్స్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఇటీవల చిత్ర బృందం ప్రకటించారు. ఇక యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తారక్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నాడనే వార్తలు వస్తుండటా.. ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్ ఫిక్స్ చేసే పనిలో ఉన్నారు మేకర్స్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787